Pubilshed from Kadapa

PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.

వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

| కడప | సంపుటి : 02 | సంచిక : 172 | బుధవారం | ఏప్రిల్ 22, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| KADAPA | Vol.No : 02 | Issue No : 172 | Wednesday | 22 APRIL 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakinada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## మతం కూడు పెడుతుందా...

**అవును నిజం... కాదంటే అబద్ధం**

- ఒకే మతం అయితే ఎన్ని తప్పులైన చేయచ్చు...
- రాయలసీమ లో ఓ డీడీ పై అనేక ఫిర్యాదులు
- కోర్టుల్లో సైతం వ్యవవహారం ఉంది...
- విచారణ అధికారిగా నాటి డైరెక్టర్ నియమించి నా...
- అంతకు మునువు అనేక ఫిర్యాదులు చేసినా...
- మూడు సంవత్సరాలుగా పిర్యాదులన్ని బుట్టదాఖలు చేస్తూ...
- నిజ నిర్ధారణకు ముందుకు రాని వైనం
- ఇరువురు మతం అభిమతం ఒకటే ...
- అందుకే అన్ని తప్పులు ఒప్పులు మారుతున్నాయి..
- ఇదేనా ఉద్యోగ ధర్మం... » ఇదేనా ఈమె నీతి...
- ఇదెక్కడి న్యాయం... ఇక్కడే ఉందిగా అన్యాయం...
- అడిషనల్ డైరెక్టర్ గారు ఈ అన్యాయమేమిటమ్మా...
- డైరెక్టర్ గారు ఓ సారి పరిశీలించరా...
- ఏసీబీ అధికారులు ఉన్నట్లా లేనట్లా...
- విజిలెన్స్ నిద్రపోతుందా. మామూళ్ల మత్తులో ఉందా...
- ఏమిటా అవినీతి...ఎందుకింత నీతి లేని పాలన...

పూర్తి వివరాలు వచ్చే సంచిక లో..

# సిగ్గుపడాల్సింది

# అధికారులా.. ప్రజలా..






### స్వర్ణలత జీవితం నిజంగా సువర్ణ మయమేగా

- విధులకు హాజరు కాకపోయిన రిజిస్టర్ సంతకాలు ఎలా వచ్చాయి...
- అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నా హాజరు పట్టిక లో సంతకాలు ఎలా చేసింది...
- గత సంవత్సరం చివరి మూడు నెలల్లో ప్రముఖ ఆసుపత్రికి వెళ్ళింది నిజం కాదా...
- బెజవాడ ప్రముఖ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంది నిజం కాదా...
- నెలల తరబడి ఆఫీస్ కు రాకున్నా హాజరు ఎలా పడింది..
- డైరెక్టర్ ను కూడా దారి మళ్లించారా... » విజయవాడ జోన్ పరిధిలో సిబ్బంది ని ఇబ్బంది పెట్టింది నిజం కాదా
- ఆరునెలలకు కూడా ఇంక్రిమెంట్లు ఇవ్వకుండా వేదించింది నిజం కాదా
- సెలవు రోజుల్లో విధులు కేటాయించింది నిజం కాదా
- ఓ ఉద్యోగికి బదిలీ చేస్తానని బేరం కుదుర్చుకున్నది నిజం కాదా
- ఓ పాత్రికేయుడు ద్వారా ఇంటిలోనే బేరాలు పెట్టింది నిజం కాదా
- అతను బ్రహ్మణుడు కాబట్టి మాట తప్పింది నిజం కాదా
- అమ్మా అని పిలిపించుకుంటూ ఆ పాత్రికేయుడికి చేసిందేమిటి
- సచివాలయ ఉద్యోగి వెంకట రామిరెడ్డికి ఓ రూలు
- మేడం స్వర్ణలత కు ఓ రూలా.. రాజ్యాంగ విధానాలు అందరికి ఒకటిగా..
- ఉన్నతాధికారుల విచారణ చేయండి... విస్తుపోయే వాస్తవాలు వెల్లడి అవుతాయి ..
- ప్రభుత్వాలను కూడా తప్పుదోవ పట్టిస్తుంటే.. » నిస్సిగ్గుగా చూసి చూడనట్లు ఉంటారా..
- బలహీనుడికేనా కఠిన నిబంధనలు.. » బలిసినోడికి ఏమి చేసినా తప్పులేదా..

వివరాలు 2లో..

(రామమోహన్ రెడ్డి)

ప్రజాస్వామ్యములో ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తూ అధికార ప్రతిపక్షాలు విధానపరమైన లోపాలను ఎత్తిచూపే జర్నలిజమన్న,ఆ జర్నలిస్టులన్న నేటి సమాజంలో ఎంత చిన్న చూపు ఉందో నేటి ప్రభుత్వాల విధానాలను చూస్తుంటే అట్లే అర్ధమవుతుంది. ఒక నాడు ఒక కథనం వస్తే దానిపై సమగ్ర విచారణ చేసి ఏది నిజం ఏది అబద్దమో నిగ్గు తేల్చి తప్పును తప్పుగా ఒప్పును ఒప్పుగా చేసి కఠిన చర్యలు తీసుకునే స్థాయి నుంచి ఎన్నో కఠోరమైన వాస్తవాలను వ్యక్తపరుస్తున్నా కనీస విచారణ చేసి నిజాలు నిగ్గుతేల్చలేని నిర్లిప్తత ఉన్న వ్యవస్థ లలో ప్రజలు జీవించాల్సి రావడం ఈ సమాజం చేసుకున్న దౌర్భాగ్యమని చెప్పాల్సి రావడం ఎంతో బాధాకరం.




## సమాచార శాఖ చీడ పురుగు శ్రీనివాస్ నేనా..?

**పిఆర్వో శ్రీనివాస్ చెప్పిందే వేదమా...**

- కాగితాల కంటే ఇతగాడి మాటలే కరెక్టా...
- ఎంఫ్యానల్మెంట్ చేస్తే ఇతగాడి జీతం తగ్గిపోతుందా...
- ఇతగాడికి ప్రత్యేక రాజ్యాంగం ఉందా...
- అసలు పత్రికలలో ఎన్ని రకాలుంటాయో తెలుసా...
- జిరాక్స్ పేపర్స్ అంటే ఎలా నిర్ధారిస్తారు...
- అసలు నకిలీ కనుగొనే ల్యాబ్ వీరింటిలో ఉందా...
- ఏది నిజం... ఏది అబద్ధం అని చెప్పగలిగే దమ్ముందా...
- నకిలీని కట్టడి చేసే సత్తా ఉందా...
- ఉన్నతాధికారులకు తప్పుడు సూచనలు చేయొచ్చా..
- వైసీపీ అయితే ఆ అజెండా కోసం పనిచేస్తారా...
- కూటమి ప్రభుత్వానికి కలంకితం తీసుకరావడమే పనిగా ..
- పిఆర్వో ఉద్యోగం అంటే ఇదేనా...
- ఇదేమి పనికిమాలిన ధర్మం రా అయ్యా...
- మీ జేబులో సొమ్ము ఇస్తున్నట్లుగా ఉందే..
- మీలాంటి వారితోనే కదా సమాచార శాఖ కు మాయని మచ్చ...
- నాటి డైరెక్టర్ ను బధనాం చేయాలని చూశావ్...
- నేటి డైరెక్టర్ ను అలాగే చేయాలని చూస్తున్నవా...
- ఏమిటయ్యా నీ చాదస్తం...
- శ్రీనివాస... నీ విచిత్ర చిద్విలాసం ..
- సాగించుకో నీ ఏలుబడి... చావుకు దగ్గర చెయ్ సంపాదకులను....
- నీ ఆనందం...పరమానందకు ఫుల్ స్టాఫ్ తప్పదేమో...
- ఎవరీ శ్రీనివాస్.. ఏమిటా నిర్వహకం...

పూర్తి వివరాలు వచ్చే సంచికలో...

## మణిపూర్‌లో 5.2 తీవ్రతతో భూకంపం



ఇంఫాల్ : మణిపూర్‌లో మంగళవారం ఉదయం భూకంపం సంభవించింది. భూకంప తీవ్రత 5.2గా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటన కామ్‌జోంగ్ జిల్లాలో ఉదయం 5.59 గంటలకు సంభవించినట్లు అధికారులు వెల్లడించారు.

- మిగతా 2లో..

## సైదాపేట రోడ్ షోలో పాల్గొన్న టివికె చీఫ్ విజయ్



చెన్నై : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తమిళగ వెట్రి కజగం (టివికె) పార్టీ చీఫ్ విజయ్ రెండు నియోజకవర్గాలు పెరాంబుర్, తిరుచిరాపల్లి తూర్పు నియోజకవర్గాల నుండి బరిలోకి దిగారు. ఏప్రిల్ 23న జరగనున్న ఎన్నికల నేపథ్యంలో మంగళవారం విజయ్ సైదాపేట ప్రాంతంలో జరిగిన రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ రోడ్ షోకి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చారు.

- మిగతా 2లో..



## మాతృభాషను గౌరవిద్దాం...

**ఇతర భాషలపై ద్వేషాన్ని వదిలేద్దాం**

- చెన్నైలో మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు
- కేంద్రమంత్రి పీయూష్ గోయల్ తో కలిసి సీఎం ప్రెస్ కాన్ఫరెన్స్

2లో..

చెన్నై: తమిళనాడు రాష్ట్రానికి ఎన్డీఏతోనే పూర్వ వైభవం వస్తుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అభివృద్ధి కావాలన్నా.. ఉద్యోగాలు రావాలన్నా... సంక్షేమం అందాలన్నా అది ఎన్డీఏతోనే సాధ్యమని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. తమిళనాడులో రెండు రోజుల ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్రమంత్రి పీయూష్ గోయల్ తో కలిసి సీఎం చంద్రబాబు చెన్నైలో మంగళవారం ప్రెస్ మీట్ నిర్వహించారు.

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాలి

**» ఉపాధి హామీని మరింతగా విస్తరించాలి**

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :


గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రభుత్వ మద్దతు క్రమంగా తగ్గిపోతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.. గ్రామీణ ప్రజలకు కీలకంగా ఉపయోగపడేజాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపిస్తూ ఎక్స్ వేదికగా స్పందించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలంటే ఎంజీఎన్ఆర్ఈజీఏ పథకం సమర్థవంతంగా అమలు కావడం అత్యంత కీలకమని జగన్ పేర్కొన్నారు.

2 - పేజీలో..





## మంత్రి పాలెంలో.. 'భూ దోపిడి' బహిరంగం !





### గ్రావెల్ పేరుతో ప్రభుత్వ భూమి దోచుకుంటున్నారెవరు?

- సర్వే నెం.266లో భారీ అక్రమాలు - ప్రజలు షాక్!
- ప్రభుత్వ భూమి మాయం... మంత్రి పాలెంలో సంచలనం!
- రెవెన్యూ ముందే అక్రమ తవ్వకాలు - ఎవరికి రక్షణ?
- మంత్రి పాలెం భూములపై మాఫియా కబ్జా?
- పేదల భూములపై కళ్లేసిన దుండగులు!
- అధికారుల నిర్లక్ష్యం..భూములు గల్లంతు!

2 లో

ప్రజాభూమి ప్రతినిధి,అనకాపల్లి :

మంత్రి పాలెం కాలనీ, వార్డ్ నెం.85, సర్వే నెం.266 -- పరవాడ మండలం, అనకాపల్లి జిల్లా, పెందుర్తి నియోజకవర్గం మంత్రి పాలెం కాలనీ పరిధిలోని వార్డ్ నెంబర్ 85లో ఉన్న సర్వే నెంబర్ 266 భూములపై జరుగుతున్న అక్రమాలు స్థానిక ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. గ్రావెల్ తవ్వకాల పేరుతో ప్రభుత్వ భూములను కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి దోచుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్థానికుల కథనం ప్రకారం, ఎలాంటి అనుమతులు లేకుండానే భారీ స్థాయిలో తవ్వకాలు నిర్వహిస్తూ భూమిని సమతలంగా మార్చి ప్లాట్లుగా విభజించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ చర్యల వల్ల ప్రభుత్వానికి భారీ నష్టం జరుగుతుండగా, భవిష్యత్తులో ఈ భూములపై హక్కుల సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ప్రజలు చెబుతున్నారు.

# సిగ్గుపడాల్సింది అధికారులా..ప్రజలా..

సమాజానికి మూలమైన నాల్గవ వ్యవస్థ" అనగా పత్రికలు లేదా మీడియా, ఇది ప్రజాస్వామ్యంలో జవాబుదారీతనం, పారదర్శకత మరియు సమాచారంతో కూడిన ప్రజా భాగస్వామ్యాన్ని నిర్ధారించడానికి ప్రభుత్వంలోని మూడు సాంప్రదాయ శాఖలైన (శాసన, కార్యనిర్వాహక, న్యాయ) తో పాటు ఒక కీలకమైన పర్యవేక్షక సంస్థగా పనిచేస్తుంది. చారిత్రాత్మకంగా, ఇది ప్రజలకు సమాచారం అందించడానికి మరియు అధికార దుర్వినియోగాన్ని అరికట్టడానికి ఉపయోగపడుతుంది.కానీ అదే నాలుగో స్తంభాన్ని అనుసరించి అనునిత్యం ప్రభుత్వ ఫలాలు ఏమిటీ ఎక్కడ ఎలా ఎందుకు ,ఎవరు అని వివరించేందుకు ఉన్న సమాచార శాఖ పూర్తిగా అవినీతి మయం అయిందంటే అందుకు ఎవరు కారణమన్న ప్రశ్న నాలుగో స్తంభం నుండి వ్యక్తమవుతోంది. కారణం నవ్యాంధ్రప్రదేశ్ లోని రాష్ట్ర సమాచార శాఖ ప్రదాన కార్యాలయంలో అడిషనల్ డైరెక్టర్ గా పూర్తి ఆదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న మేడం స్వర్ణలత అవినీతి చరిత్ర పుంకాలు పుంకాలు గా బైటికి వస్తున్నా సంబందిత ఉన్నతాధికారులు ఎందుకు విచారణ చేపట్టాలేక పోతున్నారో అర్థం కావడం లేదు.

పత్రికొక్కటున్న పదివేల సైన్యము, పత్రికొక్కటున్న మిత్రకోటి, ప్రజలకు రక్ష లేదు పత్రిక లేనిచో... " అని పత్రికా సైన్యాధ్యక్షుడు నార్ల వెంకటేశ్వరరావు ఏనాడో పత్రికల గొప్పతనం గురించి వివరించారు. "ఎడిటరైనవాడు బిడియము చూపుచో ధాటి తగ్గు వృత్తి ధర్మమందు, కడుపుకూటి రాత కక్కుర్తి రాతరా" "నిజము కప్పిపుచ్చి నీతిని విడనాడి స్వామి సేవ సేయు జర్నలిస్టు తార్చువాని కంటే తక్కువ వాడురా" అని చెప్పాడు నార్ల. మరి నేడు జరుగుతున్న పరిణామాలు కూడా ఇంచుమించు అలాగే ఉంటున్నాయనేది జగమెరిగిన సత్యం.

ఇంత కథ దేనికిరా అయ్యా అనే అవహేళన కూడా చేయచ్చు అజ్ఞాన జర్నలిస్టులు. ఒక పేదవాడు ,బలహీనుడు తప్పుచేస్తే కఠిన శిక్షలు విధించే నేటి ప్రభుత్వాలు న్యాయమన్నది సమానమే అన్నది ఎందుకు విస్మరించి వ్యవహరిస్తున్నారన్నదే నేడు అంతు చిక్కని ప్రశ్న. రాష్ట్ర సమాచార శాఖ కార్యాలయం ఎన్నో వివాదాలకు నిలయంగా మారిందని అటు ప్రభుత్వ పెద్దలకు ఇటు ఉన్నతాధికారులకు తెలిసిన విషయమే అయినా రెండు కళ్ల సిద్ధాంతమన్నది సరైనది కాదని మెజార్టీ ప్రజల అభిప్రాయం.

ప్రదానంగా గత ప్రభుత్వం అడ్డగోలు విధానాన్ని అమలు చేసిందని అంటున్న నేటి ప్రభుత్వం ఒక అడిషనల్ డైరెక్టర్ అంతులేని అవినీతి, తప్పులెన్నో చేస్తున్నా ఎందుకు మేడం స్వర్ణలత పై చర్యలు తీసుకోవడానికి వెనుకడు వేస్తున్నారనేది డాలర్ల ప్రశ్న.మేడం స్వర్ణలత గత ఏడాది అక్టోబర్, నవంబర్, డిసెంబర్ మాసాల లో అనారోగ్యంతో బాధపడుతు విజయవాడలోని ఒక ప్రముఖ ఆసుపత్రిలో వైద్యం తీసుకుంది.ఆమెకు భగవంతుడు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని ప్రజాభూమి కోరుకుంటూ... అయితే ఆ సమయంలో మేడం స్వర్ణలత ఓ వైపు ఆసుపత్రిలో ఉన్న రాష్ట్ర సమాచార శాఖ కార్యాలయంలో విధుల్లో ఉన్నట్లు హాజరు పట్టిక లో సంతకాలు ఎలా వచ్చాయన్నదే ఇక్కడ ప్రధాన చర్చ డైరెక్టరేట్ కార్యాలయ వర్గాల్లో నడుస్తోంది.

నెలలు తరబడి సరిగా విధులకు హాజరు కాలేదని రెండు మూడు మంత్రుల పేషీల నుంచి ఫోన్ లు వచ్చినా మేడం స్వర్ణలత సెలవులో ఉన్నట్లు వారికి సమాచారం ఇచ్చిందనేది వాస్తవమే అయినప్పటికి ఆమె విధులు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ రికార్డుల లో ఎలా సంతకాలు నమోదు చేయబడ్డాయని కింది స్థాయి ఉద్యోగుల గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే మేడం ఆరోగ్యం విషయంలో కింది స్థాయి ఉద్యోగులు తమ సానుభూతి ని వ్యక్తపరుస్తూనే తమ జీవితాలలో అడ్డుకొన్న మేడం స్వర్ణలత ఇంక్రిమెంట్లు విషయంలో కానీ, సెలవుల్లో విధులు కేటాయింపు మేడం స్వర్ణలత ఆర్జేడీ గా ఉన్నా జోన్ పరిధిలో కింది స్థాయి సిబ్బంది విషయంలో ప్రవర్తించిన తీరుపై ఓ వైపు మదనపడుతూనే ఉన్నతాధికారులు చిన్న ఉద్యోగుల పట్ల ఎప్పుడూ చిన్న చూపే ఉంటుందని అడిషనల్ డైరెక్టర్ హోదాలో ఇన్ని తప్పులు చేస్తూ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘన చేసినా చర్యలు తీసుకునేందుకు వెనుకడుగు వేస్తున్నారంటే పై స్థాయి అధికారులు అవినీతి చేసినా అడిగే నాధుడు లేక పోయాడే అన్న ఆవేదన చెందుతున్నారు.

ఇక మేడం స్వర్ణలతను అమ్మా అన్న పిలుపు తో ఆప్యాయంగా పలకరించి నేరుగా ఇంటికి తన కుటుంబం తో వెళ్లేంతా చనువు ఉన్న ఒక జర్నలిస్టు మేడం స్వర్ణలత వద్ద ఉన్న చనువు తో ఆమె జోన్ పరిధిలో పనిచేసి ఒక చిరు ఉద్యోగి బదిలీ పై కొంచెము అనుకూలంగా వుండే విధంగా చూడాలని సిఫార్సు చేయగా సదరు జర్నలిస్టు తో ఓకే అని చెప్పి బేరసారాలు మాట్లాడుకుని చివరికి ఆ చిరుఉద్యోగి బ్రహ్మణుడు కావడంతో అతని బదిలీ పై నీళ్ళు చల్లి నట్లు ఆ జర్నలిస్టు ఒకానొక సందర్భంలో చెప్పుకరావడం తో విషయం ఆలస్యంగా వెలుగుచూసింది.

గత ప్రభుత్వ హయాంలో ఎన్నికల్లో వైసీపీ తరుపున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు ఎలక్షన్ కమిషన్ సచివాలయ ఉద్యోగ సంఘాల నాయకుడు వెంకట రామిరెడ్డిని సస్పెన్షన్ చేయగా కూటమి ప్రభుత్వం తాజాగా అతన్ని ఉద్యోగ సర్వీస్ నుండి శాస్వితంగా తొలగించడం జరిగింది. సరే అది ప్రభుత్వ విధానపరమైన అంశం అయినప్పటికీ మేడం స్వర్ణలత మతాన్ని దాచిపెట్టి ఉద్యోగం చేస్తున్నా...ప్రభుత్వాన్నీ అభాసుపాలు చేసేలా సంక్షేమ సారధి నవ్యాంధ్రప్రదేశ్ రథసారథి నారాచంద్రబాబు నాయుడు క్యాబినెట్ ద్వారా వెలువడిన అక్రిడేషన్ జీవో పై లపై హైకోర్టులో కేసులు వేసేందుకు మేడం కారణంగా ఉన్నా ఎంఫ్యానల్మెంట్ విషయంలో నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కి తన స్వప్రయోజనాల కోసం చేస్తున్నా ,లోకాయుక్త కోర్టుల లో కేసుల కు కారణమైనప్పటికి దేనికి అదే సమర్ధించుకున్నా పత్రికా కథనాలను కూడా ఎంపీఫ్యానల్ చేయలేదనే నెపంతో ఆరోపణలు చేస్తున్నారని డైరెక్టర్ ను,ఆపై అధికారులను తప్పుదోవ పట్టిస్తునా కింది స్థాయి సిబ్బంది విషయంలో లోపభూయిష్టంగా ఉన్నా విధుల కు దుమ్మా కొట్టి హాజరు పట్టిక లో సంతకాలు చేసినా పట్టించుకోకుండా ఉంటూ విచారణ చేస్తే వాస్తవాలు బహిర్గతం అవుతాయో లేదో అన్నది కూడా ఉన్నతాధికారులు తెలుసుకో లేక పోతే ఇక ప్రజాస్వామ్య మన్నది సిగ్గుతో తలదించుకోవాలో లేక ప్రజలే ఇదొక చెత్త ప్రజాస్వామ్య మని అసహ్యించుకోవలో ఆలోచన చేయాల్సిన బాధ్యత ఎంతయినా ఉంది.

# మాతృభాషను గౌరవిద్దాం..

ఏపీకి, తమిళనాడుకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. తమిళనాడు పూర్వ వైభవాన్ని వివరించారు. తమిళనాడు నుంచి వచ్చిన ఎంతో మంది ప్రముఖులు, ఐఏఎస్ అధికారులు దేశానికి ఎలాంటి సేవలు అందించారో వివరించారు. ఇదే సందర్భంలో రాజకీయ కారణాలతో తమిళనాడు రాష్ట్రానికి ఇప్పుడు జరుగుతున్న నష్టాన్ని ముఖ్యమంత్రి మీడియాకు వివరించారు. గతంలో మొత్తం దక్షిణ భారతదేశానికే కేంద్రంగా ఉండే తమిళనాడు, చెన్నై... ఇప్పుడు బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలతో పోటీ పడగలుగుతున్నాయా అనే విషయాన్ని తమిళ ప్రజానీకం ఆలోచించాలన్నారు. తమిళ ప్రజలు ప్రోగ్రెసివ్ ఆలోచనలు చేస్తారని... ఇప్పుడు కూడా తమిళ ప్రజలు ఆ దిశగానే ఆలోచించి ఓట్లు వేయాలని ఏపీ సీఎం కోరారు. అర్థం పర్థం లేని వ్యతిరేకతతో మహిళలకు, దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసిన డీఎంకే, కాంగ్రెస్ వంటి పార్టీలను ఈ ఎన్నికల్లో దూరం పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తమిళ ఓటర్లకు సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."తిరువళ్ళూర్ నుంచి అబ్దుల్ కలాం వరకు ఎంతో మంది ప్రముఖులు ఈ గడ్డ నుంచి వచ్చారు. తమిళనాడుకు చెందిన ఎంతో మంది ఉన్నతాధికారులు దేశానికి సేవ చేశారు, చేస్తున్నారు. తమిళ ప్రజలకు మాతృ భాష అంటే ఎంతో ప్రేమ. కష్టించి పని చేసే మనస్తత్వం వారిది. ఘనమైన వారసత్వం, సంపద కలిగిన రాష్ట్రం తమిళనాడు. ఏపీ, తమిళనాడు రాష్ట్రాల ప్రజలది అన్నదమ్ముల బంధం. చెన్నై దాహార్తిని తీర్చేందుకు నాడే ఎన్టీఆర్ తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా తాగు నీరు అందించారు. ఇప్పుడు నదుల అనుసంధానం సాకారమైతే తమిళనాడుకు నీళ్లు సమృద్ధిగా అందుతాయి. ఇలాంటివి ఎన్డీఏతోనే సాధ్యం. మన దేశానికి ఓ సంస్కరణ వాది ప్రధానిగా ఉన్నారు. రాష్ట్రాల మధ్య అభివృద్ధి పోటీ ఉంది. దీనికి కేంద్ర ప్రోత్సాహం కూడా ఉంది. కానీ తమిళనాడులోని డీఎంకే, పశ్చిమ బంగాలోని టీఎంసీ, యూపీలోని సమాజ్ వాదీ, ఇక జాతీయ స్థాయిలో కాంగ్రెస్ వంటి పార్టీలు మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్రాన్ని ఓడించామని భావిస్తున్నాయి. కానీ వారంతా కలిసి ఈ దేశ మహిళలను ఓడించారు. దక్షిణాది రాష్ట్రాలకు తీరని నష్టం చేకూర్చారు. జనాభాతో సంబంధం లేకుండా 50 శాతం మేర నియోజకవర్గాలను పెంచాలనే కేంద్రం ప్రతిపాదన వల్ల జరిగే నష్టమేంటో డీఎంకే పార్టీ చెప్పగలదా..? కేంద్ర ప్రతిపాదన వల్ల దక్షిణాదికి ఎలాంటి నష్టం లేదని తెలిసినా... రాజకీయ కారణాలతో రెండు బిల్లులను వ్యతిరేకించారు. కొత్త సెన్సస్ ప్రకారం అయితే దక్షిణాది నష్టపోతుంది. ప్రస్తుతం ఉన్న సీట్లపై 50 శాతం అదనంగా సీట్ల సంఖ్య పెరిగితే దానిపై మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వచ్చేవి. దీనికన్నా మంచి ఫార్ములా మరొకటి ఉంటుందా..? మహిళలకు, పురుషులకు దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టమూ లేదు. బిల్లులను అడ్డుకున్న రాహుల్ గాంధీ, స్టాలిన్ ఏం సాధించారు...? మహిళా రిజర్వేషన్లను అడ్డుకోవడం ద్వారా డీఎంకేకు ఏం కలిసి వచ్చింది...? రాజకీయాల కోసం బిల్లులను అడ్డుకోవడం సరికాదు. మహిళా, డీలిమిటేషన్ బిల్లులను గుడ్డిగా వ్యతిరేకించడం వల్ల మహిళలకు, దక్షిణాది రాష్ట్రాలకే నష్టం. నేను ఇలా మాట్లాడుతోంటే దక్షిణాదికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నానని నాపై ముద్ర వేస్తున్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేను... దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా ఎందుకు చేస్తాను.? నేను దక్షిణాది రాష్ట్రాల వైపే మాట్లాడుతున్నాను. 2001లో వాజ్ పేయి హయాంలో డీలిమిటేషన్ ప్రతిపాదన వస్తే జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు నష్టమని చెప్పి ఆపించాను... ఈ విషయం ఇండి కూటమి పార్టీలు గుర్తుంచుకోవాలి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**తమిళనాడుకు గత వైభవమేదీ..?**

"తమిళనాడులో అభివృద్ధి ఆగింది. చెన్నై లాంటి నగరాల నుంచి ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. శాంతి భద్రతలు, మహిళలపై నేరాలు, కస్టోడియల్ మరణాలు, డ్రగ్స్ పెరిగాయి. గతంలో తమిళనాడుకు ఓ ఘన చరిత్ర ఉంది. ఇతర రాష్ట్రాలు తమిళనాడు నుంచి చాలా నేర్చుకున్నాయి. కానీ ఇప్పుడు పరిస్థితి ఏమిటి..? తమిళనాడు, చెన్నై దక్షిణాదిలో అభివృద్ధి చెందిన బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలతో పోటీ పడగలుగుతున్నాయా..? ఒకప్పుడు దక్షిణాది ప్రాంతానికి చెన్నై నగరం కేంద్రంగా ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి ఉందా..? గతంతో పోల్చుకుంటే తమిళనాడులో అభివృద్ధి లేదు. జరిగిన కాస్తో కూస్తో అభివృద్ధి కూడా కేంద్రం ఇస్తున్న నిధుల వల్లే జరుగుతోంది. చెన్నై రైల్వే స్టేషన్ ఆధునీకరణకు పెద్ద ఎత్తున నిధులు ఇచ్చారు. త్వరలో చెన్నై, బెంగుళూరు, అమరావతి లాంటి నగరాలను అనుసంధానించేలా హై స్పీడ్ రైలు కారిడార్ ను కేంద్రం ఆమోదించింది. గూగుల్ లాంటి కంపెనీలకు తమిళనాడు నుంచి వెళ్లిన సుందర్ పిచాయ్ నేతృత్వం వహిస్తున్నారు. తమినాడు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కావాలి. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా బులెట్ స్పీడ్ అభివృద్ధి వస్తుంది. డీఎంకే లాంటి రాజకీయ పార్టీల వల్ల అభివృద్ధి జరగటం లేదు. అభివృద్ధి కావాలంటే ఎన్డీఏకి ఓటు వేయాల్సిందే. దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి వచ్చాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ లాంటి కంపెనీల నుంచి



పెట్టుబడులు వస్తున్నాయి. మేము ఇతర రాష్ట్రాలతో పోటీ పడుతున్నాం. అభివృద్ధి కోసం పని చేస్తున్నాం. ఇదంతా కేంద్రం నుంచి వస్తున్న సహకారం వల్లే సాధ్యమైంది. డబ్బులు లేకున్నా వినూత్న విధానాలతో ల్యాండ్ పూలింగ్ పద్దతిన భూమిని తీసుకుని రాజధాని నిర్మిస్తున్నాం. దానికి కేంద్రం సహకరిస్తోంది. ఇదే విధంగా తమిళనాడు అభివృద్ధి కోసం పని చేసే అవకాశం ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలకు ఇవ్వాలి. జాతీయ ప్రయోజనాలతో పని చేస్తున్న ప్రధానికి మేం పూర్తి మద్దతు ఇస్తున్నాం. అదే విధంగా తమిళ ప్రజలు కూడా మద్దతివ్వాల్సి ఉంటుంది. భిన్న సంస్కృతులున్నా.. మనమందరం భారతీయులం. తమిళ సంస్కృతి సంప్రదాయాలను ప్రధాని మోదీ ప్రమోట్ చేస్తున్నారు. ఒకే దేశంగా అన్ని రాష్ట్రాలూ కలిసి పని చేయాలి. కావేరి నది నీటి కోసం కర్ణాటక, తమినాడుల మధ్య వివాదం నడుస్తుంది. ఏపీలో కృష్ణా గోదావరి నదులు అనుసంధానం జరుగుతోంది. గంగా కావేరిల నదుల అనుసంధానం జరిగితే అన్ని రాష్ట్రాలకు నీటి భద్రత లభిస్తుంది. ఇది జరగాలంటే ప్రధానికి మరింత అండగా నిలవాల్సి ఉంటుంది. ప్రధాని మోదీపై వ్యతిరేకతతో భాషాపరమైన బేధాలు తీసుకురావడం సరికాదు. హిందీని కేంద్రం జాతీయ భాషగా ప్రకటించలేదు. మాతృభాషను గౌరవించాలి... మాతృ భాషతోనే మన సంస్కృతిని కాపాడుకోగలం. కానీ వివిధ భాషలు నేర్చుకోవడం వల్ల అభివృద్ధి సాధించగలం. మాతృభాషలోనే విద్యా బోధన జరగాలని ప్రధాన మంత్రి చెబుతున్నారు. ఏపీలో గత ప్రభుత్వం పాఠశాలల్లో బలవంతంగా ఇంగ్లీష్ అమలు చేయాలని చూస్తే.. కేంద్రమే అడ్డుకుంది. భాష అనేది ఇప్పుడు ఓ సమస్య కాదు. భాష కారణంగా అభివృద్ధిని అడ్డుకునేలా ఆలోచనలు చేయడం సరికాదు. భాషను అభివృద్ధి చేసుకోవాలి... రాష్ట్రాన్నీ అభివృద్ధి చేసుకోవాలి. దేశాభివృద్ధి కోసం రాష్ట్రం కూడా ప్రగతి మార్గంలో నడవాలి. అభివృద్ధి సాధిస్తేనే సంపద సృష్టి జరుగుతుంది సంక్షేమం సాధ్యం అవుతుంది. అది ఎన్డీఏ మాత్రమే చేయగలదు. రాజకీయాల్లోకి కొత్తగా వచ్చి పార్టీ పెట్టిన విజయ్ ఏ మేరకు రాణించగలడో ఇంకా చెప్పలేం."అని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

## సంపాదకీయం

### వాతావరణ హెచ్చరికలు

# గుణపాఠం కావాలి !

భగభగమండుతున్న ఎండలు తెలుగు రాష్ట్రాల ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో ఎండల తీవ్రత విపరీతంగా ఉంది. దీనికితోడు ఈ యేడు వర్షాలు కూడాతక్కువేనని వాతావరణశాఖ ఇప్పటికే హెచ్చరించింది. వాతావరణ అసమతుల్యత కారణంగా ఇలా జరుగుతోంది. ఏటా హెచ్చరికలు వస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ప్రజలకు బాధ్యత లేకుండా పోతోంది. అదేపనిగా నదుల్లో నుంచి ఇసుకను తోడేస్తున్నారు. కొండలను పిండి చేస్తున్నారు. అడవులను నరికి వేస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి దాపురించింది. బయటకు వెళితే ఎక్కడైనా చెట్టునీడ కనిపించడం లేదు. ఇకపోతే ఇప్పటికే రైతులకు ఎరువులు అందడం లేదు. నీటి పారకం తగ్గింది.వాతావరణ కాలుష్యం పెరుగుతోంది. నీటిని సక్రమంగా వాడుకునే పద్దతులు నేటికీ అమలు కావడం లేదు. అధికంగా ఎరువులు వాడకం వల్ల భూసారం తగ్గిపోతోంది. ఒకవైపు అమెరికా యుద్ధోన్మాదం కూడా మన రైతాంగంపై పడుతోంది. మరోవైపు ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉంటుందని, రుతు పవనాలూ మందగిస్తాయని భారత వాతావరణ శాఖ ఈపాటికే హెచ్చరించింది. పసిఫిక్ మహా సముద్రంలో ఉష్ణోగ్రతలు పెరిగి, ఎల్ నినో పరిస్థితులు తలెత్తటం ఈ ఏడాది వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని వాతావరణ నివేదికలు చెబుతున్నాయి. మే, జులై నెలల మధ్య వర్షాభావ పరిస్థితులు ఏర్పడి, అక్టోబరు వరకూ ఉండొచ్చని అంటున్నారు. దీనివల్ల మనకు ఎక్కువ వర్షపాతాన్నిచ్చే నైరుతి రుతు పవనాలు మందగించి, తీవ్ర వర్షాభావం ఏర్పడవచ్చు. నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు ప్రణాళికలు రూపొందించి, కార్యా చరణకు పూనుకోవాలి. పరిస్థితులను ముందే గమనించి వచ్చే వర్షాకాలానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. సాగునీటికి అవసరమైన వర్షాలు ఎలా ఉన్నా మిగతావన్నీ ప్రభుత్వాల సన్నద్ధతతో, ముందు చూపుతో ఆధారపడి ఉన్నాయి. ప్రతి ఏటా పాల కులు నిర్లక్ష్యం వల్ల, విత్తనాలూ, ఎరువులూ సమకూర్చక పోవటం వల్ల రైతులు నానా అగచాట్లకూ గురవుతున్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో రోడ్డెక్కడం, ఆందోళనలకు దిగటం పరిపాటిగా మారింది. ఈ పరిస్థితులను గుర్తించి ముందుగానే మేల్కొని తగిన సన్నాహాలు చేయడం, సకాలంలో సహాయ సహకారాలు అందివ్వడం పాలకుల సంక్ష్యం కావాలి. ఏటా ఖరీఫ్ కాలం అన్నదాతకు ఆశలతో పాటు అనేక కష్టనష్టాలను కూడా మోసుకొని రావడం ప్రతి ఏటా చూస్తున్నాం. విత్తనాలు, ఎరువులు, సాగునీరు, పెట్టుబడి తదితర అవసరాలు నలువైపుల నుంచి చుట్టుముట్టి రైతాంగానికి సమస్యలుగా పరిణమిస్తాయి. ఇవన్నీ కూడా పరిష్కరించదగ్గవే అయినా పాలకులు దృష్టిలోపం కారణంగా ఇబ్బంది పడాల్సి వస్తోంది. కూలీల కొరత కూడా తీవ్రంగా ఉంటోంది. జనాభా అత్యధికంగా ఉన్నా రైతులకు కూలీలు దొరకడం లేదు. వ్యవసాయం గిట్టుబాటు కాకపోడంతో యువరైతులు వ్యవసాయం వదిలేస్తున్నారు. చిన్న కమతాల్లో కూడా ట్రాక్టరు ఆధారిత వ్యవసాయం నేడు సర్వసాధారణం అయిపోయింది. ట్రాక్టరు, మోటారు వంటి యంత్ర సాధనాలు నడవాలంటే డీజిలు చాలా అవసరం. పశ్చిమాసియాలో సాగుతున్న యుద్ధ బీభత్సం చమురు దిగుమతుల పైనా, ఎరువుల తయారీకి ఉపయోగపడే ముడిసరుకు రవాణాపైనా తీవ్ర ప్రభావం చూపిస్తోంది. దీంతో పాటు రష్యా, ఇరాన్‌ల నుంచి మన దేశ చమురు దిగుమతులపై అమెరికా ఆంక్షలు విధించటం సమస్యగా మారింది. సాధారణ పరిస్థితుల్లోనే మన రైతులకు అవసరమైన పరిమాణంలో ఎరువులను సకాలంలో పంపిణీ చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ఇప్పుడున్న ప్రతికూల పరిస్థితుల్లో ప్రత్యేకంగా పూనుకుంటే తప్ప- అవసరమైన ఎరువులు, రుణాలు వంటివి సకాలంలో సమాకూరవు. ఇప్పటికే పశ్చిమాసియాలో నెలకొని ఉన్న యుద్ధ వాతావరణంలో రైతాంగానికి ఎంతో నష్టం తెచ్చి పెడుతోంది. రొయ్యలు, బియ్యం, పండ్లు, పూలు వంటి వ్యవసాయోత్పత్తుల ఎగుమతులు ఆగిపోవడంతో రైతులకు కష్టాలు తప్పడం లేదు.

సాగుకు అవసరమైన పరిస్థితులను కల్పించాలి. వాతావరణ పరిస్థితులు, సాగునీటి లభ్యతలకు అనుగుణంగా ఎక్కడ ఏ పంట వేయాలో వ్యవసాయ శాఖ ద్వారా మార్గనిర్దేశనం చేయాలి. పరిస్థితులకు తగినట్టుగా వ్యవసాయశాఖ ప్రణాళిక రూపొం దించాలి. అవసరమైన విత్తనాలు, ఎరువులు, రుణాలు ఏర్పాటు చేయాలి. ప్రత్యేక నిధులు కేటాయించి, ఏ ప్రాం తంలో రైతులకు ఏది అవసరమో అది వెనువెంటనే అందించే సన్నద్ధత, యంత్రాంగ ఏర్పాటూ ఉండాలి. ప్రపంచ పరిస్థితుల్లోనూ, ప్రకృతిలోనూ ప్రతికూ లతలు పొటమరిస్తున్న వేళ పాలకులు ముందుచూపుతో సాగాలి. ఇకపోత తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. ఈ వేసవిలో సమస్య తీవ్రత కనిపిస్తోంది. తెలంగాణ, ఎపిల్లో ఎప్పటికప్పుడు సమస్య లను ఆకళింపు చేసుకుని సాగాలి. ఈ రెండు నెలల పాటు తాగునీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉంటుంది.

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాలి


ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజల చేతిలో ఖర్చు చేయగలిగే ఆదాయం పెరుగుతుందని, దాంతో గ్రామీణ మార్కెట్లలో వినియోగం పెరిగి ఆర్థిక చలనం వస్తుందని వివరించారు. ఎక్కువగా ఖర్చు చేసే వర్గాల చేతిలో డబ్బు ఉంటే గ్రామీణ ఆదాయ వినియోగం పెరుగుతుందని, అది మొత్తం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మేలు చేస్తుందని అన్నారు వైఎస్ జగన్. గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంజీఎన్ఆర్ఈజీఏ అమలులో దేశవ్యాప్తంగా అగ్రగామి రాష్ట్రంగా గుర్తింపు పొందిందని గుర్తు చేశారు. అయితే, గత రెండేళ్లుగా టీడీపీ కూటమి ప్రభుత్వ హయాంలో ఈ పథకం పనితీరు తీవ్రంగా పడిపోయిందని జగన్ విమర్శించారు. లేబర్ బ్జడెట్, పని చేసిన కుటుంబాల సంఖ్య, ఖర్చు చేసిన నిధులు వంటి అన్ని అంశాల్లో గణనీయమైన తగ్గుదల కనిపిస్తోందని ఆరోపించారు. గత రెండేళ్లలో జీఎస్టీ, సేల్స్ ట్యాక్స్ వృద్ధి రేట్లు కూడా తగ్గాయని జగన్ తెలిపారు. ఇది ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయిందనే సంకేతమని అన్నారు. ప్రజల చేతిలో డబ్బు లేకపోవడంతో డిమాండ్ పడిపోతుందని, దాని ప్రభావం వ్యాపార రంగంపై కూడా పడుతోందని చెప్పారు. ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం విఫలమవుతోందని దుయ్యబట్టారు.. అవినీతి ఆరోపణలు, సంపద కూడబెట్టాలనే అధిక ఆశలతో ప్రభుత్వం దారి తప్పుతోందని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న అసలు సమస్యలను పట్టించుకునే స్థితిలో ప్రభుత్వం లేదని మాజీ సీఎం జగన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# మంత్రి పాలెంలో 'భూ దోపిడి' బహిరంగం!

ఈ అక్రమాలపై పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ అక్రమాలు నిర్భయంగా కొనసాగుతున్నాయని వారు మండిపడుతున్నారు. ఇంకా, పేదలకు కేటాయించిన భూములపైనా కబ్జాలు జరుగుతున్నాయని, దీనిపై వెంటనే దర్యాప్తు చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ తవ్వకాలను అడ్డుకోవాలని, ప్రభుత్వ భూములను రక్షించాలని మంత్రి పాలెం కాలనీ ప్రజలు కోరుతున్నారు.

### 2025లో వలసమార్గాల్లో ప్రయాణిస్తూ

# 7,900 మంది మృతి : యుఎన్




జెనీవా : 2025లో అక్రమ వలసమార్గాల్లో ప్రయాణిస్తూ 7,900 మంది మరణించారు లేదా అదృశ్యమై ఉంటారని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ వలసల సంస్థ (ఐఒఎం) మంగళవారం తెలిపింది. 2025లో నమోదైన 7,904 మరణాలు, అదృశ్యాలు 2024 నాటి రికార్డు స్థాయిలో అత్యధిక వార్షిక మొత్తం అయిన 9,200 తక్కువగా ఉన్నాయని తెలిపింది. 2014 నుండి ఇప్పటివరకు మరణించిన, అదృశ్యమైన వారి మొత్తం సంఖ్య 80,000దాటిందని వెల్లడించింది. సురక్షిత మార్గాలు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ప్రమాదకరమైన, అక్రమ మార్గాల్లో ప్రయాణాలు చేస్తున్నారని, వారి భద్రత కోసం అన్ని దేశాలు చర్యలు తీసుకోవాలని తెలిపింది.

2014 నుండి –మిస్సింగ్ మైగ్రెంట్స్ ప్రాజెక్ట్' పేరుతో వలసల సమయంలో మరణాలు, అదృశ్యాలను నమోదుచేస్తున్నట్లు ఐఒఎం తెలిపింది. ఈ గణాంకాలు ప్రభావితమైన వాస్తవ ప్రజల సంఖ్యలో అత్యల్ప స్థాయిని సూచిస్తున్నప్పటికీ, వలసదారుల మరణాలను నిరోధించడానికి, వెనుకబడిన కుటుంబాల సంక్లిష్ట అవసరాలను తీర్చడానికి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఇవి స్పష్టం చేస్తున్నాయని ఐఒఎం పేర్కొంది. నివారించగల ఈ మరణాలు, అదృశ్యాలను నిరోధించడంలో కొనసాగుతున్న ప్రపంచ వైఫల్యం, త్రీవతను సూచిస్తున్నాయని తెలిపింది.

# మణిపూర్‌లో 5.2 తీవ్రతతో భూకంపం

భూప్రకంపనలు పొరుగున ఉన్న ఉక్రూల్ జిల్లాలోనూ, ఆ రాష్ట్ర రాజధాని ఇంఫాల్, మేఘాలయలో సంభవించాయి. కానీ ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు.

# సైదాపేట రోడ్ షోలో పాల్గొన్న టివికె చీఫ్ విజయ్



ఈ సందర్భంగా విజయ్ తన పార్టీ గుర్తు విజిల్ ను గుర్తు చేస్తూ.. తాను కూడా రోడ్ షోలో విజిల్ వేసి ప్రజల్ని ఉత్సాహపరిచారు. త పార్టీ విజిల్ గుర్తుకు మద్దతు ఇవ్వాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.గా, తాను రాజకీయాల్లోకి వచ్చినప్పటి నిరంతరం మద్దతు ఇస్తున్న వారికి విజయ్ ధన్యవాదాలు తెలిపారు. రాజకీయ ప్రత్యర్థుల (డిఎంకె, బిజెపి పార్టీలు) నుంచి తాను వర్ణనాతీతమైన నిరంతరం ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్లు ఆయన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. కేవలం ప్రజల కోసం వారి సంక్షేమం కోసం రాజకీయాల్లోకి వచ్చిన తాను ఫాసిస్టు భావజాలం గల పార్టీల ఒత్తిళ్లకు తలవంచనని, పెట్టుబడి సంస్థల బెదిరింపులకు, బలవంతాలకు భయపడేది లేదని ఆయన తాను ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు. ఈ ఎన్నికల్లో తన పార్టీ సింబల్ కు ఓటు వేయమని ఆయన అభ్యర్థించారు.

# ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

బుధవారం, ఏప్రిల్ 22, 2026




# ఏపీలో ఉద్యోగుల స్థానికతపై కొత్త రూల్స్.. అమల్లోకి రాష్ట్రపతి ఉత్తర్వులు

**1975 నాటి ఉత్తర్వుల స్థానంలో 2025 పేరుతో కొత్త నిబంధనలు**
**డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో 95 శాతం పోస్టులు స్థానికులకే రిజర్వ్26 జిల్లాల ప్రాతిపది**
**కన జిల్లా, జోనల్, మల్టీ-జోనల్ కేడర్ల పునర్వ్యవస్థీకరణ**
**కేడర్ల మార్పు ప్రక్రియ పూర్తి చేసేందుకు ప్రభుత్వానికి 27 నెలల గడువు**

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగుల స్థానిక కేడర్లు, నియామకాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కొత్త నిబంధనలను అమలులోకి తెచ్చింది. 1975 నాటి పాత విధానాన్ని రద్దు చేస్తూ, "ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ ఆర్డర్, 2025" పేరుతో జారీ అయిన కొత్త రాష్ట్రపతి ఉత్తర్వులను ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ నిన్న ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన 26 జిల్లాలకు అనుగుణంగా ఉద్యోగ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించేందుకు ఈ మార్పులు చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది.ఈ కొత్త ఉత్తర్వుల ప్రకారం, ప్రభుత్వ ఉద్యోగాల డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో 95 శాతం పోస్టులను స్థానిక అభ్యర్థులకే రిజర్వ్ చేయనున్నారు. జిల్లా, జోనల్, మల్టీ-జోనల్ కేడర్ పోస్టులకు ఈ నిబంధన వర్తిస్తుంది. "స్థానిక అభ్యర్థి" నిర్వచనాన్ని కూడా ప్రభుత్వం స్పష్టం చేసింది. సంబంధిత అర్హత పరీక్షకు హాజరైన విద్యా సంవ త్సరంతో ముగిసేలా, వరుసగా నాలుగు విద్యా సంవత్సరాలు స్థానిక ప్రాంతంలోని విద్యాసంస్థలో చదివిన వారిని లోకల్ అభ్యర్థిగా పరిగణిస్తారు.కొత్త విధానం ప్రకారం కేడర్లను మూడు స్థాయిలుగా వర్గీకరించారు. జూనియర్ అసిస్టెంట్, తత్సమాన స్థాయి పోస్టులను జిల్లా కేడర్‌గా, ఆపై సూపరింటెండెంట్, ఫస్ట్-లెవల్ గెజిటెడ్ స్థాయి పోస్టులను జోనల్ కేడర్‌గా, డిప్యూటీ కలెక్టర్ స్థాయి వరకు ఉన్న పోస్టులను మల్టీ-జోనల్ కేడర్‌గా నిర్ధారించారు. ఈ కొత్త నిబంధనలకు అనుగుణంగా అన్ని ప్రభుత్వ సివిల్ పోస్టులను స్థానిక కేడర్లుగా విభజించే ప్రక్రియను 27 నెలల్లోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ అయ్యాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 371డి కింద ఈ కొత్త ఉత్తర్వులను అమలు చేస్తున్నారు.



## సివిల్ సర్వెంట్స్ రూల్ ఆఫ్ లాకు లోబడి సమర్ధవంత సేవలు అందించేలా కృషి చేయాలి:సిఎస్

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి

సివిల్ సర్వెంట్స్ రూల్ ఆఫ్ లాకు లోబడి తన విధులను సమర్ధవంతంగా సేవలు అందించేందుకు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ స్పష్టం చేశారు.మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో 18వ సివిల్ సర్వీసెస్ దినోత్సవ వేడుకలు జరిగాయి.ఈకార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈఏడాది వికసిత్ భారత్ స్వర్ణాంధ్ర 2047 సిటిజన్ సెంట్రిక్ గవర్నెన్స్ ఫర్ లాస్ట్ మైల్ డెలివరి అనే నినాదంతో ఈ వేడుకను నిర్వహించారు.2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా, ప్రభుత్వ పథకాలు సమాజంలోని దిగువ అంచున ఉన్న ప్రతి వ్యక్తికీ చేరాలనే సంకల్పాన్ని ఈ థీమ్ ప్రతిబింబిస్తోంది.ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ 1947 ఏప్రిల్ 21న భారత తొలి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నూతనంగా నియమితులైన అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ, సివిల్ సర్వెంట్లను "భారతదేశ ఉక్కు చట్రం"గా అభివర్ణించారు.ఆ చారిత్రక ఘట్టానికి గుర్తుగా ప్రతిఏటా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు.భారతదేశ పరిపాలన వ్యవస్థకు సివిల్ సర్వెంట్లు వెన్నెముక వంటివారని వీరి అంకితభావాన్ని,నిరంతర కృషిని గౌరవిస్తూ ప్రతి ఏడాది ఏప్రిల్ 21న 'జాతీయ పౌర సేవల దినోత్సవం' (నేషనల్ సివిల్ సర్వీసెస్ డే ) నిర్వహిస్తున్నారని దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించే అధికారులను ప్రోత్సహించడం ఈ రోజు ముఖ్య ఉద్దేశమని సిఎస్ సాయి ప్రసాద్ చెప్పారు.సివిల్ సర్వెంట్ గా రూల్ ఆఫ్ లా కు లోబడి మన విధులను సమర్ధవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని సిఎస్ సాయి ప్రసాద్ పునరుద్ఘాటించారు.సమాజంలోని ప్రతి వ్యక్తి సౌకర్యవంతంగా ఉండాలని కోరుకుంటాడని అందుకై మనపై అనేక ఆశలు పెట్టుకుంటారని పేర్కొన్నారు.సివిల్ సర్వెంట్ గా ఎల్లప్పుడూ ఆదర్శవంతంగా ఉండాలని అదే సమయంలో తన పని తీరును మెరుగుపర్చుకునేందుకు నిరంతరం విజ్ఞానాన్ని,ఆధునిక సాంకేతికతను అలవర్చుకోవాలని సూచించారు.అదే విధంగా ఆలోచనలు మానసిక స్థితిని ఎల్లప్పుడూ సక్రమంగా ఉంచుకోవాలని సూచించారు.సవిల్ సర్వెంట్ గా విధి నిర్వహణలో టఫ్ గా ఉండాలి అదే సమయంలో మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సిఎస్ స్పష్టం చేశారు.ప్రొసీజర్,బిజినెస్ రూల్స్,సాంప్రదాయాలను పాటిస్తూనే సమస్యల పరిష్కారాల మార్గాలను కనుగొనాలని సూచించారు.ప్రజా సేవ కోసం వచ్చాం అందుకోసమే పని చేయాలని ప్రజా హితానికి వ్యతిరేకంగా ఎంతమాత్రం పని చేయరాదని సివిల్ సర్వెంట్లకు మరీ ముఖ్యంగా యువ సివిల్ సర్వెంట్స్ కు సిఎస్ సాయి ప్రసాద్ స్పష్టం చేశారు.ఈకార్యక్రమానికి




స్వాగతం పలికిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ మాట్లాడుతూ ఈఏడాది వికసిత్ భారత్ స్వర్ణాంధ్ర 2047 సిటిజన్ సెంట్రిక్ గవర్నెన్స్ ఫర్ లాస్ట్ మైల్ డెలివరి అనే నినాదంతో సివిల్ సర్వీసెస్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సమాజాభివృద్ధిలో సివిల్ సర్వెంట్స్ పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.సివిల్ సర్వెంట్స్ వారి పనితీరును మెరుగుపర్చుకునేందుకు ప్రతి సాంకేతికతను ఉపయోగించు కోవాలి సూచించారు. ఎపి సివిల్ సర్వెట్స్ అంటే దేశంలో ఒక మంచి గుర్తింపు ఉందని దానిని నిలుపుకొనేందుకు వీలుగా ప్రతి సివిల్ సర్వెంట్ మరింత సమర్ధవంతంగా పని చేయాల్సిన ఆవశ్యకత ఉందని సూచించారు. ఇంకా ఈకార్యక్రమంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఆర్పి సిసోడియా, సునీత,యం.టి. కృష్ణబాబు, ముఖ్య కార్యదర్శులు జె.శ్యామల రావు, వినయ్ చంద్, ఎన్.యువరాజ్, హరి జవహర్ లాల్, సియం కార్యదర్శులు ప్రద్యుమ్న,కార్తికేయ మిశ్ర తదితర ఉన్నతాధికారులు మాట్లాడారు.అనంతరం సిఎస్ సాయి ప్రసాద్ కార్యక్రమంలో పాల్గొన్నఅందరితో వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనలో భాగంగా దేశ సమగ్రత, స్వేచ్ఛను కాపాడుతానని, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల ఫలాలు చిట్ట చివరి వ్యక్తి వరకూ సక్రమంగా అందేలా పారదర్శకంగా,నిష్పక్షపాతంగా చిత్త శుద్ధి అంకిత భావంతో పని చేస్తానని సివిల్ సర్వీసెస్ రీడిడికేషన్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు,వివిధ శాఖాధిపతులు,ఇతర అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## వీరవల్లి పీహెచ్‌సీలో జిల్లా రోగనిరోధక అధికారి మెరుపు తనిఖీ

(ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా)

మండల కేంద్రమైన వీరవల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (PHC) జిల్లా రోగనిరోధక అధికారి (DIO) డాక్టర్ ప్రేమ్‌చంద్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. క్షేత్రస్థాయిలో వైద్య సేవల నాణ్యతను, రికార్డుల నిర్వహణను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.వ్యాక్సిన్ నిల్వలపై ప్రత్యేక నిఘాముఖ్యంగా చిన్నారులు, గర్భిణీలకు అందించే టీకాల భద్రతపై డాక్టర్ ప్రేమ్‌చంద్ ప్రత్యేక దృష్టి సారించారు. I L R పరిశీలన వ్యాక్సిన్లను భద్రపరిచే ఐస్ లైన్డ్ రిఫ్రిజిరేటర్ (ILR) లో ఉష్ణోగ్రత నమోదును తనిఖీ



చేశారు.మందుల నిల్వలు, గడువు ముగిసిన మందులు వేరుగా ఉన్నాయా లేదా అని స్టోర్ రూమ్‌ను పరిశీలించారు.వైద్య శాల అంతటా తనిఖీలుఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని సందర్శించి అక్కడి సౌకర్యాలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు ప్రసవాల సంఖ్య, వార్డుల్లో పారిశుధ్యంపై సంతృప్తి వ్యక్తం చేశారు. శస్త్రచికిత్సలకు అవసరమైన పరికరాల లభ్యతను అడిగి తెలుసుకున్నారు.రిజిస్టర్ల తనిఖీ.. విధుల్లో అలసత్వం వద్దుసిబ్బంది హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేసిన డాక్టర్ ప్రేమ్‌చంద్, ప్రతి ఒక్కరూ సమయ పాలన పాటించాలని ఆదేశించారు. పీహెచ్‌సీ ద్వారా ప్రతి నెలా అందుతున్న నివేదికలను (Reports) పరిశీలించి, గణాంకాల్లో పారదర్శకత ఉండాలని స్పష్టం చేశారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం. టీకాల పంపిణీలో ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు.డాక్టర్ ప్రేమ్‌చంద్, జిల్లా రోగనిరోధక అధికారి.ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు, ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మన ఆరోగ్యం.. మన చేతుల్లోనే

**సుందర బందరుగా తీర్చిదిద్దుకుందాం**
**మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ పిలుపు**
**ఘనంగా మానవతా స్వచ్ఛంద సంస్థ పారిశుద్ధ్య కార్యక్రమం**



మచిలీపట్నం(ప్రజాభూమి ప్రతినిధి)

పరిసరాల శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలిగి మచిలీపట్నాన్ని 'సుందర బందరు'గా మార్చుకోవాలని మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం నిజాంపేట, రుస్తుం బాదా తదితర ప్రాంతాల్లో 'మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ' ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్లాస్టిక్ రహిత నగరమే లక్ష్యంఈ సందర్భంగా బాబాప్రసాద్ స్వయంగా ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరి పారిశుద్ధ్య కార్మికులకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీలు నగరాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. వారి ఆశయాలకు అనుగుణంగా మానవతా వంటి సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. నగరంలో చెత్త పేరుకుపోయే 'బ్లాక్ స్పాట్'లను గుర్తిస్తున్నామని, తడి చెత్త అధికంగా ఉన్న చోట వర్మీ కంపోస్ట్ కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.పర్యావరణానికి ప్లాస్టిక్ ముప్పుమానవతా సంస్థ అధ్యక్షుడు జి. కిషోర్ కుమార్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కలవకపోవడం వల్ల వాతావరణ సమతుల్యత దెబ్బతింటోందని, దీనివల్ల వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాలిథిన్ కవర్లలో ఆహార పదార్థాలు ఉంచడం ఆరోగ్యానికి హానికరమని హెచ్చరించారు. ప్రజలను చైతన్య పరిచేందుకు తమ సంస్థ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.నిజాంపేటలోని బొబ్బిలి వేణుగోపాలస్వామి దేవాలయం వీధిలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్ ముదిగొండ శాస్త్రి, నాయకులు విన్నకోట శ్రీనివాసరావు, దోర్నెల్ల హేమ ప్రకాష్, సంస్థ ప్రతినిధులు, పారిశుద్ధ్య కార్మికులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## బైక్‌పై వచ్చి.. బందరు ఆసుపత్రిలో మంత్రి మెరుపు తనిఖీ



**అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్‌పై కొల్లు రవీంద్ర ఆగ్రహం**
**రోగులతో ముఖాముఖి.. సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు**
**ఓపీ కౌంటర్లు పెంచండి.. వైద్యులు స్థానికంగానే ఉండాలి**
**సూపరింటెండెంట్‌కు ఆదేశం**

(ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా)

రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, పేదలకు నాణ్యమైన వైద్యం అందించడంలో రాజీ పడే ప్రసక్తే లేదని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా, సామాన్యుడిలా స్వయంగా ద్విచక్ర వాహనాన్ని నడుపుకుంటూ మచిలీపట్నం సర్వజన ఆసుపత్రికి (GGH) చేరుకున్న మంత్రి.. అక్కడ నెలకొన్న పరిస్థితులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.పార్కింగ్‌పై ఆగ్రహం సిబ్బందికి వార్నింగ్మంత్రి ఆసుపత్రిలోకి ప్రవేశించగానే అడ్డదిడ్డంగా ఉన్న వాహనాల పార్కింగ్‌ను చూసి సెక్యూరిటీ, పార్కింగ్ ఇన్‌ఛార్జ్‌లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి ఆవరణలో క్రమశిక్షణ లేకుంటే రోగులకు ఇబ్బంది కలుగుతుందని, వెంటనే వాహనాలను నిర్ణీత ప్రదేశంలోనే



ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రోగుల చెంతకు మంత్రిప్రతి వార్డును కలియ తిరుగుతూ రోగులతో మంత్రి ముఖాముఖి మాట్లాడారు. వైద్యం అందుతోందా? డాక్టర్లు వస్తున్నారా? మందులు బయటకు రాస్తున్నారా? అని ఆరా తీశారు. ప్రజల సంతృప్తి స్థాయి పెరిగినప్పుడే వైద్య సేవలకు గౌరవం ఉంటుందని వైద్యులకు సూచించారు.నిత్యం 1600 మంది వచ్చే ఓపీ విభాగానికి తోడు, సదరం పరీక్షల వల్ల ఒత్తిడి పెరుగుతోందని గుర్తించారు. ఇందుకోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలో 90 మంది స్టాఫ్ నర్సుల కొరత ఉందని, వారిని త్వరలోనే నియమిస్తామని హామీ ఇచ్చారు. వెంటిలేటర్ల అవసరముందని వైద్యులు కోరగా, సీఎస్ఆర్ నిధులు లేదా ప్రభుత్వ బడ్జెట్ ద్వారా వాటిని సమకూర్చుతామన్నారు.ఇతర ప్రాంతాల




నుంచి వచ్చే వైద్యులు తప్పనిసరిగా మచిలీపట్నంలోనే నివాసం ఉం డాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఆసుపత్రిలో పారిశు ద్ధ్యం మెరుగుపడాలని, ఎక్కడైనా అశ్రద్ధ కనిపిస్తే కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆసు పత్రికి పీజీ సీట్లు మంజూరు కావడం శుభపరిణామమని, త్వరలోనే వైద్య కళాశాల పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే అన్ని రకాల చికిత్సలు ఇక్కడే దొరుకుతాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లీలా ప్రసాద్, ఆర్ఎంఓ నిరంజన్ కుమార్, సీనియర్ వైద్యులు డాక్టర్ శ్రీనివాసరావు, భగత్ సింగ్ నాయక్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ఆరోగ్యం బాగుండాలని ప్రత్యేక పూజలు చేసిన కొరియర్ శీను

ప్రజాభూమి పెడన



పెడన టౌన్ తోటమూల సెంటర్‌లో ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద కొణి దల పవన్ కళ్యాణ్ ఇటీవల జరిగిన శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తికావడంతో, ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి ప్రజాసేవలో మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలని, రాష్ట్ర అభివృద్ధి, యువత సంక్షేమం, రైతుల పురోగతి, మహిళా సాధికారత కోసం మరింత సమర్ధవంతంగా సేవలందించాలని స్వామివారిని మనస్ఫూర్తిగా ప్రార్థించారు.ఈ సందర్భంగా స్వామి వారికి తమలపాకులతో విశేష ఆకు పూజ నిర్వహించి, కొణిదల పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే భక్తిశ్రద్ధలతో 101 టెంకాయలను కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆయనకు మరింత శక్తి, విజయాలు కలగాలని కోరుకున్నారు.ఈ పూజా కార్యక్రమాన్ని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ వికృతి శ్రీనివాస్ బాబు (కొరియర్ శ్రీను) ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్య క్రమంలో పెడన నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆండ్రాయిడ్ ఫోన్లు పంపిణీ

**పెడన నియోజకవర్గంలో మండలాల గ్రామ సమాఖ్య సహాయకులుకు ఆండ్రాయిడ్ ఫోన్లు పంపిణీ చేసిన కాగిత కృష్ణ ప్రసాద్**

ప్రజాభూమి పెడన





పెడన తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో గూడూరు, పెడన, బంటుమిల్లి, కృత్తివెన్ను, మండలాల గ్రామ సమాఖ్య సహాయకులు (VOAలు)కు 175 ఉచిత 5G ఆండ్రాయిడ్ ఫోన్లు పంపిణి చేసిన పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ గ్రామీణ మహిళల సాధికారత కోసం తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన "వెలుగు" కార్యక్రమం ఎంతో శక్తివంతమైన వేదికగా నిలిచింది.

ఈ కార్యక్రమం ద్వారా లక్షలాది మహిళలు ఆర్థికంగా, సా మాజికంగా ముందుకు సాగుతున్నారు.ఈ ఫోన్లు వారి పనిని మరింత సమర్ధవంతంగా చేయ డంలో ఉపయోగపడతాయని నమ్ముతున్నాను. గ్రామా భివృద్ధి – మహిళా సాధికారత మా ముఖ్య లక్ష్యం అన్నారు.

## త్వరలో 750 నూతన ఆర్టీసీ బస్సులు

**ప్రభుత్వ విద్యార్థినులకు 'మలబార్' అండ అభినందనీయం**
**ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా


రాష్ట్రవ్యాప్తంగా ప్రజా రవాణాను మరింత బలోపేతం చేసే దిశగా త్వరలోనే 750 నూతన ఆర్టీసీ బస్సులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు వెల్లడించారు. ఈ నిర్ణయం వల్ల ముఖ్యంగా కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు.మంగళవారం మచిలీపట్నంలోని స్థానిక లేడీ యాంప్తిల్ ప్రభుత్వ మహిళా కళాశాలలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కాలర్‌షిప్‌ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 59 మంది విద్యార్థినుల ఖాతాల్లో రూ. 5 లక్షల నగదును జమ చేశారు.ఈ సందర్భంగా కొనకళ్ల మాట్లా డుతూ వ్యాపార సంస్థలు తమ లాభాల్లో కొంత భాగాన్ని సమాజ సేవకు కేటాయించడం శుభపరిణామం. పేద విద్యార్థుల చదువు కోసం మలబార్ గోల్డ్ అందిస్తున్న ఆర్థిక ప్రోత్సాహం ఎంతోమందికి భవిష్యత్తుపై భరోసా ఇస్తోంది.ప్రతిభ ఉన్న విద్యార్థులు ఇలాంటి అవకాశాలను ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.పదేళ్లుగా మలబార్ సేవా ప్రస్థానం:కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ.. గత 10 ఏళ్లుగా మలబార్ సంస్థ తన సేవా పరిధిని పెంచుకుంటూ వస్తోందని, మొదట్లో రూ. 2 వేలతో ప్రారంభించి నేడు ఒక్కో విద్యార్థికి రూ. 10 వేల వరకు అందిస్తుండటం హర్షణీయమని అన్నారు. ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో 982 మార్కులతో రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించిన విద్యార్థిని ఆకాంక్షను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రతిభకు పేదరికం అడ్డుకాదని నిరూపించిన విద్యార్థులకు మలబార్ వంటి సంస్థల సహకారం గొప్ప వరమని కొనియాడారు.ఘనంగా జరిగిన కార్యక్రమం. ప్రిన్సిపాల్ పి. లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మలబార్ మచిలీపట్నం స్టోర్ హెడ్ ఎండీ నాశ్విక్, మేనేజర్ గంగారాం, మార్కెటింగ్ మేనేజర్ ఖాసీం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హారనాథ్ బాబు, కళాశాల విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డీ చిరంజీవి సేవలు స్ఫూర్తిదాయకం

**డొక్కా సీతమ్మ చలివేంద్రంతో దాహార్తి నివారణ**
**జనసేన ఇంచార్జ్, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ ప్రశంసలు**

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

నగరంలోని బాటసారుల దాహార్తిని తీర్చేందుకు జనసేన నాయకుడు వడ్డీ చిరంజీవి కుమార్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని జనసేన పార్టీ ఇంచార్జ్, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ కొనియాడారు. స్థానిక బైపాస్ రోడ్డులోని వాసవి భవన్ వద్ద 49వ డివిజన్ జనసేన ఇంచార్జ్ వడ్డీ చిరంజీవి కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'డొక్కా సీతమ్మ చలివేంద్రాన్ని' ఆయన ప్రారంభించారు.ఆరేళ్లుగా నిర్విఘ్నంగా ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ.. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గత ఆరు సంవత్సరాలుగా చిరంజీవి ఇక్కడ చలివేంద్రాన్ని నిర్వహిస్తూ



ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయమన్నారు. నిరంతరం ప్రజల కోసం తపించే ఇలాంటి కార్యకర్తలే పార్టీకి బలమని పేర్కొన్నారు.మూగజీవాలను రక్షించుకుందాం:ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో కేవలం మనుషులకే కాకుండా, పశుపక్షాదుల కోసం కూడా స్వచ్ఛంద సంస్థలు, మానవతావాదులు నీటిని అందుబాటులో ఉంచాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రకృతిని, మూగజీవాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తుచేశారు.ఈ కార్య క్రమంలో జనసేన నగర అధ్యక్షుడు గడ్డం రాజు, మండల అధ్యక్షుడు గళ్ళ తిమోతి, ముంజులూరి దీక్షిత్ రాజు, స్వామి, వడ్డీ నాగబాబు, బోయిన నాగరాజు, వెంపటి శివ, సాయి తో పాటు పలువురు డివిజన్ ఇంచార్జ్ లు, జనసైనికులు మరియు వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని అవిముక్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఏలూరు జనసేన పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అవిముక్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెడ్డి అప్పల నాయుడు, సరిది రాజేష్ ఆధ్వర్యంలో అర్చనలు, అభిషేకాలు నిర్వహించి ఆయన ఆరోగ్యం కోసం ప్రార్థించారు.పవన్ కళ్యాణ్ అస్వస్థతకు గురయ్యారన్న వార్తతో అభిమానులు ఆందోళన చెందారని, ప్రజల ఆశీస్సులతో శస్త్ర చికిత్స విజయవంతమైందని తెలిపారు. వైద్యుల సూచన మేరకు కొద్ది రోజుల విశ్రాంతి తీసుకుంటున్న ఆయన త్వరలోనే పూర్తిగా కోలుకుని ప్రజా సేవలోకి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## "స్మరణోత్సవం 2026" బ్రోచర్ ఆవిష్కరణ



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ ఫ్లాష్ సంస్థ ఆధ్వర్యంలో ఆగస్టు 2న, ఆదివారం నిర్వహించనున్న "స్మరణోత్సవం 2026" కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజానికి సేవ చేసిన మహనీయుల స్మృతులను సజీవంగా ఉంచేలా ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. యువతలో సేవా భావాన్ని పెంపొందించడంలో కూడా ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య, జిల్లా బీసీ నాయకులు డా. ఘంటా ప్రసాద్ రావు, ఫ్లాష్ సంస్థ ప్రతినిధి శ్రీనివాస్ పాల్గొన్నారు. వారు ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.స్మరణోత్సవం 2026 కార్యక్రమం ద్వారా సమాజంలో స్ఫూర్తిదాయక సందేశాలు పంచాలని, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## బాటసారుల దాహార్తిని తీర్చటం అభినందనీయం

-సీఐ రాజనీకుమార్



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పాలకొల్లు బస్ స్టాండ్ ఎదురుగా ఉభయ గోదావరి జిల్లాల గోవింద మాల కళ్యాణోత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో వేసవికాలంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని మంగళవారం పాలకొల్లు టౌన్ పోలీస్ స్టేషన్ సి ఐ రజని కుమార్ ప్రారంభించి, బాటసారులకు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల గోవిందమాల కళ్యాణోత్సవ కమిటీ వారు గత 33 సం.ల నుండి వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం, సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు జరపడమే కాకుండా గత 4 సం.ల నుండి పాలకొల్లు బస్ స్టాండ్ వద్ద, రైల్వే స్టేషన్ లోనూ అలాగే బట్టల వ్యాపారం జరిగే దేవుని హాలు నందు వేసవి కాలంలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి బాటసారుల దాహార్తిని తీరుస్తున్నందుకు గోవింద మాల కమిటీ వారిని అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సత్యం గురుస్వామి, యాదంరెడ్డి సుమంత్, బీరక ప్రసాద్, కర్నేని గౌరినాయుడు, మహమ్మద్ జానీ, గాదె వెంకన్న, కొట్టు రఘు, కొర్రగింజల రవిశంకర్, సుబ్బారావు, చెరుకూరి శ్రీనివాస్, వాకా శ్రీను, ఉయ్యూరు చిరంజీవి, కే కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న బాలుడికి సీఎంఆర్ఎఫ్ సహాయం



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

రూరల్ మండలం చాటపర్రు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న గండికోట రీషి అనే బాలుడికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందింది.దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.30 వేల రూపాయల చెక్కును మంజూరు చేయించారు.మంగళవారం ఉదయం చాటపర్రు గ్రామానికి స్వయంగా వెళ్లిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, బాలుడి తల్లి గండికోట భవానికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బాలుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.అవసరమైతే మరింత సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన భరోసా ఇచ్చారు.ఈ సహాయం తమకు ఎంతో ఉపశమనం కలిగించిందని బాలుడి కుటుంబ సభ్యులు తెలిపారు.ఆపద సమయంలో తమకు అండగా నిలిచి సహాయం అందించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.స్థానిక ప్రజలు కూడా ఎమ్మెల్యే చర్యలను అభినందిస్తూ, ఇలాంటి సహాయాలు మరింత మందికి అందాలని ఆకాంక్షించారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని పాలకొల్లులో పూజలు



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇటీవల అనారోగ్యానికి గురై శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో పాలకొల్లు పట్టణ జనసేన పార్టీ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు పవన్ కళ్యాణ్ ఆరోగ్యం వెంటనే కుదుటపడాలని అతి త్వరగా కోలుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిపాలనలోనూ, ప్రజాక్షేత్రంలోనూ పాల్గొనాలని కోరుకుంటూ పాలకొల్లు పట్టణంలో శ్రీ దేశాలమ్మ అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించి 108 కొబ్బరికాయలు జనసేన నాయకులు మొక్కు చెల్లించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు బోనం చినబాబు, తులా రామలింగేశ్వర రావు మాట్లాడుతూ శ్రీ పవన్ కళ్యాణ్ అనారోగ్యానికి గురవడం మమ్మల్ని ఎంతో కలచివేసిందని నిత్యం ప్రజల గురించి ఆలోచించే నాయకుడికి ఈ పరిస్థితి రావడం చాలా బాధాకరమని శస్త్ర చికిత్స చేయించుకుని వైద్యులు సూచనతో పది రోజులు విశ్రాంతి తీసుకుని తర్వాత నెమ్మదిగా ప్రజాక్షేత్రంలో పాల్గొంటారని ఆయన నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ దేశాలమ్మ అమ్మవారిని ప్రార్థించడం జరిగిం దని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు శిడగం సురేంద్ర, నాయకులు ఉన్నమట్ల ప్రేమ్ కుమార్, జిత్తుక రియా తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొమ్ముల దినేష్, బోద్దాని శిరీష్, విన్నకోట గోపి,మైగాపుల పద్మజ,బిట్టా లక్ష్మీనారాయణ, ఆచంట రామకృష్ణ, రాపాక నరేంద్ర, మానేపల్లి శ్రీధర్, పద్మారావు,సాయి,చందు, బాబి పాల్గొన్నారు.




## మే నెలలో 9 రోజులు బ్యాంకులకు సెలవు.

**ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు.**

బ్యాంకు పనుల వెళ్లేవారు సెలవుల జాబితాను గమనించడం ముఖ్యం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన క్యాలెండర్ ప్రకారం, మే 2026లో వారాంతపు సెలవులు, పండుగలు కలుపుకుని మొత్తం 9 రోజులు బ్యాంకులు పనిచేయవు. మే 1న మే డే, మే 27న బక్రీద్ సందర్భంగా సెలవులు ఉన్నాయి. వీటితో పాటు 5 ఆదివారాలు, 2 శనివారాలు బ్యాంకులకు సెలవు దినాలు. ఖాతాదారులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు నెట్ బ్యాంకింగ్, (యూపీఐ) సేవలు అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు.

## పలువురిని సత్కరించిన యునైటెడ్ కాపు ఇంటర్నేషనల్ సర్వీస్ క్లబ్ ప్రతినిధులు

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

ఎం కన్వెన్షన్ ఉల్లంపర్రు ఆవరణలో యునైటెడ్ కాపు ఇంటర్నేషనల్ సర్వీస్ క్లబ్ సర్వసభ్య సమావేశం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్లబ్ గవర్నర్ పెనుమక రామ్మోహన్ రావు విచ్చేశారు. క్లబ్ చేసిన మరియు చేయబోయే సేవా కార్యక్రమాలు గురించి చర్చించడం జరిగింది. క్లబ్ సభ్యులైన డాక్టర్ సంజయ్ కి రోటరీ డిస్ట్రిక్ట్ 2028-29 సంవత్సరానికి గవర్నర్గా ఎన్నిక అయినందుకు, కటారి నాగేంద్ర కుమార్ కోకోనట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గాను చాంబర్ ఆఫ్ కామర్స్ పాలకొల్లు కు కార్యదర్శిగా , కొమ్ముల మురళీకృష్ణ చాంబర్ ఆఫ్ కామర్స్ పాలకొల్లు కు సహాయ కార్యదర్శిగాను దేవరపు పద్మాజీ రావుకి డిప్యూటీ ఎండిఓ గా ప్రమోషన్ వచ్చినందుకు గాను పై నలుగురికి సన్మానం చేయడం జరిగింది. ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల నందు వేరుకొండ దాత్రిశ్రీ మరియు సలాది పూజా కృష్ణవేణి కి టౌన్ ఫస్ట్ వచ్చిన సందర్భంగా చిరు సత్కారం చేయడం జరిగింది. మరియు అడవిపాలెం గ్రామానికి చెందిన మేళం చరణ్ అనే అబ్బాయికి అనారోగ్య కారణంగా ఇబ్బంది పడుతున్నందువల్ల వైద్య ఖర్చుల నిమిత్తం మన క్లబ్ సభ్యులు సమకూర్చిన రూ.25000/ గవర్నర్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం క్లబ్ అధ్యక్షులు కానూరి ప్రభాకరరావు అధ్యక్షతన జరిగింది.



క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ముచ్చర్ల సంజయ్, సెక్రెటరీ గుండుమోగుల వీరాస్వామి ట్రెజరర్ కొండ్రెడ్డి సూరిబాబు ట్రైనర్ మద్దాల వాసు, కొమ్ముల మురళీకృష్ణ, మద్దాల రాంప్రసాద్, ఫౌండర్ పోకల రాము సభ్యులు కటారి నాగేంద్ర, శి రిగినీడి నాగార్జున, యర్రంశెట్టి వెంకటరత్నం గంధం ఏసు పాదం, సత్తినీడి రాజా, కర్రి నరసింహారావు, కంచు స్తంభం సుబ్రహ్మణ్యం శిరిగినీడి రాము, యలక రామకృష్ణ, సంగినిడి రంగారావు, కాపిశెట్టి సోంబాబు, భీమనాదం సత్యనారాయణ, వేణు మండెల, ఖాగరాజు, హాజరయ్యారు.

## వైయస్సార్ కాలనీ వద్ద డంపింగ్ యార్డ్ తొలగించాలి

### ఐద్వ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

వైఎస్సార్ కాలనీ వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ తొలగించి ప్రజలు ప్రాణాలు కాపాడేందుకు ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని డి వై ఎఫ్ ఐ, ఐద్వా ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. సీఐటీయూ జిల్లా కార్యాలయం అల్లూరు సత్యనారాయణ భవనంలో డి వై ఎఫ్ ఐ నగర కార్యదర్శి పి శివ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ శ్యామల రాణి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాలనీ మహిళలు డంపింగ్ యార్డ్ కారణంగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు మహిళలకు డంపింగ్ యార్డ్ నుండి వస్తున్న చెత్త కారణంగా దుర్వాసన కళ్ళ మంటలతో రాత్రులు నిద్ర కూడా పట్టని పరిస్థితి ఏర్పడిందన్నారు. సామాజిక కార్యకర్త న్యాయవాది స్వర్ణలత మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును డంపింగ్ యార్డ్ కాలుష్యం కారణంగా ప్రభుత్వం కాలరాస్తుందని విమర్శించారు డంపింగ్ యార్డ్ కి వ్యతిరేకంగా గళం వినిపిస్తున్న వారిని బెదిరించే ప్రయత్నం పాలక పార్టీ చేస్తుందని అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లెనిన్ పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు కాకి నాని మాట్లాడుతూ పొనంగి వైయస్సార్ కాలనీలో ఉన్న చిన్నారులు బాల్యం నుండే కాలుష్యం బారిన పడుతున్నారని ఇది ముమ్మాటికీ బాలల హక్కుల మానవ హక్కుల ఉల్లంఘన గా చూడాల్సిన అవసరం ఉందన్నారు.ఇది కేవలం రెండు కాలనీ సమస్య కాదని ఏలూరు నగరంపై ఈ పొగ కాలుష్యం ప్రభావం తీవ్రంగా ఉంటుందని పేర్కొన్నారు సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పంపన రవికుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు తెలుగుదేశం ఇచ్చిన హామీ మేరకు డంపింగ్ యార్డ్ ను మరో ప్రాంతానికి తక్షణం తరలించాలని డిమాండ్ చేశారు అప్పటివరకు డంపింగ్ యార్డ్ నుండి పొగ రాకుండా చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు అధికారులు దేనని స్పష్టం చేశారు. వైయస్సార్ కాలనీలో మొత్తం ప్రజానీకానికి వైద్య పరీక్షలు నిర్వహిస్తే అత్యధికంగా శ్వాస కోస సమస్య తో ప్రజలు ఏ విధంగా ఇబ్బంది పడుతున్నారు అనేది తెలుస్తుందన్నారు.సిఐటియు ఏలూరు నగర కార్యదర్శి మంచెర్ల ఇస్సాక్ మాట్లాడుతూ పేదల ఉండే కాలనీలపై తీవ్రమైన వివక్ష నిలువెత్తు నిర్లక్ష్యం లో భాగంగానే డంపింగ్ యార్డ్ ను పేదల నివాస ప్రాంతాల్లో కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు అధికార పార్టీ నాయకులు డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా ఉద్యమించే వారిని బెదిరించడం కాదని చేతనైతే డంపింగ్ యార్డ్ ను తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు.ఈ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు వై నాగేంద్ర బి మనోజ్ కుమార్ అప్పాయమ్మ అనిల్ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ ఫోన్లతో ప్రభుత్వ పథకాల అమలుకు వేగం


### కొత్తపేటలో వెలుగు వీఏఓలకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఫోన్ల పంపిణీ.



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

గ్రామీణ స్థాయిలో ప్రభుత్వ పథకాల అమలును మరింత వేగవంతంగా, పారదర్శకంగా చేయడానికి స్మార్ట్‌ఫోన్లు కీలక పాత్ర పోషిస్తాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. కొత్తపేటలోని సీవీఏపీ (కానిస్టిట్యుయన్సీ విజనరీ యాక్షన్ ప్లాన్) కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆత్రేయపురం మండలానికి చెందిన వెలుగు విఓఏలుగా విధులు నిర్వహిస్తున్న 34 మందికి స్మార్ట్ ఫోన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధునిక సాంకేతికతను గ్రామీణ పరిపాలనలోకి తీసుకురావడం ద్వారా ప్రభుత్వ పథకాల అమలు మరింత సమర్థవంతంగా జరుగుతుందని తెలిపారు. స్మార్ట్‌ఫోన్ల ద్వారా డేటా సేకరణ, లబ్ధిదారుల గుర్తింపు, సేవల పర్యవేక్షణ వేగంగా జరిగి, ప్రజలకు త్వరితగతిన ప్రయోజనాలు అందుతాయని అన్నారు. అదేవిధంగా, ఈ నిర్ణయం వెలుగు విఓఏల పనిభారాన్ని తగ్గించి, వారికి సాంకేతిక బలాన్ని అందించే కీలకమైన అడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. పంపిణీ చేసిన స్మార్ట్ ఫోన్లతో పాటు స్క్రీన్ గార్డ్, ఛార్జర్, ఫోన్ కవర్, పౌచ్ వంటి ఉపకరణాలను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌డీవో రాజేశ్వరరావు, వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ముళ్ళపూడి భాస్కరరావు, కుసంపూడి రామకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను బడుగు,బలహీన వర్గాలకు అమలు చేయుటలో అధికారులు దృష్టిపెట్టాలి.




**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు, మంగళవారం ఉమ్మడి జిల్లాలోని వివిధ శాఖలు అధికారులతో సామాజిక న్యాయము-సాధికారిక అంశంపై సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని, ఈ సంక్షేమ పథకాలు సమాజంలోని అట్టడుగు ప్రజలు అభివృద్ధి కోసం ఇవి తోడ్పడతాయని, వీటిని అమలుపరచడంలో అధికారులు అలసత్వం వహించకుండా పేద బడుగు ప్రజలకు అందించాలని అన్నారు. ఈ పథకాలను పొందటంలో అవసరమయ్యే న్యాయ సహాయాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉచితంగా అందిస్తుందని తెలియజేశారు. ఈ సంక్షేమ పథకాలను అమలు పరచటంలో అధికారుల లోపాలుపై న్యాయ సేవాధికార సంస్థలకు ఫిర్యాదులు వస్తున్నాయని కావున అధికారులు తక్షణం స్పందించి అర్హులైన వారికి పథకాలు అందించడంలో కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి డా.సి.హెచ్. సూర్యచక్రవేణి, జిల్లా ఐసిడిఎస్ పిడి పి.శారద, పశ్చిమగోదావరి జిల్లా డిఆర్డిఏ పిడి యం.యస్.యస్. వేణు గోపాల్, ఇతర ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

"బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి" అనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన "బడి పిలుస్తుంది" కార్యక్రమంలో భాగంగా రావులపాలెం మండలం వేదిరేశ్వరం జడ్‌పీహెచ్ఎస్ పాఠశాల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. పాఠశాల ఆవాస ప్రాంతంలోని పల్లపుకాలనీలో 5 సంవత్సరాలు పూర్తిచేసుకున్న చిన్నారులు, 5వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రభుత్వ పాంశాలలో చేర్పించేందుకు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా "పిల్లల భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు



- ప్రభుత్వ పాఠశాలలే మన భవిష్యత్తుకు బాట" అనే నినాదాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు (జిహెచ్ఎమ్) వి. మురళీకృష్ణ, పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసి) చైర్మన్ ఎం. సుబ్బాయమ్మ, మండల విద్యా అధికారి (ఎంఈఓ) బి. శ్రీనివాసరాజు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు ఎస్. రామప్రసాద్, సర్వరాయుడు, పీడీ ప్రసాద్, సీఆర్ఎంఎటి మారే శ్రీనివాస్ తదితరులు చురుకుగా పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి పాల్గొని, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, సదుపాయాలను తల్లిదండ్రులకు వివరించారు. అలాగే వైవీఎస్ఎన్ బాలాజీ కార్యక్రమానికి హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి పిల్లవాడు విద్యను అభ్యసించటం అత్యంత ముఖ్యమని, ప్రభుత్వ పాఠశాలలు అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

### ఎమ్మెల్యే బడేటి చంటి

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

ప్రజాహితమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. మంగళవారం ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలను కలుసుకుని వారి సమస్యలను స్వీకరించి, తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, ఇప్పటికే కొన్ని సమస్యలు పరిష్కరించామని, భవిష్యత్తులో మరిన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపుతామని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# అమలాపురంలో అత్యాధునిక 'ఎండోక్రైన్' వైద్య విప్లవం

- షుగర్, థైరాయిడ్ , అధిక బరువు, లైంగిక సమస్యలకు శాశ్వత పరిష్కారం..
- అత్యాధునిక సదుపాయాలతో అందుబాటులోకి వచ్చిన శంభుకారి ఎండోక్రైన్ హాస్పిటల్స్..
- నిపుణులైన ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ ఎస్. ప్రవీణ్ రావు ఆధ్వర్యంలో విశేష సేవలు






ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

మారుతున్న జీవనశైలి ఆహారపు అలవాట్లు మరియు పని ఒత్తిడి కారణంగా నేడు ప్రతి ఇంట్లోనూ హార్మోన్ సంబంధిత సమస్యలు పీడిస్తున్నాయి. ముఖ్యంగా డయాబెటిస్, థైరాయిడ్ వంటి వ్యాధులు చిన్న వయస్సులోనే చుట్టుముడుతున్నాయి. ఈ నేపథ్యంలో, కోనసీమ ప్రాంత ప్రజలకు మెరుగైన మరియు నాణ్యమైన ఎండోక్రైన్ వైద్యం అందించే లక్ష్యంతో అమలాపురం నడిబొడ్డున ఎండోక్రైన్ శంభుకారి హాస్పిటల్స్ పూర్తి స్థాయి సూపర్ స్పెషాలిటీ సేవలను అందుబాటులోకి తెచ్చింది. ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ ఎస్. ప్రవీణ్ రావు (ఎండి ,డిఎం) ఈ ఆసుపత్రి ద్వారా రోగులకు అండగా నిలుస్తున్నారు. కేవలం వ్యాధి లక్షణాలకు చికిత్స అందించడమే కాకుండా, శరీరంలోని హార్మోన్ల అసమతుల్యతకు గల కారణాలను విశ్లేషించి, శాశ్వత నివారణా చర్యలు చేపడుతు న్నారు. షుగర్ ఒక్కసారి వస్తే శాశ్వతంగా ఉండి పోతుందనే అపోహను తొలగిస్తూ సరైన పర్యవేక్షణతో దానిని ఎలా అదుపులో ఉంచు కోవడంతో పాటు దాన్ని పూర్తిగా నిర్మూలించి తర్వాత ఎటువంటి మాత్రలు వాడకుండా చేయడమే హాస్పటల్ లక్ష్యం అని ఇక్కడ వివరిస్తున్నారు. డయాబెటిస్ కేర్ (షుగర్ వ్యాధి) టైప్-1, టైప్-2 షుగర్ తో పాటు గర్భిణీ స్త్రీలలో వచ్చే షుగర్ వ్యాధికి ప్రత్యేక చికిత్స అందుబాటులో ఉంది. ముఖ్యంగా 'కోవిడ్' తర్వాత తలెత్తిన షుగర్ సమస్యలను ఇక్కడ సమర్థవంతంగా నియంత్రిస్తున్నారు. అత్యాధునిక టెక్నాలజీ ద్వారా సూదులతో గుచ్చకుండా రోజుకి 96 సార్లు షుగర్ మానిటరింగ్ పరికరం ద్వారా సెల్ ఫోన్ లోనే షుగర్ చూసు కోవచ్చు అని తెలిపారు. హైపో, హైపర్ థైరాయిడ్ సమస్యలతో పాటు థైరాయిడ్ వాపులు మరియు క్యాన్సర్ వంటి క్లిష్టమైన సమస్యలకు అత్యాధునిక పరీక్షలు నిర్వహించి ఇక్కడ చికిత్స అందిస్తున్నారు. ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా, మందులు మరియు ఆహార నియమాల ద్వారా శాస్త్రీయ పద్ధతుల్లో బరువు తగ్గించే కార్యక్రమాలు ఇక్కడ ప్రత్యేక ఆకర్షణ. స్త్రీల హార్మోన్ సమస్యలైన పీసీఓడి , నెలసరి సమస్యలు, సంతాన లేమి, ముఖంపై అవాంఛిత రోమాలు, ఎముకల సాంద్రత తగ్గిపోవడం వంటి సమస్యలకు ఇక్కడ పరిష్కారం లభిస్తుంది. పురుషుల లైంగిక సమస్యలు అంగస్తంభన లోపాలు, కోరికలు లేకపోవడం,శీఘ్రస్ఖలనం వంటి సమస్యలకు అత్యంత గోప్యతతో కూడిన కౌన్సెలింగ్ మరియు చికిత్స అందించబడుతుంది. పిల్లల ఎదుగుదలలోపం, వయస్సుకి తగ్గ ఎత్తు పెరగకపోవడం నెలకు సుమారు 30 నుండి నలభై వేలు విలువ గల గ్రోత్ హార్మోన్ ఇంజక్షన్ ఉచితంగా అంద జేయడం జరుగుతుంద న్నారు.లేదా అసాధారణ ఎదుగుదల వంటి హార్మోన్ లోపాలను గుర్తించి చికిత్స చేస్తారు. రోగుల సౌకర్యార్థం అమలాపురం కొంకాపల్లిలోని ఎత్తు రోడ్ వద్ద ఉన్న ప్రమోద్ డయాగ్నోస్టిక్స్ లో కూడా మరో శంభుకారి హాస్పిటల్స్ రెండవ బ్రాంచ్ సేవలు అందిస్తోంది. దీనివల్ల అన్ని రకాల రక్త పరీక్షలు, హార్మోన్ స్కానింగ్ , మందులు,వంటి సదుపాయాలు ఒకే చోట లభించనున్నాయి. గ్రామీణ ప్రాంతాల ప్రజలు హార్మోన్ సమస్యల పట్ల అవగాహన పెంచు కోవాలని, ప్రారంభ దశలోనే గుర్తిస్తే ఎటువంటి జటిలమైన వ్యాధినైనా జయించ వచ్చని డాక్టర్ ప్రవీణ్ రావు తెలిపారు. నాణ్యమైన వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, అమలాపురం లోనే అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. ముందస్తు అపాయింట్‌మెంట్ మరియు ఇతర వివరాల కొరకు 7396494747, 9908300531, 09482276765. ఫోన్ నంబర్లద్వారా సంప్రదించ వచ్చని, లేక గాంధీనగర్ మెయిన్ రోడ్, హెచ్‌డిబి ఫైనాన్స్ ఎదురుగా, అమలాపురం నేరుగా సంప్రదించాలని ఆసుపత్రి యాజమాన్యం తెలిపారు

## సుమశ్రీ కి అక్షర కవిమిత్ర పురస్కారంతో ఘన సన్మానం



ప్రజాభుమి ప్రతినిధి-ఏటపాక

మండల పరిధిలోని గన్నవరం గ్రామానికి చెందిన యువ కవియిత్రి ఏసుపాక సుమశ్రీ సాహిత్య అక్షర ప్రతిభకు గుర్తింపుగా, కళావేదిక సవ్యసాచి గ్రూప్స్ ఆఫ్ ఇండియా చైతన్య సారస్వత పరిషత్ అభ్యుదయ సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వారు సాహితీ వైభోత్సవాలు 166 వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం సందర్భంగా శ్రీ కళా వేదిక సీఈవో కళారత్న డా.కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, జాతీయ ప్రధాన కార్యదర్శి పార్థసారథి, డా. కావూరి శ్రీనివాస శర్మ , అనుపమ ప్రియదర్శిని ఇతర ప్రముఖుల చేతుల మీదుగా అక్షర కవి మిత్ర పురస్కారంతో సత్కరించారు.

## అగ్నిబాధిత కుటుంబానికి యనమల దివ్య పరామర్శ



ప్రజాభుమి ప్రతినిధి-తుని

అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని ప్రభుత్వ విప్ యనమల దివ్య హామీ ఇచ్చారు. తుని మండలం ఎర్రకోనేరు గ్రామంలో నిన్న జరిగిన ప్రమాదంలో ఇసరపు రాజు, సత్యవతిలకు చెందిన తాటాకు ఇల్లు దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దివ్య బుధవారం సంఘటనా స్థలానికి వెళ్లి బాధితులను పరామర్శించారు.బాధిత కుటుంబానికి వ్యక్తిగత ఆర్థిక సాయం అందించడంతో పాటు, ప్రభుత్వ పరంగా నిత్యావసరాలను పంపిణీ చేశారు. బాధితులకు ప్రభుత్వం నుంచి పూర్తి సహాయం అందేలా చూస్తామని ఈ సందర్భంగా ఆమె భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి, తహశీల్దార్ జి.ప్రసాదరావు, రూరల్ ఎస్ఐ కృష్ణమాచార్యులు, కొల్లు వెంకటేష్, పప్పు వీరబాబు, కొల్లు కుమార్, పప్పు బాబ్జి, పప్పు సత్యనారాయణ, పప్పు నవీన్, కలగా శ్రీను, బంధం బుజ్జి, కాతా గోవిందు, గజ్జి రాంబాబు, పేరూరు కృష్ణ, గొల్ల వీరబాబు, గెట్టం శివ, చామంతి సత్తిబాబు, కొల్లు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యానికి గుర్తింపు: తుని రాజా హైస్కూల్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ సర్టిఫికేట్ల పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి-తుని



విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కేవలం పుస్తక జ్ఞానం మాత్రమే సరిపోదని, వృత్తిపరమైన నైపుణ్యాలు మరియు ఆచరణాత్మక అనుభవం ఎంతో అవసరమని తుని రాజా హైస్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మి కుమారి అన్నారు. సర్వ శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థుల కోసం నిర్వహించిన ప్రత్యేక ఇంటర్న్‌షిప్ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, అప్పుడే కెరీర్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆకాంక్షించారు. ఈ ఇంటర్న్‌షిప్‌లో భాగంగా నేర్చుకున్న అంశాలు విద్యార్థులకు భవిష్యత్తులో ఒక బలమైన పునాదిగా నిలుస్తాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

ఈ శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన ఐటీ మరియు ఐటీఈఎస్ విభాగాలకు చెందిన 41 మంది విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం మరియు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికేట్లను అందజేశారు. సర్టిఫికేట్లతో పాటు విద్యార్థులకు ప్రోత్సాహకంగా టీ-షర్టులు మరియు వృత్తి నైపుణ్యానికి ఉపయోగపడే టూల్ కిట్లను కూడా పంపిణీ చేశారు. 2025-26 విద్యా సంవత్సరానికి గానూ విద్యార్థులకు ఈ ఇంటర్న్‌షిప్ ఎంతో ఉపయోగకరంగా ఉందని ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల ప్రతిభను అభినందించారు.

## ఆత్రేయపురంలో మహిళలు-పిల్లల భద్రతపై అవగాహన సదస్సు

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



మహిళలు, పిల్లల భద్రతపై అవగాహన కల్పించేందుకు ఆత్రేయపురం పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం ఆత్రేయపురం గ్రామంలోని మహర్షి స్కూల్‌లో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం ఎస్ఐ ఎస్. రాము పాల్గొని మహిళలు, పిల్లల భద్రతకు సంబంధించిన కీలక అంశాలపై వివరణాత్మకంగా మాట్లాడారు. ముఖ్యంగా పోస్కో చట్టం, సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న మోసాల గురించి అవగాహన కల్పించారు. పిల్లలపై జరిగే నేరాలను అరికట్టేందుకు పోస్కో చట్టం ఎలా సహాయపడుతుందో వివరించిన ఎస్ఐ రాము, తల్లిదండ్రులు ప్రస్తుత పరిస్థితుల్లో తమ పిల్లలను ఎలా సంరక్షించాలి, మంచి మార్గంలో ఎలా నడిపించాలి అనే విషయాలపై సూచనలు చేశారు. అలాగే సోషల్ మీడియాలో జరిగే స్కామ్‌ల నుంచి ఎలా జాగ్రత్త పడాలి, అనుమానాస్పద లింకులు, కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ అవగాహన సదస్సులో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది, భారీ సంఖ్యలో మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా మహిళలు, తల్లిదండ్రుల్లో భద్రతపై చైతన్యం పెరిగింది.

## జనగణనలో భాగస్వాములు కావాలి

### ప్రభుత్వ విప్ యనమల దివ్య పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి-తుని



దేశాభివృద్ధికి కీలకమైన జనగణన ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పాల్గొని, స్వీయ నమోదు చేసుకోవాలని ప్రభుత్వ విప్ యనమల దివ్య పిలుపునిచ్చారు. మంగళవారం తేటగుంటలోని క్యాంప్ కార్యాలయంలో తహశీల్దార్ జి. ప్రసాదరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె స్వయంగా పాల్గొని తన వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం రూపొందించే సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి ప్రణాళికలు ప్రతి గడపకూ చేరాలంటే ఖచ్చితమైన గణాంకాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. తుని నియోజకవర్గంలోని ప్రతి పౌరుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.జనగణన అనేది కేవలం అంకెల సేకరణ మాత్రమే కాదని, ఇది మన భవిష్యత్తు ప్రణాళికలకు పునాది అని ఆమె స్పష్టం చేశారు. ఇంటి వద్దకు వచ్చే అధికారులకు లేదా ఆన్‌లైన్ ద్వారా స్వీయ నమోదు చేసుకునేటప్పుడు ప్రజలు ఖచ్చితమైన మరియు వాస్తవ సమాచారాన్ని అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి కుటుంబం తమ వివరాలను నమోదు చేయడం ద్వారా ప్రభుత్వ ఫలాలు అర్హులకు అందేలా చూడవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్‌తో పాటు పలువురు రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మోడరన్ జూనియర్ కాలేజ్ టాపర్స్‌ని అభినందించిన కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం



ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లా పరిధిలో రికార్డు స్థాయి మార్కులు సాధించి ప్రతిభ చాటిన రామచంద్రపురం మోడరన్ జూనియర్ కాలేజీ విద్యార్థులను జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ మంగళవారం అమలాపురం కలెక్టరేట్ నందు అభినందించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో 990 మార్కులు సాధించిన పి.వి.వి.ఎస్.ఎస్.ఎస్. సంజన,, సీనియర్ ఇంటర్ బైపీసీ లో 987 మార్కులు సాధించినకె.గీతాశ్రీ,, ఎ.ఎస్.ఎస్. ఆర్ ప్రసన్న, అలాగే జూనియర్ ఇంటర్ ఎంపీసీలో 466 మార్కులు సాధించిన ఎస్. దిలీప్ శ్రీ వీరవెంకట్ ని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అత్యుత్తమ బోధన అందజేస్తున్న మోడరన్ విద్యాసంస్థల అధినేత జి.వి.రావు అభినందనీయులని పేర్కొన్నారు.ప్రత్యేకించి బాలిక విద్యావ్యాప్తికి జి. వి.రావు చేస్తున్నకృషి ఆదర్శనీయమన్నారు. అనంతరం జి. వి.రావు మాటాడుతూ గత 48 విద్యా వసంతాలుగా గ్రామీణ ప్రాంతాలలో మట్టిలో మాణిక్యాల వంటి విద్యార్థులను మోడరన్ విద్యాసంస్థలు తీర్చిదిద్ది వెలుగులోకి తీసుకురావటం సంతోషంగా ఉందన్నారు. ఈ విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాలు తమపై మరింత బాధ్యతను పెంచాయన్నారు.

## అమలాపురంలో నూతన సహజ యోగ ధ్యాన కేంద్రం ప్రారంభం

ప్రజాభుమి ప్రతినిధి-అమలాపురం



డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి పొందిన సహజ యోగ ధ్యానం ఆచరించేందుకు నూతన సహజ యోగ ధ్యాన కేంద్రం ఘనంగా ప్రారంభించబడింది. ఈ కేంద్రం యొక్క గృహ ప్రవేశం కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావర ణంలో జరిగింది. ఈ సందర్భంగా కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించి,ధ్యాన ప్రక్రియపై వివరణాత్మ కంగా అవగాహన కల్పించారు. సహజ యోగ ధ్యాన విధానాన్ని 1970 సంవత్సరంలో పరమ పూజ్య శ్రీ మాతాజీ నిర్మలదేవి ఆవిష్కరించిన విషయం తెలిసిందే. ఈ ధ్యానం సులభతరమైన విధా నంగా ఉండి, ఎటువంటి కఠినమైన ఆచారాలు లేదా దీక్షలు అవసరం లేకుండా ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటుందని నిర్వాహ కులు తెలిపారు. ఈ ధ్యాన ప్రక్రియ ద్వారా వ్యక్తిగతంగా ఆత్మశాంతి, మానసిక ప్రశాంతత కలుగుతాయని, శారీరక ఆరోగ్య సమస్యలు కూడా తగ్గుముఖం పడుతున్నాయని అనుభవజ్ఞులు తమ స్వీయ అనుభూతులను పంచుకున్నారు. రోజువారీ జీవితంలో ఒత్తిడిని తగ్గించుకోవడా నికి, ఆత్మీయ ఆనందాన్ని పొందడానికి సహజ యోగ ధ్యానం ఎంతో ఉపయోగకరమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని సహజ యోగ స్టేట్ కోఆర్డినేటర్ రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించగా, జిల్లా కోఆర్డినేటర్లు పట్టాభి, చక్రపాణి, తాడి నర సింహారావు,రేఖపల్లి సోమేశ్వరరావు, విజయకుమార్ మరియు అమలాపురం కోఆర్డినేటర్ లక్ష్మి పాల్గొన్నారు. నూతనంగా ప్రారంభమైన ఈ ధ్యాన కేంద్రం ద్వారా అమలా పురం మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు ధ్యానం సులభంగా అందుబాటులోకి రావడంతో పాటు, ఆధ్యాత్మిక అభివృద్ధికి ఒక వేదికగా నిలుస్తుం దని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మాదకద్రవ్యాల రవాణాపై ఉక్కుపాదం.

-ఏలూరు రైల్వే స్టేషన్‌లో ఈగల్ ఆధ్వర్యంలో తనిఖీలు.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.



ఈగల్ ఐజిపి ఆకే రవికృష్ణ, ఏలూరు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు ఏలూరు నగరంలోని రైల్వే స్టేషన్ వేదికగా మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఈగల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు.పోలీస్ శాఖ, ఎక్సైజ్ విభాగం, జి.ఆర్.పి ఆర్.పి.ఎఫ్ అధికారులు సమన్వయంతో ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. ఒడిస్సా రాష్ట్రం నుండి వచ్చే రైళ్లపై ప్రత్యేక నిఘా ఉంచిన అధికారులు, అనుమానాస్పద వ్యక్తులను వారి లగేజీలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు, విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.మీ ప్రాంతంలో గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలకు సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్: 1972 కి ఫిర్యాదు చేయవలసిందిగా తెలియజేశారు. ఈ తనిఖీలలో ఎక్సైజ్ సి ఐ ధనరాజు, ఈగల్ ఆర్ఎస్ఐ. ఉదయభాస్కర్, ఎక్సైజ్ ఎస్.ఐ గౌరీ శంకర్ఇతర పోలీస్ సిబ్బంది, రైల్వే భద్రతా దళాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి.

## ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం-రైతులకు అభివృద్ధి దిశ

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు




ప్రకృతి వ్యవసాయ అమలుపై అవగాహన పెంపొందించేందుకు స్థానిక ఐఏడీపీ హాల్లో శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా వ్యవసాయ శాఖ జెడి యస్.కె. హబీబ్ భాషా తెలిపారు. జీలుగుమిల్లి, కోయ్యలగూడెం, పోలవరం, దెందులూరు మండలాల నుంచి సుమారు 120 మంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా ప్రోత్సహించాల్సిన అవసరాన్ని వివరించారు.ఉత్పత్తుల కొనుగోలు కోసం elururythusampada.in పోర్టల్‌ను వినియోగించుకోవాలని సూచించారు. బయో రిసోర్స్ సెంటర్ల ద్వారా రైతులకు అవసరమైన ఇన్పుట్లు అందించడం, ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ ద్వారా నవధాన్యాల సాగును ప్రోత్సహించాలని పేర్కొన్నారు.కలుషిత ఆహారం వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా అన్నదానం



ప్రజా భూమి ప్రతినిధి-జగ్గంపేట

జగ్గంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రమేష్ జనసేన నాయకులతో కలిసి పేదలకు స్వయంగా అన్నం వడ్డించారు.ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుని డొక్కా సీతమ్మ క్యాంటీన్ పేరుతో గత రెండు సంవత్సరాలుగా నిరుపేదలకు భోజనం అందిస్తున్నానని తెలిపారు.జనసేన నాయకులు మాట్లాడుతూ, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పూర్తితో తుమ్మలపల్లి రమేష్ తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిరంతరం ఈ క్యాంటీన్ నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని కొనియాడారు.నిర్వహించిన డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా సుమారు 500 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గానికి చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి నేతలు



ప్రజా భూమి ప్రతినిధి-జగ్గంపేట

తెలుగుదేశం పార్టీ అత్యున్నత విభాగమైన పొలిట్ బ్యూరో సభ్యుడిగా జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూను అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా మంగళవారం గండేపల్లి మండల టిడిపి నేతలు రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి కోర్పు సాయితేజ తదితరు నేతలు జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జ్యోతుల నెహ్రూ ను పూలమాలలతోనూ సాలువాల తో, ఘనంగా సత్కరించి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను జ్ఞాపిక గా అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గండేపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు కంటిపూడి సత్యనారాయణ, గండేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ, పిఎసిఎస్ డైరెక్టర్ కంటిపూడి రామారావు, మరో డైరెక్టర్ గొల్లవిల్లి అన్నవరం,అక్కిన సుదర్శన్ రావు, అక్కిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కోలంక సొసైటీ పరిధిలో దాన్యం కొనుగోలు ప్రారంభం.

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు




కోలంక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం,పరిధిలో గల రైతు సేవ కేంద్రం నందు ధాన్యం కొనుగోలు ప్రారంభించారు.ఈ కార్యక్రమం కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి. అశోక్, అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రసన్న, జనసేన పార్టీ మండల అధ్యక్షులు బొండా వెంకన్న,తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు దాట్ల చిన్న బుచ్చి వెంకటపతి రాజు,రైతులు మేడిశెట్టి శంకర కృష్ణ, నామా కుమార్ స్వామి, మద్ద సత్యనారాయణ, సొసైటీ సి.ఈ.ఓ బొండా రామన్న, సొసైటీ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణుల కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ల సన్మాన కార్యక్రమంలో మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే




ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం నగరంలోని రాణి నగర్లో ఉన్న విశ్వబ్రాహ్మణుల కళ్యాణ మండపంలో నిర్వహించిన విశ్వబ్రాహ్మణుల కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ల సన్మాన కార్యక్రమంలో అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, స్థానిక శాసనసభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పాల్గొన్నారు. ఎంపీ అంబిక మాట్లాడుతూ కమ్మరి, కంసాలి, శిల్పి, వడ్రంగి, ఇత్తడి వంటి సంప్రదాయ వృత్తులను నిర్వహించే వారందరూ విశ్వబ్రాహ్మణులని, వారు ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజలు నిత్యజీవితంలో ఉపయోగించే అనేక వస్తువులను తయారు చేసి సమాజానికి సేవ చేస్తున్నారు. విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులను మంజూరు చేస్తున్నదని తెలియజేశాను. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా కేవలం 5 శాతం వడ్డీతో రుణాలు అందిస్తూ, వృత్తిపరమైన శిక్షణతో పాటు అవసరమైన పరికరాలను కూడా అందజేస్తూ వారి అభివృద్ధికి తోడ్పడుతున్నదని వివరించాను. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు జిల్లాలో కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయడం, కార్పొరేషన్కు అవసరమైన నిధులు, వసతులు కల్పించడం, ఎం ఎస్ ఎం ఈ ద్వారా పరిశ్రమలు ఏర్పాటు చేయడం వంటి అంశాలను ప్రతిపాదించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణుల కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి పార్వతమ్మ, డైరెక్టర్లు రంగాచారి, లాయర్ గురు ప్రసాద్, కనకాచారి, నరసింహాచారి, డాక్టర్ హరిప్రసాద్, శ్రీనివాసాచారి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కిరణ్ కుమార్, విశ్వబ్రాహ్మణ సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అనంత పాలదాణాను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంత పాలదాణాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అనంత పాలదాణాను ప్రారంభించి, రైతులకు జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బుక్కరాయసముద్రం, రాప్తాడు, ఆత్మకూరు, నార్పల, అనంతపురం, కూడేరు, కుందుర్పి మండలాల్లోని పిఎసిఎస్ గోడౌన్లలో అనంత పాలదాణాను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఒక ప్యాకెట్ పాలదాణా 1,125 రూపాయలు ఉంటుందని, అవసరమైన రైతులు పాలదాణాను తీసుకోవచ్చన్నారు. జిల్లా పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వారి ప్రత్యేక ఆసక్తితో రైతుకు ప్రయోజనం చేకూర్చాలని అనంత పాలదాణాను జిల్లాలో అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. వేసవిలో పచ్చ పశుగ్రాసాల కొరత ఉందని, అనంత పాలదాణాను రైతులు ఉపయోగించుకోవాలన్నారు. సహకార శాఖ సహకారంతో అనంత పాలదాణాను తీసుకురావడం జరిగిందని, దీని ద్వారా సహకార శాఖకు రెవెన్యూ జనరేట్ అవుతుందన్నారు. ప్రస్తుతం జిల్లాలో కొన్ని మండలాల్లో అనంత పాలదాణా అందుబాటులో ఉందని, నెల తర్వాత సాధకబాధకాలు తెలుసుకొని జిల్లాలో అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఓ అరుణకుమారి, పశుసంవర్ధక శాఖ బుక్కరాయసముద్రం అసిస్టెంట్ డైరెక్టర్ డా. రత్నకుమార్, అయా శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## సప్తగిరిలో ఇంటర్ ఫెయిల్ విద్యార్థులకు ఉచిత శిక్షణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు సప్తగిరి జూనియర్ కళాశాలలో అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల కోసం ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి, పరిపాలన అధికారి గంగిరెడ్డి తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫెయిల్ అయిన విద్యార్థులకు బుధవారం నుండి ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తరగతులు ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు అన్ని సబ్జెక్టులకు ఉచిత శిక్షణ తరగతుల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని అన్ని కళాశాలల గ్రామీణ, పట్టణ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రక్తదానంతో ఆదుకున్న మహిళ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఆపద సమయంలో ఓ మహిళకు రక్తం అవసరం ఉండడంతో ఆల్ ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో రక్తదానం చేసి ఓ మహిళ ఆదుకుంది. మడకశిరకు చెందిన మసక్క అనే మహిళకు ఆపరేషన్ కోసం రక్తం అత్యవసరంగా ఎక్కించాలని వైద్యులు తెలిపారు. దీంతో బాధితురాలు తరపున బంధువులు ఆల్ ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులను సంప్రదించారు. ట్రస్ట్ ప్రతినిధుల సూచన మేరకు రాధా వెంటనే స్పందించి మానవతా సేవా దృక్పథం తో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తన విలువైన సమయాన్ని కేటాయించి తన అముల్యమైన ాంరక్తాన్ని అందించారు. ఇప్పటికే ఆరుసార్లు రక్తదానం చేసిన రాధ ప్రాణాలు కాపాడేందుకు రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి సమయంలోనైనా స్పందించే మహోన్నత మనసు కలిగిన రక్త దాతల ఉద్యమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని రక్తదాత ఉద్యమ సైనికుల్లా కృషి చేయాలని కోరారు. రక్త దానం చేసి ప్రాణ దాతలుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.


## ముత్యాలమ్మ గ్రామోత్సవానికి రూ.20 వేల వితరణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని మోతుకపల్లి 21వ వార్డులో ముత్యాలమ్మ అమ్మవారి గ్రామోత్సవానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రమోహన్ యాదవ్ రూ.20 వేల వితరణ అందజేశారు. తొమ్మిది సంవత్సరాల తర్వాత మోతుకపల్లిలో ముత్యాలమ్మ ఊరేగింపును మంగళవారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా చంద్రమోహన్ యాదవ్ గ్రామ పెద్దలకు విరాళం అందించారు. డప్పు వాయిద్యాలు నడుమ కోలాహలంగా ముత్యాలమ్మ అమ్మవారి ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైకాపాలో అన్ని వర్గాలకు సముచిత న్యాయం -సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించడం జరిగిందని ఆ పార్టీ హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో పట్టణ ఎస్టీ కమిటీ ప్రతినిధులతో రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కెబి శంకరయ్యతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా దీపికా వేణురెడ్డి మాట్లాడుతూ, పార్టీ బలోపేతం కోసం వివిధ విభాగాలను పటిష్ట పరిచి అందులో భాగంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళా వర్గాలకు సముచిత స్థానం కల్పించి ప్రతి ఒక్కరికి గౌరవ ప్రదమైన పదవులు కేటాయించడం జరిగిందన్నారు. అన్ని వర్గాల నాయకులను గుర్తించడమే వైకాపా పార్టీ ధ్యేయమన్నారు. ఇందులో భాగంగా ఎస్టీ విభాగం పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు దీపికా తెలిపారు. ఈ సమావేశంలో గిరిజన నాయకులు వెంకటేష్, మొలోజ్ హనుమంతప్ప, కొత్తపల్లి హనుమంతరాయప్ప, బెల్బాటం బాబు, మొలోజ్ శ్రీనివాసులు, సోషల్ మీడియా శ్యామ్ పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియలో బిఎల్ఓల పాత్ర కీలకం

## -శరవేగంగా ఇంటెన్సివ్ రివిజన్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

శ్రీ సత్యసాయి జిల్లా 157-హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గంలో ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)-2026 కార్యక్రమం వేగంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా 2002 ఓటరు జాబితాను 2025 ఓటరు జాబితాతో ఎలక్ట్రోరల్ మ్యాపింగ్ చేయడం జరుగుతోంది. ఈ ప్రక్రియ ద్వారా ఓటర్ల వివరాలను ఖచ్చితంగా గుర్తించడం, మరణించిన వారి పేర్ల తొలగింపు, డూప్లికేట్ నమోదుల నివారణ, అర్హులైన ఓటర్ల వివరాల ధృవీకరణ వంటి కీలక చర్యలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని బూత్ లెవెల్ ఆఫీసర్లకు (బిఎల్ఓలు) పలుమార్లు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి, ప్రతిరోజూ మార్గదర్శకాలు అందజేశారు. అయినప్పటికీ, ఎలక్ట్రోరల్ మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి సాధించని 137 మంది బిఎల్ఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సదరు బిఎల్ఓలు ఏప్రిల్ 20, 2026లోపు కనీసం 80 శాతం పనులు పూర్తి చేయాలని తహసీల్దార్ వెంకటేశు ఆదేశించారు. నిర్ణీత గడువులో లక్ష్యాన్ని చేరుకోని పక్షంలో క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నిర్వహణలో బిఎల్ఓల పాత్ర అత్యంత కీలకమని, సక్రమమైన ఓటరు జాబితా ప్రజాస్వామ్య బలోపేతానికి ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. అందువల్ల బిఎల్ఓలు బాధ్యతాయుతంగా ఈ వ్యవహరించి ఇంటింటి సర్వే నిర్వహించి, ప్రతి అర్హుడైన ఓటరును నమోదు చేయాలని సూచించారు. అలాగే ప్రజలు కూడా ఎన్నికల సిబ్బందికి సహకరించాలని, తమ కుటుంబ సభ్యుల ఓటరు వివరాలను ధృవీకరించుకోవాలని, మరణించిన వారి వివరాలు తెలియజేయాలని, చిరునామా మార్పులు తదితర సవరణల కోసం ముందుకు రావాలని తహసీల్దార్ వెంకటేశు సూచించారు.

# రాష్ట్రంలో వివక్ష లేని సమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా ఎస్సీ కమిషన్ చేస్తుంది

**-: జిల్లా కలెక్టర్, ఎస్పీ ప్రజల అవసరాలకు అనుగుణంగా సమర్థవంతంగా పనిచేస్తున్నారని రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ అభినందన..**



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

రాష్ట్రంలో వివక్ష లేని సమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా ఎస్సీ కమిషన్ చేస్తుందని, ఎస్సీలకు రక్షణ కల్పించాలని, ఇందుకు అధికారులు సహకరించాలని, వారి సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కెఎస్.జవహర్ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మంగళవారం మధ్యాహ్నం ఆయా శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసు అధికారులతో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ కెఎస్.జవహర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యులు బిక్షం మేకల, డాక్టర్ ప్రకంటి గౌతమ్ రాజు, రామాంజినమ్మ, రాష్ట్ర షెడ్యూల్ కులముల కమీషన్ ఉప సంచాలకులు బి.జీవపుత్ర కుమార్, డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓలు కేశవనాయుడు, ఆర్బీఎస్కె శ్రీనివాస్, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి ఖుష్బూ కొఠారి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ కమీషన్ చైర్మన్ కెఎస్.జవహర్ మాట్లాడుతూ ఒకప్పుడు వెనుకబడిన జిల్లాగా ఉన్న అనంతపురం, నేడు హార్టికల్చర్ హబ్గా మారి ఎంతో అభివృద్ధి చెందిందని కొనియాడారు. కరువు ప్రాంతమైన రాయదుర్గాన్ని కూడా అభివృద్ధి పథంలోకి తెచ్చిన వైనాన్ని ప్రస్తావించారు. తాను గతంలో ఎక్సైజ్ శాఖలో పనిచేశానని, అప్పట్లో నవోదయం కార్యక్రమాల ద్వారా మద్యం అమ్మేవారిలో మరియు తాగేవారిలో మార్పు తెచ్చేందుకు, వారి సంక్షేమం కోసం కృషి చేశానని గుర్తు చేసుకున్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ అట్రాసిటీ కేసుల వివరాలకు సంబంధించి గుంతకల్లులో 7 పిటిషన్లకు గానూ 2 మాత్రమే పరిష్కారమయ్యాయని, మిగిలినవి పెండింగ్‌లో ఉన్నాయని, అనంతపురంలో 22 పిటిషన్లు ఉంటే కేవలం ఒకటి మాత్రమే పరిష్కారమైందని, 21 పెండింగ్‌లో ఉన్నాయని వేగవంతం చేయాలని సూచించారు. మొత్తం జిల్లా వ్యాప్తంగా 128 కేసులకు గానూ చాలా తక్కువ కేసులపై మాత్రమే చర్యలు తీసుకున్నట్లు నివేదికలు అందాయని పేర్కొన్నారు. జిల్లాలో సమర్థవంతమైన యువ అధికారులు ఉన్నారని, కింది స్థాయి సిబ్బంది అలసత్వం వల్ల కేసులు పెండింగ్‌లో ఉంటున్నాయన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీతో మాట్లాడి, ఈ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వివక్ష కనిపించకపోయినా, గ్రామీణ ప్రాంతాల్లో కుల వివక్ష ఇంకా ఉందన్నారు. గతంలో ఉన్న 'రెండు గ్లాసుల' పద్ధతి ఇప్పుడు 'రెండు బెంచీల' రూపంలోకి మారిందని, అభివృద్ధి చెందిన నేటి కాలంలో కూడా ఇలాంటి వివక్ష ఉండటం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఎస్సీ కమిషన్ అనేది కేవలం కార్పొరేషన్ లాంటిది కాదని, ఇది రాజ్యాంగబద్ధమైన సంస్థ అని, దళితుల ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రభుత్వం అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తామని స్పష్టం చేశారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల రెడ్రెసల్ సంతృప్తికరంగా సకాలంలో పరిష్కరించాలని అన్నారు. దళితులకు భూమి, ఆర్థిక లేదా సామాజిక పరంగా ఏ సమస్య ఎదురైనా అది అట్రాసిటీ కిందకే వస్తుంది. వారికి రక్షణగా ఎస్సీ కమిషన్ ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.సివిల్ రైట్స్ డే క్రమం తప్పకుండా నిర్వహించాలని అన్నారు. అట్రాసిటీ ఫ్రీ రాష్ట్రం ఆవిష్కృతం కావాలి అని ఆకాంక్షించారు. ప్రగతి పథంలో రాష్ట్రం ఉండేలా పని చేయాలాని అధికారులకు సూచించారు. విద్యా వ్యవస్థ ద్వారా అందరి పిల్లలతో పాటు ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల వారు అందరూ అక్షరాస్యులుగా, మంచి విద్యావంతులుగా తయారయ్యేలా కృషి చేయాలని సూచించారు. సింపతీ తో కాకుండా ఎంపథీ తో పని చేయాలని సూచించారు.పలు అర్జీలపై అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. ఎస్సీ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ ఎస్సీ లకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి వారికి అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కి సంబంధించిన కేసులు, పరిహారం వివరాలు, పోలీస్ తరఫున నుంచి తీసుకున్న చర్యలు, అదేవిధంగా పెండింగ్ సమస్యల గురించి వివరించారు. ఎస్సీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ జిల్లాలో 2021 నుంచి 525 కేసులను నమోదు చేయడం జరిగిందని, అందులో ఏ కేసు ఏ స్థాయిలో ఉందో, చార్జిషీట్ దాఖలు చేసిన కేసులకు సంబంధించిన వివరాలను వివరించారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్సీ కమిషన్ చైర్మన్ సభ్యులను శాలువా కప్పి సన్మానించగా చైర్మన్ కలెక్టర్ ఎస్పీ లను సన్మానించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, ఎస్డీసిలు రామ్మోహన్, ఆనంద్, నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ చౌదరి, ట్రైనీ ఐపిఎస్ అశ్విన్ మనిదీప్, గుంతకల్ ఎస్డిపిఓ శ్రీనివాసులు, డిఎస్పీలు మహబూబ్ భాష, రవిబాబు, టి.శ్రీనివాస్, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, ఏపీఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, సిపిఓ అశోక్ కుమార్, ఎస్సి కార్పొరేషన్ ఈడి కుముద, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, పీఆర్ ఎస్ఈ సుబ్బారాయుడు, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, డిసిఓ అరుణకుమారి, హౌసింగ్ పిడి శైలజ, సివిల్ సప్లయిస్ డిఎం రమేష్ రెడ్డి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, ఏపిఎస్ఆర్టిసి ఆర్ఎం శ్రీలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి రవి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, చేనేత జౌళి శాఖ ఏడి వరప్రసాద్, డ్వామా పిడి సలీమ్ భాష, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు బకాయి వేతనం చెల్లించాలి

## -సిఐటియూ ఆధ్వర్యంలో ఒక్కరోజు సమ్మె




ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులకు మార్చి నెల వేతనాన్ని ప్రభుత్వం చెల్లించలేదని మంగళవారం సిఐటియూ ఆధ్వర్యంలో ఒక్కరోజు సమ్మె నిర్వహించారు. గత 20 రోజులుగా సిఐటియూ రాష్ట్ర నాయకత్వం మార్చి నెల వేతనాన్ని కార్మికులకు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ రూపాల్లో వినతి పత్రాల ద్వారా అడిగినప్పటికీ ప్రభుత్వం జీతం చెల్లించినందుకు నిరసనగా ఒక్కరోజు సమ్మె కు పిలుపునిచ్చింది. అందులో భాగంగా హిందూపురం మున్సిపల్ కార్యాలయం ఎదుట సిఐటియూ ఆధ్వర్యంలో 250 మంది కార్మికులు విధులు బహిష్కరించి ఒక్కరోజు సమ్మెలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బకాయి వేతనంతో పాటు కార్మికులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలు కూడా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 19 మంది విశ్రాంత, మృతి చెందిన కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సమస్య పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా మహిళలకు మస్టర్ పాయింట్లు లో టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, సక్రమంగా పనిముట్లు ఇవ్వాలని, మేస్త్రీల వేధింపులు అరికట్టాలని కోరారు. ఈ మేరకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ మేనేజర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి వి.ఆర్.రాము, హిందూపురం మున్సిపల్ యూనియన్ కార్యదర్శి మురళి, అధ్యక్షులు నరసింహమూర్తి, కోశాధికారి మల్లయ్య, ఉపాధ్యక్షులు రామాంజనప్ప, చంద్ర, సహాయ కార్యదర్శులు మంజు, శ్రీరాములు, చంద్రశేఖర్, కుమార్, ఏసు, మూర్తి, శంకర, మహిళా నాయకురాళ్ళు ఈశ్వరమ్మ, కవితమ్మ, మహేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల పరిష్కారంపై దృష్టి సారించండి

## -డీఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఎస్పీ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశించారు. వార్షిక తనిఖీలో భాగంగా మంగళవారం స్థానిక హిందూపురం పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. అదే విధంగా నమోదైన కేసుల్లో, పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. హిందూపురం సబ్ డివిజన్ పరిధిలో



నేరాల పరిస్థితులపై డిఎస్పీ కేవీ మహేష్ తో ఎస్పీ ఆరా తీశారు. పెండింగ్ కేసులపై దృష్టి సారించాలని, ఎప్పటికప్పుడు కేసులపై సమీక్ష చేయాలన్నారు. సబ్ డివిజన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించడం తోపాటు, డ్రోన్ తో ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. పేకాట, గంజాయి మహిళా నేరాలు కట్టడి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సబ్ డివిజన్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్, ఒపెన్ డ్రింకింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రాపర్టీ కేసులను చేధించి రికవరీలు చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ చేయాలన్నారు. బాధితులు పోలీస్ అధికారులను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. సైబర్ నేరాలపై, మహిళల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సిబ్బందికి సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుందామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ సీఐ అబ్దుల్ కరీంతో పాటు ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# 50 వసంతాలు పూర్తి చేసుకున్న శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఓరియంటెడ్ హైస్కూల్

## కరస్పాండెంట్ రవి కిషోర్ నాయుడును అభినందించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల



శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఓరెంటియంటెడ్ హై స్కూల్ యాభై సంవత్సరాలు(50) పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల యాజమాన్యం నిర్వహించిన సమావేశానికి పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాలయాలు ప్రగతికి దేవాలయాలని, పాఠశాల నిర్మించడం ఒక ఎత్తు అయితే పాఠశాలను సక్రమంగా నిర్వహించడం చాలా కష్టమన్నారు. అలాంటిది శ్రీ మిట్టమల్లేశ్వర స్వామి ఓరియంటెడ్ హై స్కూల్ 50 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం అభినందనీయమన్నారు. పాఠశాలలో చదివిన వారు చాలామంది ఉద్యోగాలలో ఉన్నారన్నారు. విద్యార్థిని, విద్యార్థులను ఉపాధ్యాయులు చిన్న వయసు నుండే క్రమశిక్షణలో పెట్టడంతో వారు మంచి ప్రయోజకులు అవుతారన్నారు. పులివెందు ల పట్టణంలో ఎంతోమంది ఈ పాఠశాలలో చదివి ప్రయోజకులు అయ్యారని ఆయన అన్నారు. అంతకుముందుగా పాఠశాల కరస్పాండెంట్ రవి కిషోర్ నాయుడు, ఉపాధ్యాయులు ఎంపీ అవినాష్ రెడ్డికి ఘన స్వాగతం పలికి దృశ్యాలువతో పులహారంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిప ల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి,పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మాజీ కౌన్సిలర్ కోడి రమణ,నాగెళ్ల సాంబ శివా రెడ్డి తదితర వైకాపా నాయకులు, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ డీలిమినేషన్ నువిడదీయాలి -డిసిసి అధ్యక్షులు ఎన్.డి విజయ జ్యోతి

ప్రజా భూమి, కడప సిటీ :



పార్లమెంటు,రాష్ట్రఅసెంబ్లీలలో మహిళలకు మూడింట ఒక వంతు సీట్ల రిజర్వేషన్ అమలు చేయడానికి ఉద్దేశించిన రెండు బిల్లులపై చర్చించడానికి పార్లమెంటు సిద్ధంగా ఉందన్నారు డిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి. మంగళవారం జిల్లాకార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆ బిల్లులు రాజ్యాంగ 131 వ సవరణ బిల్లు, నియోజకవర్గాల పునర్విభజన డీలిమిటేషన్ బిల్లు 2026. 131 వ సవరణ బిల్లు పార్లమెంట్లో సీట్ల సంఖ్యను 850 కి పెంచాలని, అందులో మూడింట ఒక వంతుమహిళలకుకేటాయించాలని ప్రతిపాదిస్తుంది. అయితే పునర్విభజన ప్రక్రియ పూర్తయినతర్వాతే ఈ రిజర్వేషన్ అమలుకు వస్తాయని ఆ బిల్లు స్పష్టం చేస్తోంది. డీలిమిటేషన్బిల్లు 2026 ప్రకారం, నియోజకవర్గాల సరిహద్దులను మా ర్చడానికి 2011 జనాభా గణ కాలను ప్రాతిపదికగా తీసుకోవాలని ప్రతిపాదించారు. ఈ లోపభూయిష్టప్రతిపాదనలను ప్రతిపక్షాలు గుడ్డిగా ఆమోదించాలని ప్రభుత్వం ఆశిస్తోంది. లేదంటే వారిని మహిళా వ్యతి రేకులుగా ముద్రవేయాలని చూస్తోందన్నారు. వాస్తవానికి 2024 ఎన్నికలకు ముందు, మహిళా రిజర్వేషన్ పై విమ ర్శలను అడ్డుకోవడానికి ప్రభుత్వం 2023 సెప్టెంబర్లో నారీ శక్తి వందన్ అధినీయంను హ డావిడిగా ఆమోదించింది. 2010 రాజ్యసభ ఆమోదించిన బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టి ఉంటే, 2024 ఎన్నికల నుండే రిజర్వేషన్లు అమలుఅయ్యేవి. కానీ మోడీ ప్రభుత్వంమహిళా రిజర్వేషన్ను జనాభా గణన, పునర్విభజనతోముడిపెట్టింది. ఈ అనవసరమైన లంకెల వల్ల రిజర్వేషన్లు అమలు అని శితిలోపడు తుందనిప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేసినా , ప్రభుత్వంఆభయాలునిరాధారం అని కొట్టి పారేసింది. 202 4 ఎన్నికలుపూర్తయినవెంటనే డీలిమిటేషన్కమిషన్ఏర్పాటు చేస్తామని, జనాభా గణన కూడా నిర్దిష్ట సమయానికల్లా పూర్తి చేస్తామని ఆనాడుమోడీ ప్రభుత్వం నమ్మబలికింది కానీ ఈరెండువాస్తవరూపందాల్చలేదన్నారు. వాస్తవానికి 2024 ఎన్నికల తర్వాత పార్లమెంట్లో మహిళల సంఖ్య 78 నుండి 74 తగ్గిందన్నారు. మొత్తం పార్లమెంటుసభ్యులసంఖ్యలో ఇది కేవలం 13.6% మాత్రమే అన్నారు. అలాగే 2024 -25 లో10 రాష్ట్రాల్లో జరిగిన అసె బ్లీ ఎన్నికల్లో మొత్తం 1276 సీట్లకు గాను కేవలం 123 మంది మహిళలు మాత్రమే గెలిచారు. ఈ ప్రాతినిధ్యం 10% కంటే తక్కువే. మోడీ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లుకు అనవసరమైన లింకులు పెట్టిన కారణంగానే ఈ పర్యవసనాలకు దారి తీసిందన్నారు. 131వరాజ్యాంగ సవరణ బిల్లులో గతంలోని అనవసర లింకులకు తోడు ఇప్పుడు మరో మూడో లంకె జత చేసింది. ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ పేరుతో మూడు లక్షలసాధించాలనుకుంటుంది. అవి మొదటిది 2011 నాటి పాత జనాభా గణనను ప్రాతిపదికగా తీసుకొని ప్రస్తుత జనాభా ప్రాతిపదికన జరగాల్సిన పునర్విభజన సూత్రాన్ని తుంగలో తొక్కడం.రెండవది కుల గణన డిమాండ్ నుండి దృష్టి మళ్లించడం. మూడవది పాలకపక్షానికి అనుకూలంగా నియోజకవర్గ సరిహద్దులను మార్చుకోవడం. దాంతోమహిళా రిజర్వేషన్ మరోసారిఇతర రాజకీయఎజెండాలకుబందీగా మారిందన్నారు. జనాభా గణాంకాల ప్రాముఖ్యత ప్రకార భారతదేశంలో ఇప్పటివరకు జరిగిన పునర్విభజనలో అప్పటికి అందుబాటులో ఉన్న తాజా జనగణన ఆధారంగానే జరిగాయన్నారు. 2011 గణాంకాలను వాడడం వల్ల ఎస్సీ,ఎస్టీ వర్గాలకు తీవ్ర అన్యాయంజరుగుతుందన్నారు. 1971 జనాభా లెక్కల ప్రకారం మొత్తం పార్లమెంటు సీట్లలోఎస్సీ, ఎస్టీలకు వరుసగా 7941 సీట్లు కేటాయించారన్నారు. 2001 జనాభా లెక్కల ప్రకారం ఈ సంఖ్య 84, 87 సీట్లకు పెరిగిందన్నారు. అంటే కేవలం 11 సీట్లు పెంపు జరిగింది. ఆనాటికి మొత్తం జనాభాలో ఎస్సీ /ఎస్టీ జనాభా శాతం 24.4% గా ఉన్నది. ప్రస్తుత జనాభా పెరుగుదలనువిస్తరించడం వల్ల ఈ వర్గాలకు పెరగాల్సినరిజర్వేషన్సీట్లుదక్కవు. ఇది ఆ వర్గాల మహిళలపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుంది. తాజా జనాభా గణననుపరిగణలోకి తీసుకోకుండా డీలిమిటేషన్చేపట్టడం పచ్చిమను వాదచర్య అన్నారు. ఎక్కడైతే అధికారబిజెపికి ప్రతికూలత ఉందోఅక్కడయా ప్రాంతాలను కోతపెట్టడం,గెలుపుకోసం అనుకూల ప్రాంతాలను కలిపేయడం వంటి ప్రక్రియ చోటు చేస్తుందని సర్వత్రావిమర్శలు వెలువెత్తయన్నారు. విలేకరుల సమావేశంలో కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య, ఏఐసీసీ కోఆర్డినేటర్ అబ్దుల్ సత్తార్, డిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, యూత్ కాంగ్రెస్ రాష్ట్రఉపాధ్యక్షులుమూరతోటి విజయ్ కుమార్, నుశీల్ కుమార్,మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికమల్బాష,మైనుద్దీన్,యూత్ కాంగ్రెస్రాష్ట్రఆర్టిఐ విభాగం అధ్యక్షులు కోటపాటి లక్ష్మయ్య, ఏ.పి.వై.సిఎన్ ఎస్ యుఐజిల్లాఅధ్యక్షులుమామిళ్ళ బాబు, పాలెం హరిప్రసాద్, దాసరి శ్రీనివాసులు, ఆసిఫ్ఖాన్, రఫీ ఖాన్ ఎన్ ఆర్ ఐ జహూర్, షామీర్ హుస్సేన్, చంద్ర, శీలం గంగయ్య, నాసిర్ఖాన్, అక్బర్, సమీవుల్లా పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ పనితీరు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే

## ఇది మాటల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదు -అభివృద్ధి,సంక్షేమం కుంటు పడ్డాయి

## ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం - ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పనితీరు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా సాగుతుందని, ఇది మాటల ప్రభుత్వమే గాని చేతల ప్రభుత్వం కాదనిఅభివృద్ధి, సంక్షేమాన్ని గాలికి వదిలేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు.జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక కార్యకర్త సైనికుల్లా పనిచేసి కూటమి ప్రభుత్వ కుట్రలను తిప్పి కొట్టాలని, రైతులను దగా చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా లక్ష్యం అని ఆయన అన్నారు. మంగళవారం ఆయన నివాస ప్రాంగణం లో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వమే అని చేతల ప్రభుత్వం కాదని ఆయన అన్నారు రైతుల సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.రైతన్న పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా ప్రభుత్వం కల్పించలేదని ఆయన అన్నారు. ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వకపోవడం ఏమిటి అన్నారు. నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుండి పెండింగ్లో ఉన్న పనులు ఇంతవరకు పూర్తి చేయడం లో విఫలమైందన్నారు. జగనన్న రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తే వాటిని కూడా ప్రైవేట్ పరం చేయాలని కూటమి ప్రభుత్వం చూడడం దారుణమన్నారు. గత ప్రభుత్వంలోనే ఐదు మెడికల్ కాలేజీలు పూర్తి కావడం జరిగిందన్నా రు.వచ్చిన మెడికల్ సీట్లను వెనక్కి పంపించిన ఘనత కూటమి ప్రభుత్వం చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. పేద ప్రజల ఉసురు చంద్రబాబు నాయుడుకు కూటమి నాయకులకు తగులుతుందన్నారు. జరగబోయే ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సంసిద్ధమై ఉండాలన్నారు. కూటమి కుట్రలను తెప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతకు ముందుగా పులివెందుల నియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదా నంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేం దుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

# మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి -సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## -మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ వార్డులలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ,రాష్ట్ర తెదేపా కార్యదర్శి తూగుట్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. గత రెండు రోజుల క్రితం రాజీవ్ గాంధీ కాలనీ , పార్నపల్లి రింగ్ రోడ్డు, సంబంధించిన కొంతమంది ప్రజలు మా కాలనీలో మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని ముఖ్యంగా వీధిలైట్లు సమస్య ఎక్కువ ఉందని, కాలనీలో చెత్తాచెదారాల తో ఇబ్బంది పడుతున్నామని ఆ కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకోవడంతో, ఎందుకు ఆయన స్పందిస్తూ మంగళవారం మున్సిపల్ అధికారులతో ఆయనమాట్లాడి అక్కడ కావాల్సిన మౌలిక వసతులను వెంటనే ఆయన దగ్గర ఉండి వాటిని చేయించారు. పేరుకుపోయిన చెత్తాచెదారాలను జెసిబి సాయంతో శుభ్రం చేయించారు. వీధిలైట్లు సంబంధించి రిపేర్ ఆయన దగ్గర ఉండి చేయించా రు. దీంతో కాలనీ ప్రజలు వీధిలైట్లు ,మౌలిక వసతులు కల్పించినందుకు తూగుట్ల మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తూగుట్ల మధు మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో వార్డులలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన అన్నారు. అంతేకాకుండా సమస్యలు లేని మున్సి పాలిటీగా తీర్చిదిద్ది ముందుకు తీసుకువెళ్తామని ఆయన అన్నారు. నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి ఆదేశాల మేరకు మున్సిపాలిటీలో సమస్యలు పరిష్కరించి దిశగా ముందుకు వెళ్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాణిక్యారావు ,శ్యామ్ నిఖిల్ ,వసంత్ బాబు, శిఖమని చిన్నా ,దేవాకుమార్ , దానియల్ , అక్రమ్, అంకాల్ రెడ్డి సుబ్బారెడ్డి,సంగీతమ్మ' రమీజా పాల్గొన్నారు.

# మిషన్ వాత్సల్య స్క్రీనింగ్ కార్యక్రమం

## - డాక్టర్ ఎస్ ఆరిపుల్ల



ప్రజా భూమి, కడప సిటీ :

మంగళవారం ఆర్బీఎస్కే, డి ఈఐసీ జిల్లావైద్య ఆరోగ్య శా ఖ అధికారి ఆదేశాల మేరకు మిషన్వాత్సల్య,పిల్లలసంరక్షణ సంస్థలు మరియు దత్తత సంస్థలలో పిల్లల స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వైఎస్ఆర్ కడప జిల్లా లోని చిల్డ్రన్ అబ్జర్వేషన్ హోం,కడపసందర్శించి,అక్కడ నివసిస్తున్న పిల్లలకు డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ టీమ్ ద్వారాసమగ్రఆరోగ్యపరిశీలన కార్యక్రమంనిర్వహించబడింది. ఈ కార్యక్రమం లో ఆర్బీఎస్కే కార్యక్రమ అధికారి డాక్టర్ ఎస్ ఆరిపుల్ల గారి పర్యవేక్షణలో విజయవంతంగానిర్వహించబడింది. ఈస్క్రీనింగ్కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్టీమ్కిచెందినసభ్యులు పాల్గొన్నారు. శిశువైద్నిపుణులు డాక్టర్ విష్ణు వందన,దంత వైద్య నిపుణులు,శిశు క్లినికల్, మానసికనిపుణులు ,డీఈఐసీ మేనేజర్ ఎన్ .నవీన్ కుమార్, స్పెషలిస్ట్ వైద్య బృందం,జి వీ రయ్య సూపరిండెంట్ చిల్డ్రన్ అబ్జర్వేషన్హోమ్కడపపాల్గొన్నారు. పై బృందం కలిసి చిల్డ్రన్ అబ్జర్వేషన్ హోమ్లో ఉన్న 31 పిల్లలందరికీసమగ్రంగాఆరోగ్య పరిశీలననిర్వహించారు. స్క్రీనింగ్ సమయంలో గుర్తించిన ఆరోగ్య,అభివృద్ధిసమస్యలున్న పిల్లలను తదుపరి చికిత్స, ప్రత్యేక సేవల కోసం డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ కి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి ఆర్బీఎస్కే కార్యక్రమ అధికారి డాక్టర్ ఎస్ ఆరిపుల్ల, చిల్డ్రన్ అబ్జర్వేషన్ హోమ్ సిబ్బందిఅందరూపూర్తి సహకారం అందించారు.

# జనగణన తప్పులు లేకుండా పూర్తి చేయాలి

ప్రజాభూమి,పులివెందుల




జనగణన తప్పులు లేకుండా పూర్తి చేయాలి అని తహశీల్దార్ నజీర్ అహ్మద్ అన్నారు.మంగళవారం స్థానిక అహోబిలం పాఠశాలలో జనాభా 2027 లో భాగంగా మొదటి దశ ఇండ్ల జాబితా ఇండ్ల గణన సంబంధించిన మూడు రోజులపాటు శిక్షణ కార్యక్ర మాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఇండ్ల జాబితా ఇండ్ల గణనకు సంబంధించిన సమాచారమును ఎస్ ఎల్ ఓ యాప్ ద్వారా 36 రకాల లో చేపడుతున్నట్లు ఆయన తెలిపారు మొదటిసారిగా స్వీయ గణన అవకాశం కల్పించారని తెలియజేశారు. సూపర్వై జర్లు వారికి కేటాయించిన హెచ్ ఎల్ బి లో సకాలంలో సక్రమంగా విధులను నిర్వహించాలని ఆయన తెలిపారు.కుటుంబ వివరాలను సేకరించ డం ద్వారా, విద్య, ఆరోగ్యం, ఉపాధి,మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం సరైన ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మండల చార్జ్ ఆఫీసర్ నజీర్, ఆర్ ఐ షేక్షావల్లి, ఏఎస్ఓ శశిధర్ రెడ్డి, ఫీల్డ్ ట్రైనర్స్ ద్వారకనాథరెడ్డి, సెల్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి ఎఫెక్ట్...

## మాధవరం-1లో యుద్ధప్రాతిపదికన పైపులైన్ మరమ్మతులు

ప్రజాభూమి, సిద్ధవటం:



మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలో గత కొంతకాలంగా వేల లీటర్ల తాగునీరు వృథా అవుతున్న ఉదంతంపై 'ప్రజాభూమి' పత్రికలో వచ్చిన కథనానికి అధికారులు ఎట్టకేలకు స్పందించారు. పార్వతీపురం రోడ్ నంబర్-2 చివరిలో పెన్నా నది నుండి వచ్చే తాగునీటి పైపులైన్ లీకేజీని మరియు వెంకటేశ్వరాపురం యం.పి.యు.పి పాఠశాల దగ్గర లీకేజీలు మంగళవారం పంచాయతీ సిబ్బంది యుద్ధప్రాతిపదికన మరమ్మతు చేశారు. పైపులైన్ పగిలి నీరు వృథా అవుతున్న విషయాన్ని పత్రికా ప్రతినిధులు వెలుగులోకి తీసుకురావడంతో, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో మరమ్మతు పనులు పచేపట్టారు. నెలల తరబడి వృథాగా పోతున్న నీటిని అరికట్టడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా నీటి లీకేజీని అరికట్టడం వల్ల గ్రామస్తుల దాహార్తి తీరుతుందని గ్రామస్తులు తెలిపారు. ప్రజా సమస్యలను గుర్తించి, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన 'ప్రజాభూమి' పత్రికకు, వెంటనే స్పందించి మరమ్మతులు చేయించిన అధికారులకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలి -కడప ఆర్డీవో మురళి



ప్రజాభూమి, సిద్ధవటం: మండల కేంద్రమైన సిద్ధవటం తహశీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం కడప ఆర్డీవో మురళి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ రెవెన్యూ, డికెటి భూములు ఆక్రమణలకు గురికాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా శాఖరాజుపల్లి రెవెన్యూ పరిధిలోని ఉప్పరపల్లి గ్రామం సర్వే నంబర్ 9:37/అా వద్ద రాత్రి వేళల్లో కొందరు అక్రమంగా నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, వెంటనే వారికి నోటీసులు ఇచ్చి పనులు నిలుపుదల చేయాలని తహశీల్దార్ ఆకుల తిరుమల బాబుకు సూచించారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకొని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మాధవి లత, ఆర్ఐ ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# నీటి కోసం రోడ్డెక్కిన వెంకటేశ్వరాపురం వాసులు

## కార్యాలయం మూసివేతపై ఆగ్రహం




ప్రజాభూమి, సిద్ధవటం: తమ గ్రామంలో గత 20 రోజులుగా నీటి సరఫరా నిలిచిపోవడంతో మాధవరం-1 పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వరాపురం గ్రామస్తులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. కనీస అవసరాలకు కూడా నీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ వినతిపత్రం ఇచ్చేందుకు గ్రామ సచివాలయానికి రాగా, ఉదయం 11 గంటలైనా కార్యాలయం తలుపులు తీసి లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అనంతరం అక్కడికి చేరుకున్న పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నరసయ్యకు గ్రామస్తులు తమ సమస్యలను వివరించారు. దీనిపై కార్యదర్శి స్పందిస్తూ.. గ్రామంలో నీటి ఎద్దడి దృష్ట్యా రిపేరులో ఉన్న మోటార్లను బాగు చేయిస్తున్నామని, పైపుల లీకేజీలను అరికడుతున్నామని తెలిపారు. మరో రెండు, మూడు రోజుల్లో నీటి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు.

# 24 నుంచి గంగాభవాని అమ్మవారి 34వ వార్షిక బ్రహ్మోత్సవాలు



ప్రజాభూమి, సిద్ధవటం: కడప-చెన్నై జాతీయ రహదారిలోని మాధవరం-1 పంచాయతీ పరిధిలో గల బంగారుపేటలో శ్రీ గంగాభవాని అమ్మవారి 34వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 24, 25, 26 తేదీలలో ఘనంగా జరగనున్నాయి. ఆలయ ఫ్యామిలీ ట్రస్ట్ అధ్యక్షులు మాడా పెద్ద సుబ్బరాయుడు, రామకృష్ణ ఈ వేడుకల వివరాలను మంగళవారం వెల్లడించారు. ఏప్రిల్ 24 శుక్రవారం ఉదయం గణపతి పూజ, రక్షాబంధనం, కలశాభిషేకం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉంటాయి. మధ్యాహ్నం 3 గంటలకు మహిళల కోసం 'లక్ష కుంకుమార్చన' నిర్వహిస్తారు. పాల్గొన్న వారికి ప్రసాదంగా గాజులు, పసుపు కుంకుమలు అందజేస్తారు. ఏప్రిల్ 25 శనివారం ఉదయం చండీ హోమం, రుద్ర హోమం సహా వివిధ శాంతి హోమాలు, అనంతరం 'మహాపూర్ణాహుతి' జరుగుతాయి. మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నదానం, సాయంత్రం 5 గంటలకు అమ్మవారి 'గ్రామోత్సవం' వైభవంగా నిర్వహిస్తారు. ఏప్రిల్ 26 ఆదివారం ఉదయం 8 గంటల నుంచి భక్తులు మొక్కులు తీర్చుకునేందుకు 'బోణాల తిరుణాల' నిర్వహిస్తారు.

# పులివెందుల ట్రాఫిక్ సిఐ గా శ్రీహరి

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల ట్రాఫిక్ సిఐ గా శ్రీహరి ని నియమిస్తూ కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు. ముందు ట్రాఫిక్ సిఐగా విధులు నిర్వహిస్తున్న శాంతిలాల్ ను పులివెందుల రూరల్ సీఐగా నియమించడంతో ఆయన స్థానంలో మంత్రాలయ సిఐగా పనిచేస్తున్న రామాంజులు పులివెందుల ట్రాఫిక్ సిఐ గా బదిలీ చేస్తు నియామకాలు జారీ చేశారు. అయితే బాధ్యతలు చేపట్టక ముందే రామాంజులను కర్నూల్ మహిళ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేయడంతో ఆయన స్థానంలో అనంతపురం రేంజ్ విఆర్ లోఉన్న శ్రీహరిని పులివెందుల ట్రాఫిక్ సిఐ గా నియమిస్తూ నియామకాలు జారీ చేశారు అయితే ఆయన త్వరలోనే రోజుల్లో బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.

# తప్పులు లేని జనగణన అందివ్వడం మన బాధ్యత

## - పీలేరు ఆర్డీవో శ్రీనివాసులు

ప్రజాభూమి :పీలేరు:



కేంద్రానికి తప్పులు లేని జనగణన లెక్కలు అందించే బాధ్యత మనందరిపై ఉందని పీలేరు ఇంచార్జ్ ఆర్డీవో శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం పీలేరులో జరుగుతున్న ఎన్యుమరేటర్ల మూడో విడత శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని ఆర్డిఓ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జనగణన ప్రక్రియను న్యూమరేటర్లు పగడ్బందీగా నిర్వహించాల్సి ఉందన్నారు. ప్రజలను ఒప్పించి, ప్రతికూల పరిస్థితులు ఎదురైతే అర్థమయ్యేలా చెప్పి సూచించిన కాలంలో వివరాలు నమోదు చేయాలని ఆయన సూచించారు. పర్యవేక్షకులు ఈ ప్రక్రియను అనుక్షణం పరిశీలిస్తూ అప్రమత్తం చేయాల్సి ఉందని, చిన్న పొరపాట్లు జరిగినా పర్యవేక్షకులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆర్డిఓ స్పష్టం చేశారు. అందరూ సమిష్టిగా బాధ్యతాయుతంగా జనగణన ప్రక్రియను విజయవంతంగా ముగింపు పలకాలని ఆర్డీవో పిలుపునిచ్చారు. అనంతరం రిసోర్స్ పర్సన్ లను శాలువులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శివకుమార్, ఎంపీడీవో శివశంకర్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

బుధవారం 22 ఏప్రిల్ 2026

# పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని నాయుడుపేట పోలేరమ్మ దేవస్థానం నందు ప్రత్యేక పూజలు

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పదవుల కోసం కాకుండా ప్రజల కోసం పరితపించే వ్యక్తి అని, రాష్ట్ర ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో త్వరగా కోలుకోవాలని సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ ఉయ్యాల ప్రవీణ్ ఆధ్వర్యంలో మంగళవారం నాయుడుపేటలోని శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయంలో జనసేన నాయకుల భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అర్చనలు చేసారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మునుపటి కంటే వంద రెట్ల ఉత్సాహంతో, తిరిగి ప్రజాసేవలో అడుగుపెట్టాలని, ఆయన ఆశయ సాధనలో ఎలాంటి ఆటంకాలు రాకూడదని ఆ పోలేరమ్మ తల్లి ఆశీస్సులు పవన్ కళ్యాణ్ పై ఎల్లవేళలా ఉండాలని ఉయ్యాల ప్రవీణ్ తెలిపారు. నాయుడుపేట పోలేరమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ నానాబాల సుబ్బారావు, పోలేరమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబర్ కృష్ణారెడ్డి, పోలేరమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబర్ బాలుశెట్టి ఈ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు అట్లా కృష్ణారావు, నాయుడుపేట ఏఎంసి డైరెక్టర్ గిండి సతీష్, సూళ్లూరుపేట జనసేన నాయకులు శంకు సురేష్, నాయుడుపేట మండల ఉప అద్యక్షులు బొల్లకాయల కిరణ్, ఐటి కో ఆర్డినేటర్ కొప్పుల సురేంద్ర, నరే భాస్కర్, పెళ్లకూరు మండల అద్యక్షులు మల్లం విజయ్, శోభన్ బాబు, తాళ్ల రెడ్డి శ్రీనివాస్, తాతంశెట్టి బాలాజీ, బానుప్రకాష్, గురునాధం, పెళ్లకూరు మండల ఉప అద్యక్షులు కుంపటి శ్రీను, జనసేన నాయకులు సంపతి కోటి, ఓబ్బు చంద్రశేఖర్, దాసరి మనోజ్,పవన్ కళ్యాణ్, సగ్గం మహేష్, మున్నా, దినేష్, రాజేష్, సుమంత్, శ్రీనాధ్, శేషద్రి, బాలాజీ, సుధీర్,రేవంత్, సిద్దూ, నవీన్, సుబ్బు, సుబ్రమణ్యం, చరణ్, సిద్దూర్, వీర మహిళా సల్మా, తదితరులు పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసారు.



## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా, బస్సు యాత్ర నిర్వహించిన జిల్లా కలెక్టర్ , జిల్లాఎస్పీ

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.





రోడ్డు ప్రమాదాలను నివారించడమే,లక్ష్యంగా జిల్లా అధికార యంత్రాంగం ,ప్రత్యేక చర్యలకు శ్రీకారం. ప్రమాదాలకు కారణమవుతున్న "బ్లాక్ స్పాట్‌ల"ను గుర్తించి, శాశ్వత పరిష్కారాల దిశగా, అధికారులు బస్సు యాత్ర నిర్వహించారు.జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో పన్నెండు శాఖల అధికారులతో కలిసి తిరుపతి నుంచి నాయుడుపేట వరకు బస్సు యాత్ర కొనసాగింది. మార్గమధ్యంలో ప్రమాదాలకు కేంద్రంగా మారిన ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. రేణిగుంటలోని గాజుల మండ్యం సర్కిల్ వద్ద బస్సు యాత్రలో భాగంగా , తరచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను, అధికారులు పరిశీలించారు. ప్రమాదాలకు దారితీస్తున్న ఇంజనీరింగ్ లోపాలు, రోడ్డు రూపకల్పనలో ఉన్న సమస్యలు, వాహనాల అతివేగం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు మరియు ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ బ్లాక్ స్పాట్‌లలో కేవలం లోపాల సవరణకే పరిమితం కాకుండా, స్పీడ్ గన్స్ ఏర్పాటు, వీధి దీపాల మెరుగుదల, ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ బలోపేతంపై అధికారులు దృష్టి సారించారు. ముఖ్యంగా వెస్ట్ బైపాస్ రోడ్లు ప్రారంభమైన తర్వాత ప్రమాదాలు పెరిగినట్లు, గుర్తించిన అధికారులు, దీనిపై ప్రత్యేక నివారణ చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు."జిల్లాలో ఉన్న అన్ని బ్లాక్ స్పాట్‌లను గుర్తించి, ప్రమాదాలను తగ్గించేందుకు సమగ్ర చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రమాదాల అసలు కారణాలను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, శాశ్వత పరిష్కారాలు అమలు చేస్తామని" వెల్లడించారు. అధికారుల ఈ చర్యలతో రాబోయే రోజుల్లో రోడ్డు ప్రమాదాల తీవ్రత గణనీయంగా తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు .

## గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు


### అమరావతి రూపశిల్పి చంద్రబాబు జన్మదినం ఉత్సాహంగా...



ప్రజాభూమి సూళ్లూరుపేట21:

కార్యకర్తలకు పెద్దన్న ప్రజలకు ఆశ్రయం చంద్రబాబు. చిట్టమూరు మండలంలో భారీ కేక్ కట్ సంబరాలు.ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు కలగాలని ప్రార్థనలు .చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ఘనంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు.అమరావతి రూపశిల్పి అభివృద్ధి మార్గదర్శి రాజకీయ క్షేత్రంలో అలుపెరగని పోరాటయోధుడిగా, ప్రజల మనసుల్లో నిలిచిపోయే నాయకత్వంతో, అపారమైన దూరదృష్టితో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా కార్యకర్తలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.పెద్దన్న ప్రజలకు ఆశ్రయం పార్టీ కార్యకర్తలను సొంత కుటుంబ సభ్యులుగా భావించే నాయకుడిగా,ఎలాంటి ఆపద వచ్చినా పెద్దన్నలా అండగా నిలిచే వ్యక్తిత్వం ఆయన సొంతమని మండల నాయకులు పేర్కొన్నారు.సాంకేతికత,పారదర్శకత అభివృద్ధి పథం. సాంకేతికత, పారదర్శకతతో అభివృద్ధికి మార్గదర్శకుడిగా నిలుస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నారని నాయకులు అన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతోపాటు దీర్ఘాయుష్షుతో జీవించాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ వేడుకలో మండల సీనియర్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు, ప్రజలు ఉత్సాహభరితంగా పాల్గొని జన్మదిన సంబరాలను మరింత ఆకర్షణీయంగా మార్చారు.

## నాదెండ్ల వారి కండ్రిగలో చెంగాలమ్మ అమ్మవారి కొలువు ఘనంగా!



ప్రజాభూమి సూళ్లూరుపేట 21:

నాదెండ్లవారి కండ్రిగ గ్రామంలో ఏప్రిల్ 21 నుంచి 26 వరకు శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారి కొలువు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మొదటి మూడు రోజులు అమ్మవారికి అంబల్లు కార్యక్రమాలు నిర్వహించగా, 24న గ్రామ కాపు కట్టటం, అంకురార్పణ, గంగపెట్టి ఊరేగింపులు జరగనున్నాయి. 25న పోతరాజు ముగ్గు, గంగపెట్టి ఊరేగింపుతో పాటు మధ్యాహ్నం అన్నదానం నిర్వహించనున్నారు. 26న చెంగాలమ్మ ముగ్గు, బందిగొర్రె, గంగపెట్టి ఊరేగింపులు, గ్రామ పొంగల్లు ఘనంగా జరుగనున్నాయి.ఈ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతూ గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

## అంతరాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్ అరెస్ట్: తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసుల భారీ ఆపరేషన్



ప్రజా భూమి తిరుపతి21:

తిరుపతి జిల్లా పట్టణంలో విచారణలో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుడు రామకృష్ణ తమిళనాడు, కర్ణాటక స్మగ్లర్లతో ముఠాగా ఏర్పడి, కూలీల ద్వారా అడవిలో చెట్లను నరికించి దొంగచాటుగా తరలిస్తున్నట్లు తేలింది. గతంలో ట్యాంకర్‌లో 72 దుంగలను తరలించిన కేసుతో పాటు, తిరుపతి, అన్నమయ్య, కడప జిల్లాల్లో ఇతనిపై మొత్తం 6 కేసులు నమోదై ఉన్నాయి. ప్రస్తుతం నిందితుడిని రిమాండ్‌కు తరలించిన అధికారులు, అతనిపై పీడీ యాక్ట్ నమోదు చేసి, అక్రమంగా సంపాదించిన ఆస్తులను జప్తు చేసేందుకు చర్యలు ప్రారంభించారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన సిబ్బందిని ఎస్పీ సుబ్బరాయుడు ప్రత్యేకంగా అభినందించారు.

## ఆదిశంకరాచార్యుల వారి వారికి ప్రత్యేక పూజలు, హారతులు.



ప్రజా భూమి శ్రీ కాళహస్తి 21:

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి దేవస్థానం లో ఈ రోజున మంగళవారం ఆదిశంకరాచార్యుల వారి జయంతి ఉత్సవం. సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ప్రధాన ఆలయం నందలి కళారాధన వేదిక వద్ద ఉదయం 9.00 గంటలకు ఆదిశంకరాచార్యుల వారి వారికి ప్రత్యేక పూజలు, హారతులు, ధూప దీప నైవేద్యాలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమములో ఆలయ కార్యనిర్వాహణాధికారి వెంకటేశులు, ట్రస్ట్ బోర్డు సభ్యులు గుర్రప్ప శెట్టి, ప్రధాన అర్చకులు కరుణాకర్ గురుకుల్, ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, పర్యవేక్షకులు నాగభూషణం, కృష్ణారెడ్డి శానిటరీ ఇన్స్పెక్టర్, వేద పండితులు, పురోహితులు అర్ధగిరి ప్రసాద్, ఈవో సిసి ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు

## తిరుపతి లో జరిగే ఏఐటియుసి 18 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు కొల్లపాటి శ్రీనివాసులు



ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట.

ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటియుసి 18 వ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా జరుగు బైక్ ర్యాలీలో భాగంగా సూళ్లూరుపేట ఏఐటియుసి కార్యాలయం నుండి పట్టణ పురవీధులలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు కొల్లపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ యావత్ కార్మిక లోకం ఉద్యమ బాట పట్టిందని ఈ నేపథ్యంలోనే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని, కనీస వేతనం 26 వేల రూపాయల అందించాలని, మహిళలకు పని ప్రదేశాల్లో కనీస ప్రత్యేక సౌకర్యాలను కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనె తదితర డిమాండ్లతో సుదీర్ఘకాలం పోరాడుతున్న ఎఐటియుసి 18వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహాసభలు ఈనెల 26 నుండి 28వ తారీకు వరకు తిరుపతి పట్టణంలో జరుగునున్నాయని ఈ మహాసభలు జయప్రదం చేయాలనీ కోరుతూ ప్రతి కార్మికుడు కలిసి రావాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ నెల 26న తిరుపతి ఇందిరా మైదానంలో జరుగు భారీ ప్రదర్శన బహిరంగ సభకు వేల మంది కార్మిక లోకం తరలిరావాలని కోరారు. ఈ మహాసభలలో కార్మిక సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను ఏఐటియుసి ప్రకటించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఇలప నాగేంద్రబాబు, నాయకులు రమణయ్య, ఆనంద్, బాలయ్య, బాలు, జి శ్రీనివాసులు, దశరథ, కళ్యాణ్, నాగరాజు, పాలెయ్య, గుణ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు





ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఐపిఎస్., ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పటిష్ట భద్రతా చర్యలు తీసుకుంటూ నైట్ బీట్ వ్యవస్థను బలోపేతం చేసి రాత్రి పహారా మరింత కట్టుదిట్టం చేశారు. రహదారులపై విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ అనుమానాస్పద వ్యక్తులపై నిఘా. హైవేలతో పాటు నగరాలు, గ్రామాలకు వచ్చే వాహనాలపై ప్రత్యేక తనిఖీలు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా చర్యలు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు పటిష్టమైన భద్రతా చర్యలను చేపట్టారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ముఖ్యంగా రాత్రి సమయంలో నైట్ బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, ప్రతి ప్రాంతంలో పోలీసుల పహారాను పెంచారు. ఇందులో భాగంగా రహదారులపై విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై ప్రత్యేక నిఘా ఉంచి, ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా హైవేలతో పాటు నగరాలు, గ్రామాలకు ప్రవేశించే మార్గాల్లో కూడా ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి, వాహనాల రాకపోకలను సమగ్రంగా తనిఖీ చేస్తున్నారు. ఈ చర్యల ద్వారా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపడుతున్నారు. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించి, అనుమానాస్పద విషయాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.ప్రజల భద్రతే పోలీసుల ముఖ్య లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు.

## బడి పిలుస్తుంది రా' ర్యాలీ -- విద్య, నీటి సంరక్షణపై అవగాహన

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలం నెలవాయి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ ప్రాథమిక పాఠశాలలో 'బడి పిలుస్తుంది రా' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో విస్తృతంగా ర్యాలీ నిర్వహించి, బడి ఈడు పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ర్యాలీ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగి ప్రజల దృష్టిని ఆకర్షించింది. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న 'జల్ పక్వాడ' కార్యక్రమాన్ని ఉద్దేశించి నీటి సంరక్షణ ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. రోజువారీ దినచర్యలో నీటిని ఆదా చేయడం, వృథాను నివారించడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కే. రవీంద్రనాథ్ పాల్గొని మాట్లాడుతూ, ప్రతి బడి ఈడు పిల్లవాడు విద్యను పొందడం ఎంతో ముఖ్యమని, తల్లిదండ్రులు తమ పిల్లలను సమీప ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. అలాగే మాజీ గ్రంథాలయ శాఖ చైర్మన్ తుమ్మల కన్నయ్య నాయుడు మాట్లాడుతూ, విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. హరిప్రియ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుమలయ్య, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు . ఈ ర్యాలీలో విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొని విద్యపై చైతన్యం పెంపొందించారు.

## దక్షిణ కొరియాలో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

### - గ్లోబల్ వేదికపై...గ్లోబల్ లీడర్ బర్త్ డే వేడుకలు...

### - లివరల్డ్ క్లైమేట్ సిటీస్ ఫోరం వేదికగా 30 దేశాల ప్రతినిధుల సమక్షంలో కేక్ కట్ చేసిన తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు . జన్మదిన వేడుకలు దక్షిణ కొరియాలోని యెసు నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలు తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి . ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ దేశాల ప్రతినిధులు, నారా చంద్రబాబు నాయుడు .కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ గ్లోబల్ లీడర్ గా ఆయన దూరదృష్టిని కొనియాడారు. అంతర్జాతీయ స్థాయిలో అమరావతి నగరాన్ని నిర్మాణం చేపడుతున్న ఆయన విజన్ ను అభినందిస్తూ,ప్రశంసించారు. అంతర్జాతీయ వేదికపై ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సుస్థిరమైన రాజధాని అమరావతి నిర్మాణం అంశాలను ప్రస్తావిస్తూ, ఆంధ్ర రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొని రావడం కేవలం చంద్రబాబు నాయుడు గారికే సాధ్యమని తెలిపారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి . మాట్లాడుతూ: ప్రపంచ స్థాయి సదస్సులో సుమారు 30 దేశాల ప్రతినిధుల సమక్షంలో మన ప్రియతమ ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు జరగడం తెలుగు జాతికి దక్కిన అరుదైన తెలిపారు.విజన్ ఉన్న నాయకుడిగా చంద్రబాబు నాయుడు .కి అంతర్జాతీయ స్థాయిలో ఉన్న గుర్తింపునకు ఈ వేడుకే నిదర్శనమని ఈ సందర్భంగా ఉద్ఘాటించారు.

## బి ఫార్మసీ విద్యార్థుల వీడ్కోలు హంగామా

### -ముఖ్యఅతిథిగా ఎం సి వి ప్రసాద్





ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రాపురం

రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో బి. ఫార్మసీ చివరి సంవత్సరం విద్యార్థులకు మంగళవారం విడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రకృతి వనం వ్యవస్థాపకుడు ఎం. సి.వి. ప్రసాద్, మరియు గౌరవ అతిధిగా ఏసీబి మాజీ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. జయచంద్ర రాజు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం . సి.వి ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ పారిశ్రామిక రంగంలో తన అనుభవాలను పంచుకొని, విద్యార్థులు కష్టపడి పనిచేస్తే విజయాన్ని సాధించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా జయిచంద్రరాజు మాట్లాడుతూ. యువత నైతిక విలువలను పాటిస్తు సమాజానికి సేవ చేయాలని ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపాల్ యం. విరంజన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోదించాలనిఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరీని ఆకట్టకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

## విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి ఐటీ శిక్షణ - సర్టిఫికెట్లు పంపిణీ

### శిక్షకురాలు యు. పార్వతమ్మ, ప్రధానోపాధ్యాయులు కే. రమణయ్య



ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమాచార సాంకేతిక సేవల శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన సర్టిఫికేట్ల ప్రదానం కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం ఏప్రిల్ 4 నుంచి ఏప్రిల్ 13 వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రమణయ్య మండలవిద్యాశాఖాధికారి సమక్షంలో శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికేట్లను అందజేశారు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న, ఎంఈఓ మునిసుబ్రమణ్యం మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో సమాచార సాంకేతిక రంగానికి పెరుగుతున్న ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను అలవరుచుకోవడం ద్వారా భవిష్యత్తులో మంచి అవకాశాలను సొంతం చేసుకోవచ్చని సూచించారు. ప్రధానోపాధ్యాయులు కె. రమణయ్య మాట్లాడుతూ, విద్యార్థులు తమ ప్రతిభను అభివృద్ధి చేసుకుని, నైపుణ్యాలను పెంపొందించుకుంటే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పేర్కొన్నారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమానికిహాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. తమ పిల్లలకు ఉపయోగకరమైన శిక్షణ అందించినందుకు పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వృత్తి విద్యా శిక్షకురాలు యు. పార్వతమ్మను, ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖాధికారి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమైన శ్రీ అగస్తీశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు

ప్రజాభూమి నారాయణ వనం 21: నారాయణవనం శ్రీ మరగదవల్లీ సమేత శ్రీ అగస్తీశ్వరస్వామివారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం ఉదయం ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉదయం 7.30 నుండి 9 గంటల మధ్య వృషభ లగ్నంలో ధ్వజారోహణం నిర్వహించారు. రాత్రి 7.30 గంటలకు చంద్రప్రభ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు.

వాహన సేవల వివరాలు:

ఏప్రిల్ 22 -- సింహ వాహనం
ఏప్రిల్ 23 -- హంస వాహనం
ఏప్రిల్ 24 -- శేష వాహనం
ఏప్రిల్ 25 -- నంది వాహనం
ఏప్రిల్ 26 -- గజ వాహనం
ఏప్రిల్ 27 -- రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. ఏప్రిల్ 28న రాత్రి 7 గంటలకు కల్యాణోత్సవం నిర్వహించి, అనంతరం అశ్వ



వాహన సేవ ఉంటుంది. రూ.500 చెల్లించి కల్యాణోత్సవంలో పాల్గొనే గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డూ, ఒక అప్పం, అన్నప్రసాదం అందజేస్తారు. ఏప్రిల్ 29న ఉదయం 9 గంటలకు నటరాజస్వామివారి వీధి ఉత్సవం జరుగనుంది.



సాయంత్రం రావణాసుర వాహనంపై స్వామివారు దర్శనమిస్తారు. ఏప్రిల్ 30న కైలాసకోనలో త్రిశూల స్నానం ఘనంగా నిర్వహించి, అదేరోజు రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ప్రతిరోజు ఉదయం 10 నుండి 11 గంటల మధ్య ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం, రాత్రి 7.30 గంటలకు వాహనసేవ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజు కోలాటం, ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ చరిత్ర నారాయణవనం ప్రాంతాన్ని పరిపాలించిన పద్మావతీదేవి తండ్రి అయిన ఆకాశ మహారాజు ఈ ఆలయాన్ని నిర్మించినట్లు పురాణాల ద్వారా తెలుస్తోంది. ఇక్కడ అగస్తీశ్వరస్వామివారు స్వయంభువుగా వెలిశారు. అనంతరం అగస్త్య మహర్షులు వేద ఆగమ శాస్త్ర ప్రకారం ప్రతిష్ఠించి పూజలు నిర్వహించడంతో స్వామివారికి "అగస్తీశ్వరస్వామి" అనే పేరు వచ్చింది.

# శ్రీవారి సేవ చేయడం అదృష్టం -- టిటిడి ఈవో ఎం. రవిచంద్ర

## -ఘనంగా జాతీయ పౌర దినోత్సవం నిర్వహణ

ప్రజాభూమి తిరుమల 21





తిరుమల శ్రీవారి సేవ చేసే అవకాశం రావడం ఎంతో అదృష్టమని టిటిడి ఈవో ఎం. రవిచంద్ర అన్నారు. తిరుపతి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో సోమవారం జాతీయ పౌర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు వి. వీరబ్రహ్మం, డా. ఎ. శరత్, సివిఎస్వోశ కె.వి. మురళీకృష్ణ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, భక్తులకు ఆధ్యాత్మిక భావంతో పాటు సమిష్టి భావనతో ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. జాతీయ పౌర దినోత్సవం కేవలం సివిల్ సర్వీసెస్ ఉద్యోగులకే కాకుండా ప్రతి ఒక్కరికీ సంబంధించినదని తెలిపారు. అందరూ స్వయం అనుభూతితో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రజల మధ్య ఉద్యోగులు వారధిలా ఉంటారని చెప్పారు. చట్ట పరిపాలన సూత్రాలను పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ స్థాయిలో బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని చెప్పారు. పరస్పర సహకారంతో, సమూహంగా పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. అలాగే, అందరికీ అర్థమయ్యే భాషలో మాట్లాడితే విషయాన్ని సులభంగా అర్థం చేసుకోవచ్చని, వీలైనంత వరకు తెలుగులోనే భావ వ్యక్తీకరణ చేయాలని సూచించారు. టిటిడిలో మొదటిసారి జాతీయ పౌర దినోత్సవాన్ని ఉద్యోగుల మధ్య నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ, క్షేత్ర స్థాయి అనుభవాలను వినియోగించుకుంటూ వ్యవస్థలను బలోపేతం చేయాలని సూచించారు. టిటిడిలో అభిప్రాయాల సేకరణ విధానం ద్వారా భక్తులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని, నిరంతరం శిక్షణ అవసరమని, మంచి ఫలితాల కోసం జ్ఞానం తో పాటు అనుభవం కూడా అవసరమని అన్నారు. ఉద్యోగులు ఎప్పటికప్పుడు తమను తాము మెరుగుపరుచుకుంటూ నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిటిడి సీఈ టి.వి. సత్యనారాయణ, డిప్యూటీ ఈవోలు, ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధిపతులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# కేవీబీ పురం ప్రీ ప్రైమరీ మోడల్ స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమంలో అలరించిన విద్యార్థులు

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

కేవీబీ పురం మండల కేంద్రంలోని ప్రీ ప్రైమరీ మోడల్ స్కూల్ నందు ప్రధానోపాధ్యాయుల మరియు ఉపాధ్యాయుల వారిచే పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. మునుపెన్నడూ లేని విధంగా పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించి విద్యార్థుల ఆనందాలకు అవధులు లేని విధంగా నిర్వహించడం జరిగింది. ప్రతి తరగతి నందు విద్యార్థులు ఆట పోటీలు మరియు డాన్స్ ప్రోగ్రాం నందు వారి ప్రతిభను చాటడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని స్థాయిలకు పెరిగే విధంగా కృషి చేస్తున్నామని అలాగే ఎక్కడా లేని విధంగా నైపుణ్యాలను పెంచుటకు పాఠశాలలోని తరగతి గదిలో ఫ్లాష్ కార్డ్స్, గోడ పత్రికలు , తెలుగు పదాలు, హిస్టరీ కి సంబంధించిన , మ్యాథ్స్ ఫండమెంటల్ స్టడీస్ లర్నింగ్స్, ఇంగ్లీష్ లర్నింగ్ లో ఉన్నత స్థాయికి వచ్చే విధంగా కృషి చేస్తున్నామని చెప్పడం జరిగింది. పాఠశాల సంఖ్యను పెంచే విధంగా ప్రతి ఒక్క విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ వారిని తమ ప్రీ ప్రైమరీ మోడల్ స్కూల్ పాఠశాలలో చేరే విధంగా చేస్తూ ప్రైవేటు పాఠశాలకు ఏ మాత్రం తీసిపోకుండా ఈ యొక్క పాఠశాల వార్షికోత్సవాన్ని తల్లిదండ్రుల సమక్షంలో నిర్వహిస్తున్నామని చెప్పడం జరిగింది. ఈ విధంగా విద్యార్థుల్లో వారి అభీష్టం మేరకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా మరియు నాణ్యమైన విద్యను అందించడం వల్ల ప్రభుత్వ పాఠశాలలో గణనీయంగా సంఖ్యను పెంచగలమని కేవీపీ పురం ప్రీ ప్రైమరీ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు చెప్పడం



జరిగింది. అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారులు ఎంఈఓ 1 టి లక్ష్మీపతి, ఎంఈఓ 2 ఆ రవికుమార్, సిఆర్పి ప్రధానోపాధ్యాయులు కూనాటి సురేష్, జిల్లా యుటిఎఫ్ కార్యదర్శి హేమబరధరరావు విచ్చేసి ఆట పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ కె ప్రసాద్, వై ధర్మరాజుల రెడ్డి, జి మధు, స్వాతి, రాజేశ్వరి, సీఆర్పీలు సూపర్, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ చైర్మన్ పాల్గొనడం జరిగింది.

# తిరుపతి కలెక్టరేట్‌లో ఘనంగా 8వ పోషణ్ పక్షోత్సవాలు

ప్రజాభూమి కలెక్టరేట్ తిరుపతి 21

మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పిల్లలు, గర్భిణులు, బాలింతలు మరియు కౌమార దశలోని బాలికలలో పౌష్టికాహార లోపాన్ని నివారించి, వారిలో ఆరోగ్య సంబంధిత అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఏప్రిల్ 9 నుండి 23 వరకు జరుగుతున్న '8వ పోషణ్ పక్షోత్సవాలు జిల్లా స్థాయి కార్యక్రమం తిరుపతి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వసంత బాయి ఈ సందర్భంగా మాట్లాడుతూ .. "తల్లీ మరియు శిశు పోషణ" ఇతివృత్తంపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. అందులో భాగంగా 'పోషణ్ పై చర్చ' ద్వారా గర్భిణుల ఆహారం, ఏఎన్‌సీ ప్రాముఖ్యత, పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించడంపై తల్లులకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే "అంగన్‌వాడీల బలోపేతానికి సమాజ మద్దతు" గురించి వివరిస్తూ.. కేంద్ర మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన 'పంఖుడి పోర్టల్'లో నమోదును ప్రోత్సహించాలని, సీఎస్‌ఆర్ ద్వారా అంగన్వాడీలకు ఆట వస్తువులు, అభ్యాస సామగ్రి విరాళంగా ఇచ్చేలా దాతలను సమీకరించాలని, అలాగే పుట్టినరోజులు వంటి వేడుకలను అంగన్వాడీ కేంద్రాల్లో జరుపుకునేలా ప్రజలను ప్రేరేపించాలని కోరారు. నోడల్ ఆఫీసర్ వాసంతి మరియు వైద్యురాలు డాక్టర్ ప్రభవి మాట్లాడుతూ.. "మెదడు అభివృద్ధికి ప్రారంభ దశ ప్రేరణ (0-3 సంవత్సరాలు)" ప్రాముఖ్యతను వివరించారు. నవచేతన ఫ్రేమ్‌వర్క్ ఆధారంగా పిల్లల్లో సులభ ప్రేరణ పద్ధతులు, భాషా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అలాగే అంగన్వాడీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి పిల్లల ఎదుగుదల దశలను తల్లిదండ్రులకు వివరించాలని తెలిపారు. ఆరోగ్యపరంగా.. జంక్ ఫుడ్ వల్ల కలిగే అనర్థాలు, గర్భిణుల కోసం ప్రత్యేక ఏఎన్‌సీ క్యాంపులు, మరియు పౌష్టికాహారం-అభివృద్ధి అనుసంధానంపై దృష్టి సారిస్తూ ప్రత్యేక గ్రామ ఆరోగ్య, పారిశుద్ధ్య, పోషణ కార్యక్రమాల నిర్వహణ అత్యంత ఆవశ్యకమని వైద్యపరమైన సలహాలు ఇచ్చారు. టాటా ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ అమరావతి మాట్లాడుతూ.. "ఆట ఆధారిత విద్య (3-6 సంవత్సరాలు)" మరియు "స్క్రీన్ టైమ్ తగ్గించడంలో తల్లిదండ్రుల పాత్ర" అనే అంశాలపై దిశానిర్దేశం చేశారు. తక్కువ ఖర్చుతో ఇంట్లోనే విద్యా బొమ్మలు ఫ్లాష్ కార్డులు, పజిల్స్) తయారు చేయడంపై తల్లిదండ్రులకు శిక్షణ ఇవ్వాలన్నారు. పిల్లలను మొబైల్ స్క్రీన్‌లకు దూరంగా ఉంచేందుకు నో-స్క్రీన్ అవర్ లేదా కుటుంబ ఆట సమయం" పాటించాలని, తాతయ్య-నానమ్మలతో 'పోషణ్ కథలు' చెప్పించడం, మరియు ఆరుబయట ఆటలు ప్రోత్సహించడం ద్వారా పిల్లల శారీరక, మానసిక వికాసానికి తోడ్పడాలని వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం ఉత్తమ తల్లి తండ్రులకు బహుమతుల ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓలు ఉమామహేశ్వరి, జ్యోతి కిరణ్, సంధ్య, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు, ఏఎన్ఎంలు మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. వీరంతా స్థానికంగా లభ్యమయ్యే వస్తువులతో పోషకాహార వంటకాల ప్రదర్శన పోషణ్ ర్యాలీలు మరియు సమాజ భాగస్వామ్యంతో పోషణ్ మేళా నిర్వహణలో ఉత్సాహంగా పాల్గొన్నారు.





# ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు



దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్ లో ఉపాధ్యాయులు కయ్యూరు బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. సరస్వతి పూజ చేసి ,వేసవి సెలవుల్లో సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో తెలిపారు. నృత్యాలతో ,పాటలతో విద్యార్థులు అలరించారు. కేక్ కట్ చేసి, స్వీట్, చాక్లెట్లను పంచుకుని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా సంవత్సరం మొత్తం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ఎంతో శుచిగా,రుచిగా నిర్వహించిన మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు ఆదిలక్ష్మమ్మను పాఠశాల యాజమాన్య కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఆయా మాధవి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజనం పథకం అమలను పరిశీలించిన ఎంఈఓ.

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



తిరుపతి జిల్లా సత్యవేడు పట్టణం బీసీ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో అమలు జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని స్థానిక ఎంఈఓ రవి పరిశీలించారు. మంగళవారం మధ్యాహ్నం పాఠశాలను సందర్శించిన ఎంఈఓ రవి పిల్లలకు వడ్డిస్తున్న ఆహారాన్ని పరిశీలించడంతోపాటు రుచి చూశారు. నాణ్యత లోపం తలెత్తకుండా ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పిల్లలకు మధ్యాహ్న భోజనం వడ్డించాలన్నారు. ఈ నేపథ్యంలో జనగణన సర్వేకు సంబంధించి ఎవరికి వారే వ్యక్తిగతంగా వివరాలు నమోదు చేసుకోవడంపై పాఠశాల ఉపాధ్యాయులతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగింది.

# గర్భిణీ స్త్రీలు ఆహార విషయాల్లో జాగ్రత్తలు పాటించాలి. ప్రగతి సంస్థ మండల కోఆర్డినేటర్ శిరీష

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



కొత్తవీరాపురం మరియు కోబాక అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా పోషణ్ పక్వాడా కార్యక్రమం :పిల్లలు మరియు గర్భిణి స్త్రీలు జంక్ ఫుడ్ మరియు ఫోన్ లకి దూరం గా ఉండండి ప్రగతి సంస్థ కో ఆర్డినేటర్ శిరీష. ఏర్పేడు మండలంలోని కొత్తవీరాపురం మరియు కోబాక గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రేణిగుంట ప్రాజెక్ట్ సిడిపిఓ కృష్ణవేణి. ఆదేశాలతో 8 వ పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జంక్ ఫుడ్ మరియు ఫోన్ లకు దూరం గా పిల్లలను ఉంచండి అని ప్రగతి ఎం సి ఓ శిరీష చెప్పడం జరిగింది. గర్భిణి స్త్రీలు మంచి ఆహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్ తీసుకోరాదని ,అలాగే పిల్లలకు కూడా జంక్ ఫుడ్ పెట్టరాదని చెప్పడం జరిగింది. అలాగే మొబైల్ ఫోన్లకు మరియు టీవీ లకు దూరం గా ఉండాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో కొత్తవీరాపురం హెచ్ఎం ,అంగన్వాడీ వర్కర్స్ వైష్ణవి,శారద,నాగభూషణమ్మ మరియు భారతి హెల్పర్స్ ,వైద్య సిబ్బంది మరియు పగతి సిబ్బంది పాల్గొన్నారు.



# అందత్వ నిర్మూలనే ఎం.వి రావు ఫౌండేషన్ లక్ష్యం

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

అంధత్వ నిర్మూలనే ధ్యేయంగా ఎం.వి.రావ్ ఫౌండేషన్ పనిచేస్తుందని ఆ సంస్థ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ అన్నారు. మంగళవారం చిట్టమూరు మండలం గుణపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గత రెండు రోజుల క్రితం కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి



అందులో దృష్టిలోపం ఉన్న వారిని గుర్తించి వారికి అతి తక్కువ ధరకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఎం.వి రావు ఫౌండేషన్ గూడూరు నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి దృష్టిలోపం ఉన్నవారికి కంటి అద్దాలు, కంటిలో శుక్లాలు పొరలు ఉంటే వారికి నెల్లూరు వాసన్ ఐ కేర్ లో కంటి ఆపరేషన్లు నిర్వహించి అందత్వ నివారణ గేయంగా పనిచేస్తుందని అదేవిధంగా మరణానంతరం ఎవరైనా నేత్రాలు దానం చేస్తే వారి వివరాలను కూడా జిల్లా అందత్వ నివారణ సంస్థకు అందజేస్తుందని ఆయన తెలిపారు. అనంతరం గుణపాడు గ్రామంలో దృష్టిలోపం ఉన్న 25 మందికి కంటి అద్దాలను లీలా మోహన్ కృష్ణ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ కార్యదర్శి ఎం విజయలక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా పోషణ పక్వాడ వారోత్సవాలు

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి రూరల్



శ్రీకాళహస్తి స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని శాంతి దుర్గ ఆదేశాలతో శ్రీకాళహస్తి రూరల్ మండలం బివి పురం అంగనవాడి కేంద్రంలో ఘనంగా పోషణ పక్వాడ వారోత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రగతి స్వచ్ఛంద సంస్థ



శ్రీకాళహస్తి రూరల్ మండలం కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న పోషణ పక్వాడ వారోత్సవాలు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు బాలింతలు ప్రతిరోజు పౌష్టికాహారం ఆకుకూరలు కాయగూరలు పండ్లు ప్రభుత్వం అందించే ఖర్జూరం పాలు గుడ్లు అటుకులు తప్పక తీసుకోవాలని రక్తహీనత మారిన పడకుండా గర్భిణీ స్త్రీలు బాలింతలు పౌష్టికాహారంతోనే తల్లి బిడ్డలు క్షేమంగా ఉంటారని తెలిపారు అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి సిబ్బంది ఏర్పాటు చేసిన సమీకృత ఆహారం ఎలా తీసుకోవాలి గర్భిణీ స్త్రీలు బాలింతలు పరిశీలించారు ఈ కార్యక్రమంలో ప్రగతి కో కన్వీనర్ రామచంద్ర అంగనవాడి సిబ్బంది మౌనిక ఈశ్వరి విమల శాంతి జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయురాలు షకీరా గర్భిణీ స్త్రీలు బాలింతలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# సూళ్లూరుపేట హోలీ క్రాస్ సర్కిల్(బ్లాక్ స్పాట్) వద్ద కలెక్టర్, ఎస్పీ,ఎమ్మెల్యే తనిఖీ

ప్రజాభూమి సూళ్లూరుపేట 21



సూళ్లూరుపేట జాతీయ రహదారి హోలీ క్రాస్ సర్కిల్ వద్ద రోడ్డు భద్రత - బస్సు యాత్ర లో భాగంగా జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఎస్పి సుబ్బరాయుడు స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ జిల్లా అధికారులు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ క్షుణ్ణంగా తిరిగి పరిశీలించారు. సూళ్లూరుపేట హోలీ క్రాస్ సర్కిల్ నందు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నందువలన ప్రమాదాలను అరికట్టేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు, శాశ్వత మార్గాలను చూడాలని హైవే





అధికారులకు తెలియజేశారు. సూళ్లూరుపేట హోలీ క్రాస్ సర్కిల్ నందు నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ ప్రమాదాలను అరికట్టేందుకు శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ కు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలియజేశారు. అనంతరం తిరుపతి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 34 బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని అక్కడ రోడ్డు ప్రమాదాల భద్రత ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి అక్కడ అవసరమైన రోడ్డుకు సంబంధించిన వాటిపై చర్యలు తీసుకునే విధంగా ఈ బస్సు యాత్రను చేయడం జరిగిందని, హోలీ క్రాస్ జంక్షన్ కు సంబంధించి ఈ ప్రాంత ప్రజలు కోరినట్టు శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందని,దీనికి సంబంధించిన పనులను ఆరు నెలలలో పూర్తి చేయడం జరుగుతుందని కలెక్టర్ వెంకటేశ్వర్ తెలియజేశారు.

# సేవ చేయడంలోనే సంతృప్తి..- డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు..!

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీ కాళహస్తి టౌన్

సమాజంలో ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని, తోటివారికి సేవ చేయడంలో లభించే ఆత్మీయ సంతృప్తి వెలకట్టలేనిదని ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు చాటిచెప్పారు. ఎండలు మండిపోతున్న ప్రస్తుత వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, చిన్నారుల ఆరోగ్యం పట్ల ఆయన చూపుతున్న శ్రద్ధాసక్తులు సర్వత్రా ప్రశంసలందుకుంటున్నాయి. మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఆయన విద్యార్థులకు వేసవి ఉపశమన కిట్లను పంపిణీ చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా చిన్నారులు వడదెబ్బకు గురికాకుండా ఉండాలనే సమున్నత లక్ష్యంతో డబ్ల్యూహెచ్ఓ ప్రమాణాలతో కూడిన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, శీతల పానీయాలు, బిస్కెట్లను అందజేశారు. భరద్వాజ కాలనీలోఅంగన్‌వాడీ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 56 మందికి... అల్లిమడుగులో ప్రభుత్వ గిరిజన పాఠశాల విద్యార్థులు 60 మందికి... సన్నిధి వీధిలో మోడల్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు 56 మందికి..ప్రాజెక్ట్ వీధిలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 62 మందికి... మొత్తం 230 మందికి పైగా విద్యార్థులకు ఆయన స్వయంగా వీటిని పంపిణీ చేసి, విద్యార్థుల పట్ల తనకున్న మమకారాన్ని చాటుకున్నారు.



**మూడేళ్లుగా విద్యార్థులకు వేసవితాపము నుండి ఉపశమనం కోసం నిరంతర సేవాయజ్ఞం..!**

యల్లంపాటి కోటేశ్వరబాబు ఏదో ఒక్క రోజుతో సరిపెట్టకుండా, గత మూడేళ్లుగా నిరంతరాయంగా ఈ సేవలను కొనసాగిస్తుండటం విశేషం. కేవలం ఆహార పదార్థాల పంపిణీకే పరిమితం కాకుండా, భరద్వాజ కాలనీలోని పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు, పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన ఇచ్చిన హామీ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల్లో కొత్త ఆశలను నింపింది.

**ఆదర్శప్రాయం.. ఈ సేవా పథం..!**

ఒకవైపు తన వృత్తిపరమైన బాధ్యతలు నిర్వహిస్తూనే, మరోవైపు సామాజిక బాధ్యతను మరువకుండా విద్యార్థుల భవిష్యత్తు కోసం, ఆరోగ్యం కోసం పాటుపడుతున్న డాక్టర్ కోటేశ్వరబాబు సేవలు నేటి యువతకు స్ఫూర్తిదాయకం. ఈ కార్యక్రమంలో పురుషోత్తం, షేక్ మస్తాన్ తో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొని ఆయన నిరంతర సేవలను కొనియాడారు. సేవ అనేది కేవలం పని కాదు.. అది ఒక సంస్కారం అని యల్లంపాటి కోటేశ్వరబాబు మరోసారి నిరూపించారు.

## భక్తుల కోరికలు తీర్చే తాతయ్యగుంట గంగమ్మ తల్లి కటాక్షం

### గంగజాతర సందర్భంగా వైభవంగా ప్రత్యేక పూజలు

ప్రజా భూమి తిరుపతి 21



తిరుపతి పట్టణంలో వెలసియున్న శ్రీ తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానం నందు గంగజాతర ముందు వచ్చే వారాల్లో భాగంగా రెండవ వారమైన మంగళవారం (21-04-2026) అమ్మవారికి విశేషంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ సందర్భంగా అమ్మవారిని పసుపు కొమ్ములతో సుందరంగా అలంకరించి, శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల మనోభిలాషలను నెరవేర్చే కరుణామయి గంగమ్మ తల్లి దర్శనం కోసం భారీగా భక్తులు తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ప్రజల కష్టాలను తొలగించి, గ్రామానికి శాంతి, సౌభాగ్యం కలిగించే గ్రామదేవతగా గంగమ్మ తల్లి విశేషమైన ఆదరణను పొందుతోంది. ప్రతి సంవత్సరం నిర్వహించే గంగజాతరలో అమ్మవారి మహిమ మరింత వెలుగులోకి వస్తుందని భక్తులు విశ్వసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు. ఈ విషయాన్ని ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, కార్యనిర్వహణాధికారి ఎ. జయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## శ్రీసిటీకి జెట్రో ప్రతినిధుల పర్యటన - మౌలిక వసతులపై ప్రశంసలు

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జెట్రో) చెన్నై విభాగానికి చెందిన డైరెక్టర్ జనరల్ కియోటాకా దోహో ఆధ్వర్యంలోని ఉన్నత స్థాయి ప్రతినిధుల బృందం మంగళవారం శ్రీసిటీని సందర్శించింది. శ్రీసిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శివశంకర్ వారికి స్వాగతం పలికి, శ్రీసిటీ అభివృద్ధి, పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం, ప్రపంచ స్థాయి మౌళిక వసతుల గురించి వివరించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా. రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ జెట్రో ప్రతినిధుల పర్యటన గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. శ్రీసిటీ దేశంలో రెండవ అతిపెద్ద జపాన్ టౌన్‌షిప్‌గా అభివృద్ధి చెందుతున్నదని జెట్రో ప్రతినిధులు ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రతినిధుల బృందం శ్రీసిటీ పరిసరాలతో పాటు జపాన్‌కు చెందిన ఐసాన్ పరిశ్రమను కూడా సందర్శించి మౌళిక సదుపాయాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఏర్పేడు నూతన తహాశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్: ఘనంగా స్వాగతం పలికిన నేతలు

ప్రజాభూమి ఏర్పేడు 21



తిరుపతి జిల్లా సత్యవేడు మండలం నుంచి కొత్తగా విచ్చేసిన ఏర్పేడు మండల రెవెన్యూ అధికారి రాజశేఖర్ గారిని ఏర్పేడు మండల అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి పేరం ధనంజయులు నాయుడు మరియు మడిబాక గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ రాయపనేని రవి నాయుడు మరియు ప్రజా ప్రతినిధులు మరియు టిడిపి కార్యకర్తలు మర్యాదపూర్వక కలిశారు. ఈ సందర్భంగా ఆఫీసు వద్ద ఆయనకు శాలువాకప్పి, పుష్పగుచ్ఛం అందించి సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ మండల ప్రజలకు, అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ సేవలు అందిస్తానని తెలిపారు. ముఖ్యంగా భూ సంబంధిత సమస్యలు, వారసత్వ పట్టాలు, రైతులకు సంబంధించిన అంశాలను వేగంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పారదర్శకంగా వ్యవహరిస్తానని పేర్కొన్నారు.

## యర్రావారిపాల్యం మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా: చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమి యర్రావారిపాలెం 21





తలకోనలో ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష గత వైసిపి ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి దూరంగా ఉన్న యర్రావారిపాల్యం మండలాన్ని కూటమి ప్రభుత్వంతో అభివృద్ధి పథంలో నడిపిస్తానని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఆలయ పరిసరాల్లో జరుగుతున్న నూతన కోనేరు నిర్మాణ పనులు, ఇతర దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించి సంతృప్తిని వ్యక్తం చేశారు. తలకోనను చరిత్ర పుటలలో నిలిచేలా అభివృద్ధి చేసి తీరుతానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన ' ఎస్ ఆర్ బేకరీ' -- రిబ్బన్ కట్ చేసిన షేక్ కరీముల్లా"

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

పట్టణంలోని ఎస్ వి డిగ్రీ కళాశాల గ్రౌండ్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్సార్ బేకరీ అండ్ స్వీట్ షాప్ ను కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీ షేక్ కరీముల్లా రిబ్బను కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ముందుగా ఆయనకు షాపు యాజమాన్యం పుష్ప గుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు నాణ్యమైన మిఠాయిలు, కేకులు అందుబాటులో ఉంచాలని, ముఖ్యంగా కాలేజీ మరియు స్కూల్ విద్యార్థుల ఆర్డర్ పై ధరల్లో కొంత రాయితీ ఇవ్వాలని కోరారు అందుకు షాపుయాజమాన్యం సానుకూలంగా స్పందిస్తూ స్కూల్ మరియు కాలేజ్ పిల్లల అదర్లు పై ప్రత్యేకమైన తగ్గింపు ఉంటుందన్నారు . అలాగే, ఎస్ ఆర్ బేకరీ అండ్ స్వీట్ షాప్ ఆకర్షణీయంగా ఏర్పాటు చేసినందుకు యజమానులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పాల్గొన్నారు



## జనగణన సర్వేలో వ్యక్తిగత వివరాలు పారదర్శంగా సేకరించాలి

### -రెండోవిడత జనగణన సర్వే శిక్షణలో తహసిల్దారు శివప్రసాద్.

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



జనగణన సర్వేలో వ్యక్తిగత వివరాలు పారదర్శకంగా సేకరించి నమోదు చేయాలని తిరుపతి జిల్లా సత్యవేడు తహసిల్దారు శివప్రసాద్ కోరారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జనగణన సర్వేపై ఎన్యుమరేటర్లకు రెండోవిడత మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తహసిల్దారు శివప్రసాద్ మాట్లాడుతూ జనగణనలో భాగంగా ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి వ్యక్తిగత వివరాలను సేకరించాలన్నారు. ప్రధానంగా ఇందులో ప్రతి వ్యక్తి పేరు,వయస్సు,లింగం,వైవాహిక స్థితి తెలుసుకోవాలన్నారు. దీంతోపాటు విద్యార్హతలు,వృత్తి, ఉద్యోగం,ఆదాయ వనరులు వంటివి ఆరా తీయాలి అన్నారు. మాతృభాష,ఇతర భాషలు,దివ్యాంగుల వివరాలు సేకరించాలన్నారు. ఈ వివరాలన్నీ డిజిటల్ పద్ధతిలో (మొబైల్ యాప్ ద్వారా) నమోదు చేయాల్సి ఉందన్నారు. జనగణనలో ప్రభుత్వ ఉద్యోగులు కీలక పాత్ర పోషించాలన్నారు. అదే సమయంలో గృహస్తులు తప్పుడు వివరాలు ఇవ్వడం,సర్వేకు సహకరించకపోవడం చట్టరీత్యా నేరంగా పరిగణించడం జరుగుతుందన్నారు. జనగణన పారదర్శకంగా నిర్వహించడానికి ఎన్యుమరేటర్లను సూపర్వైజర్లు పర్యవేక్షించాలన్నారు. శిక్షణలో మాస్టర్ ట్రైనర్స్ ఇచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకొని జనగణన సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ శిక్షణాలో ఎంపీడీవో చంద్రశేఖర్,మండల పరిషత్ పరిపాలనాధికారి త్రివిక్రమరావు,ఎంఈఓ రవి, పలువురు ఎన్యుమరేటర్ల,సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## పులిబోనుపల్లిలో నూతన మల్లాలమ్మ దేవాలయ దర్శనం



ప్రజాభూమి యర్రావారిపాలెం 21

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని. యర్రావారి పాల్యం మండలం నెరబైలు పంచాయతీ పులిబోనుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మల్లాలమ్మ దేవాలయాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దర్శించుకున్నారు. గ్రామంలో నిర్వహించిన అమ్మవారి మొదటి దేవరకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మల్లాలమ్మ దేవాలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరినీ ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు దేవాలయ అర్చకులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తి భావంతో ముక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్యాణ వెంకన్న సేవలో పిన్నెల్లి సోదరులు



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయలం వద్ద వారికి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డితో పాటు పార్టీ నాయకులు నుంచి ఘన స్వాగతం పలికింది. చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, కుమారుడు చెవిరెడ్డి హర్షిత్రెడ్డి, ఆలయ ఈవో సుబ్బిరామిరెడ్డి సమక్షంలో ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసి వేదపండితుల ఆశీస్సులు, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయంలో పిన్నెల్లి సోదరులను ఘనంగా సత్కరించారు. పిన్నెల్లి సోదరుల వెంట వచ్చిన వారి అనుచరులకు చెవిరెడ్డి కుటుంబం దగ్గరుండి స్వామివారి దర్శనం చేయించారు. దర్శనం తర్వాత వారు రాష్ట్ర వైఎస్ఆర్సీపీ ప్రధాన కార్యదర్శి, మాజీ ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నివాసానికి వెళ్లగా, వారిని చెవిరెడ్డి లక్ష్మీ, హర్షిత్రెడ్డి సాదరంగా ఆహ్వానించారు.





చెవిరెడ్డి అందుబాటులో లేకపోవడంతో ఇంటిలో నుంచి ఆయనతో ఫోన్లో మాట్లాడారు. ఆ తరువాత చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను పిన్నెల్లి సోదరులకు పరిచయం చేశారు. ఆలయం, వేద పాఠశాల నిర్వహణను పరిశీలించిన పిన్నెల్లి సోదరులు చాలా బాగా నిర్వహిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పార్టీ నాయకులతో సరదాగా మాట్లాడిన పిన్నెల్లి సోదరులు రాజకీయంగా స్పందిస్తూ ఆధ్యాత్మిక చింతన కలిగియున్న చెవిరెడ్డి కుటుంబంపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమని విమర్శించారు. తాము ఎదుర్కొంటున్న తప్పుడు కేసుల మధ్య పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తామని తెలిపారు. చివరగా చెవిరెడ్డి కుటుంబం ఏర్పాటు చేసిన తేనీటి విందులో పిన్నెల్లి సోదరులు, వారి అనుచరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం వైపు రైతుల అడుగులు

### నవ(9) సార్వత్రిక సూత్రాలపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహణ.

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం మరియు సుస్థిర వ్యవసాయ అభివృద్ధి లక్ష్యంగా ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలు చేపడుతుంది. అందులో భాగంగా ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం వరదయ్యపాలెంలో ఎం ఏ ఓ కార్యాలయంలో ప్రారంభమయింది. ఈ కార్యక్రమంలో ఎం ఏ ఓ గౌరీ, పిఎసిఎస్ చైర్మన్ నందకిశోర్ రెడ్డి, డివిఎంసి మెంబెర్ గుత్తి త్యాగరాజు పాల్గొని రైతులకు మార్గదర్శనం చేశారు. ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే దిశగా రైతులను ప్రేరేపిస్తోంది. ఈ క్రమంలో నవ సార్వత్రిక సూత్రాలు రైతులకు కీలకంగా మారుతున్నాయని ఎంఏఓ గౌరీ తెలిపారు. భూమి సారాన్ని కాపాడటం, రసాయనాల వినియోగాన్ని తగ్గించడం, సహజ వనరులను సమర్థవంతంగా ఉపయోగించడం వంటి అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతు సేవా కేంద్రం సిబ్బంది, శిక్షణ బృందం, రైతులకు అందించవలసిన ప్రాయోగిక సూచనలు, ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆదాయం పెంపు సాధ్యమని వివరించారు. సందేహాలను నివృత్తి చేసుకున్నారు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంపు, తక్కువ ఖర్చుతో అధిక లాభాల సాధన, భూమి సార సంరక్షణపై దృష్టి, రసాయనాల వినియోగం తగ్గింపు ముఖ్యమైన అంశాలు తెలియజేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రకృతి వ్యవసాయం రైతులకు ఉత్తమ ప్రత్యామ్నాయంగా మారుతోంది. ఆరోగ్యకరమైన ఆహారం, సుస్థిర పర్యావరణం కోసం ఈ విధానాన్ని విస్తృతంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ చర్యలకు రైతుల సహకారం లభిస్తే వ్యవసాయ రంగంలో గణనీయమైన మార్పులు సాధ్యమవుతాయి.

## ప్రకృతి వ్యవసాయంపై క్షేత్రస్థాయి శిక్షణకు మంచి స్పందన



ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలో వ్యవసాయ అధికారి కె. షణ్ముగం ఆధ్వర్యంలో మంగళవారం ప్రకృతి వ్యవసాయంపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది గ్రామ వ్యవసాయ సహాయకులు వ్యవసాయ విస్తరణ అధికారులు ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ సిబ్బంది ఈ శిక్షణలో పాల్గొన్నారు . శిక్షణలో భాగంగా మొదటి రోజు క్షేత్రస్థాయిలో ప్రాయోగిక విధానాలను ప్రత్యక్షంగా చూపిస్తూ శిక్షణ అందించారు రైతు పొలాల్లోనే ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఎలా అమలు చేయాలి పంటల దిగుబడిని పెంచుతూ ఖర్చులను ఎలా తగ్గించుకోవాలి వంటి అంశాలపై సవివరంగా వివరించారు ముఖ్యంగా సేంద్రియ ఎరువుల తయారీ జీవామృతం ఘన జీవామృతం వినియోగం విత్తన శుద్ధి విధానాలు, నేల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఉద్యాన శాఖ అధికారి మరియు వ్యవసాయ శాఖ అధికారులు సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటికి పరిష్కార మార్గాలు ప్రకృతి వ్యవసాయంతో లభించే లాభాలపై చర్చించారు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సహజ పద్ధతులతో పంటల సాగు చేయడం వల్ల నేల సారవంతత పెరుగుతుందని దీర్ఘకాలంలో రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా పాల్గొన్న సిబ్బంది తమ పరిధిలోని రైతులకు ప్రకృతి వ్యవసాయంపై సమగ్ర అవగాహన కల్పించి, గ్రామస్థాయిలో ఈ పద్ధతులను విస్తృతంగా ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు కార్యక్రమానికి హాజరైన సిబ్బంది ఈ శిక్షణ తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు.

## మానవసేవయే మాధవ సేవ

### - జిల్లా జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు, జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్

### - ఎమ్మెల్యే గా తండ్రి కోనేటి ఆదిమూలం నిత్యం ప్రజల్లో

### - ప్రజాసేవ చేస్తూ ఇంట్లో తల్లిదండ్రులకు సేవ చేస్తున్న జడ్పిటిసి సుమన్ సుమన్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం



తన తండ్రి ఎమ్మెల్యే గా ఉదయం నుండి రాత్రి వరకు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలకు సేవ చేస్తూ కాలం గడుపుతున్నారు. ప్రస్తుత రాజకీయ జీవితంలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కు ప్రత్యర్థులతో పాటు సొంత పార్టీ వాళ్ల పోట్లు, వెన్ను పోట్లు వంటి మెంటల్ టార్చర్ పెడుతున్న సంగతి అందరికీ తెలిసిందే. 75 ఏళ్ల వయస్సులో మానసికంగా, శారీరకంగా ఎన్ని కష్టాలు ఎదురైనా.. ఉదయం నిద్ర లేచిన తండ్రి ఆదిమూలం వద్దకు సుమన్ చేరుకొని, ఆప్యాయంగా మాట్లాడుతూ తండ్రి కాళ్లను మెల్ల.. మెల్లగా కొడుకు ఒత్తుతూ ఉంటే. ఆ తండ్రి మానసిక వేదనలు, కష్టాలన్నీ పటాపంచలై.. ప్రజా సేవకు మళ్లీ నవ యువకుడిలా ఆదిమూలం ప్రయాణం అవుతారు. ఈ సందర్భంగా జడ్పిటిసి సుమన్ కుమార్ మాట్లాడుతూ మానవ సేవయే మాధవసేవ అని ప్రజలకు సేవ చేస్తూ తల్లిదండ్రులకు సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఈ అవకాశం దేవుడిచ్చిన ఓ వరంగా భావిస్తున్నాను అని తెలిపారు. ఈ తండ్రి కొడుకులను చూసి మనకు ఇలాంటి కొడుకు ఉంటే బాగుంటుంది కదా. శభాష్ సుమన్ అంటూ తండ్రులు అందరూ మెచ్చుకోవడం విశేషం.

# ప్రధానమంత్రి రోడ్డు ప్రమాద బీమా

ప్రజా భూమి, కడప సిటీ :



భారతప్రభుత్వం2026ఫిబ్రవరిలోప్రారంభించినపిఎంరాహత్ రోడ్డు ప్రమాద బాధితుల ఆసుపత్రి సంరక్షణ హామీతో కూడిన చికిత్సపథకం, రోడ్డు ప్రమాదబాధితులకు1.5లక్షల వరకు తక్షణ, నగదు రహిత చికిత్సను అందిస్తుంది. ఇది నిర్దేశిత ఆసుపత్రులలో మొదటి 7 రోజులు లేదా ప్రారంభ 48-72 గంటలు చికిత్సను అందిస్తుంది. గోల్డెన్ అవర్‌లో మరణాలను తగ్గించడానికి, ఇది పోలీసు నివేదికలను ఇ డి ఏ ర్ ద్వారా ఆస్పత్రి వ్యవవస్థలతో అనుసంధానిస్తుంది. పిఎం రాహత్ పథకం యొక్క కీలక వివరాలు ప్రాణనష్టాన్ని నివారించడానికి రోడ్డు ప్రమా ద బాధితులందరికీ కీలకమైన గోల్డెన్ అవర్ తీవ్రమైన గాయ అయిన మొదటి గంట లోపల తక్షణ,నగదు రహిత వైద్య సంరక్షణనుఅందించడం.కవరేజ్ మొత్తంఒక్కో సంఘటనకు, ఒక్కో బాధితునికి 1.5 లక్షల వరకు.వ్యవధి ప్రమాదం జరిగి న తేదీ నుండి 7 రోజుల వరక కవరేజ్‌ఉంటుంది,ప్రాణాపాయ పరిస్థితులలో 48 గంటల వరకు స్థిరీకరణ సంరక్షణ కూ డా ఇందులో భాగంగా ఉంటు ది.ఏ రకమైన రోడ్డు ప్రమాదా నికైనా జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, నగర ర హదారులు అందులో పాలుపంచుకున్న ఏ కేటగిరీవాహనానికైనా వర్తిస్తుంది. నేపథ్యం లేదా ఆర్థిక స్థితితో సంబంధం లేకుం డా, ప్రమాద బాధితులందరూ అర్హులు. మోటార్వెహికల్యాక్సిడెంట్ ఫండ్ ఎం వి ఏ ఎఫ్ బీ మా చేయబడిన వాహనాలకు బీమా కాంట్రిబ్యూషన్లను, బీ మా లేని హిట్-అండ్-రన్ కే సులకు ప్రభుత్వ నిధులను ఉపయోగించిరీయింబర్స్‌మెంట్‌నునిర్వహిస్తుంది.ఈపథకాన్ని రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ,జాతీయ ఆరో గ్య సంస్థ యొక్కఎలక్ట్రానిక్ వివరణాత్మక ప్రమాద నివేదిక ఈ డి ఏ ఆర్ లావా దేవీల ని ర్వహణ వ్యవస్థ టి ఎం ఎస్ 2.0లను అను సంధానించే డిజిటల్ వ్యవస్థ ద్వారా నిర్వ హిస్తుంది. అత్యవసరసంరక్షణకు ఉన్న ఆర్థిక అడ్డంకులను తొలగిస్తుంది.కొన్నిప్రాంతాల్లోని 656 ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్ప త్రులలో బాధితులకు కామాని క చికిత్స అందేలా ఇది నిర్ధారి స్తుంది. చికిత్స ఖర్చులు 1.5 లక్షలు దాటితే, డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవఆధ్వర్యంలోతదుపరి చికిత్స అందిస్తారు.గుడ్ సమారిటన్ రివార్డ్: గోల్డెన్ అవర్‌లో ప్రాణాలను కాపాడటానికి సహాయపడే వారికి25,000నగదుప్రోత్సాహకంఇవ్వబడుతుంది.తీసుకోవలసిన తక్షణ చర్యలు సాక్షులుపోలీసులనుఅప్రమత్తం చేయడానికి అంబులెన్స్ సేవలను అభ్యర్థించడానికి 108 కు డయల్ చేయాలి. బాధితునికిఒకరాహ్వీరునిగాసహాయం చేయడం వలన, మోటార్ వాహనాల చట్టంలోని సెక్షన్134 ఎకిందచట్టపరమైన వేధింపులు,విచారణల నుండి రక్షణ లభిస్తుంది.కార్యాచరణ స్పష్టత అవసరమైనఆసుపత్రులు 14588 వద్ద ఉన్న ప్రత్యేక హెల్ప్ లైన్‌కు కాల్చేయవచ్చు. ఈ పథకం రోడ్డు ప్రమాదాల బారిన పడిన పౌరులందరికీ వేగవంతమైన,నాణ్యమైన,న గదురహిత చికిత్సనుఅందించడంద్వారాప్రాణాలనుకాపాడటానికి ప్రాధాన్యత ఇస్తుంది. వైఎస్ఆర్ కడప జిల్లాలో, డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద ఆర్థోపెడిక్, పాలిట్రామా,న్యూరో సర్జరీ స్పెషాలిటీలతో మొత్తం 37 ఆసుపత్రులు ప్రభుత్వ, ప్రైవే ట్ ఆసుపత్రులు ఎంప్యానెల్ చేయబడ్డాయి అన్నారు.

# ఫ్యాప్టో రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేద్దాం

## -12వ పీఆర్సీ,30 శాతం ఐఆర్ ను ప్రకటించాలి

ప్రజాభూమి పోరుమామిళ్ల :

పన్నెండవ పీఆర్సీ ఏర్పాటు చేసి, వెంటనే 30శాతం ఐఆర్ ను ప్రకటించాలనే తదితర డిమాండ్లతో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఫ్యాప్టో) చేపట్టిన రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేద్దామని ఫ్యాప్టో రాష్ట్ర నాయకుడు పి.రమణారెడ్డి,జిల్లా నాయకులు యు.సుబ్రహ్మణ్యం, కె.చెన్నయ్య,బి.సురేంద్రనాథరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పోరుమామిళ్ల లోని ఎంఈఓ ఆఫీసు ఆవరణలో వి.వి. క్రిష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఫ్యాప్టో పోరుమామిళ్ల ప్రాంత సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ,ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచి,ఇచ్చిన హామీల అమలుతో పాటు,12వ పీఆర్సీ మరియు మధ్యంతర భృతి అమలు,తదితర డిమాండ్స్ తో పలురకాల ఉద్యమాలు చేపట్టినప్పటికీ,అరకొరా పెండింగ్ బిల్లుల చెల్లింపులు తప్ప,మిగిలిన వాటిని పట్టించుకోకుండా ఇంకెన్నాళ్లు సాగదీస్తారన్నారు. వెంటనే పన్నెండవ పిఆర్సీని ఏర్పాటు చేసి,30 శాతం మధ్యంతరభృతి (ఐఆర్) ప్రకటించడంతో పాటు, పెండింగులో ఉన్న నాలుగు డిఏలు,మిగిలిన పెండింగ్ బకాయిల చెల్లింపుల విషయంపై స్పష్టమైన రూట్ మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా సీపీఎస్ ను రద్దుచేసి,ఓపిఎస్ అమలు చేయాలని,కోర్టు కేసుల కారణంగా అమలుకు నోచుకోని ఏకీకృత సర్వీస్ రూల్స్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని పరిష్కరింప చేయాలన్నారు.2003 డీఎస్సీ వారికి కేంద్ర ప్రభుత్వ మెమో 57ను అమలుచేసి, వెంటనే పాతపెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలన్నారు. 2025 లో జరిగిన బయలేల ప్రక్రియలో బదిలీ పొంది రిలీవర్లు లేక పాత స్థానాలలో కొనసాగుతున్న వారందరినీ వెంటనే రిలీవ్ చేసి నూతన స్థానాలలో చేరేలా చర్యలు చేపట్టాలన్నారు.వివిధ కారణాల వలన చనిపోయిన కుటుంబసభ్యులకు కారుణ్య నియామకముల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించి,ఆ కుటుంబాలను ఆదుకోవాలన్నారు. పదవీ విరమణ చెందుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆర్థిక ప్రయోజనాలను నెలలోగా మంజూరు చేయాల్సిన అవసరం ఎంతైనా



ఉందన్నారు.ఎంఈఓ, హెచ్ఎం ల బదిలీలు చేపట్టి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు.సమగ్రశిక్ష యందు పనిచేయుచున్న కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలన్నారు.ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలన్నారు. ప్రాథమిక విద్య మాతృభాషలో కొనసాగినప్పుడు మాత్రమే నాణ్యమైన విద్య అందుతుందన్నారు.ప్రాథమిక పాఠశాలలో ఏకోపాధ్యాయులుగా పనిచేయుచున్నవారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆయా పాఠశాలల యందు విద్యా వాలంటీర్లను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో భాగస్వామ్య సంఘాలైన ఎస్టీయు, యూటీఎఫ్,ఏపీటీఎఫ్ తదితర సంఘాలకు చెందిన నాయకులు వాకా చంద్రశేఖర్, ఈశ్వర రావు, బీరం రామకృష్ణారెడ్డి,చంద్రహాస రెడ్డి,కే.ప్రసాద్,అబ్దుల్ సత్తార్, వెంకటరెడ్డి,భాస్కర్ రెడ్డి,నాయబ్, తదితర మండలశాఖల అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు తిరుపతి జిల్లా యంత్రాంగం బస్సు యాత్ర : జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు..!

## -బ్లాక్ స్పాట్ల ను గుర్తించి--60 రోజుల్లో సవరణ చర్యలు..

ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:

తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, నేంద్రగుంట నుండి రహదారి భద్రత-బస్సు యాత్రను జిల్లా ఎస్పి ఎల్.సుబ్బరాయుడు మంగళవారం ఉదయం ప్రారంభించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రమాదాల నివారణ చర్య పై జిల్లా యంత్రాంగం కదిలి,తరచూ ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను పరిశీలించి గుర్తించడం జరిగింది.ప్రమాదాల గల ప్రాంతాలను పరిశీలించి, నివారణ చర్యలు చేపట్టాలని,సంబంధించిన పోలీస్ శాఖ,రోడ్ సేఫ్టీ కంట్రోల్ సిబంది,ఆర్ అండ్ బి,రెవెన్యూ డిపార్ట్మెంట్ వారికి సూచనలు ఇవ్వడం జరిగింది.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జీరో డెత్ పాలసీ లక్ష్యంగా వచ్చే రెండు నుంచి మూడు నెలల్లో అన్ని బ్లాక్ స్పాట్లను 100 శాతం సరిదిద్దే చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఇందులో భాగంగా బ్లింకర్స్,రంబుల్ స్ట్రిప్స్,హెచ్చరిక బోర్డులు,రేడియం స్టిక్కర్లు,ట్రాఫిక్ సిగ్నలింగ్ వంటి భద్రతా చర్యలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.లాంగ్ డిస్టెన్స్ ప్రయాణికుల కోసం జాతీయ రహదారుల వెంట తగిన రెస్ట్ ఏరియాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు.అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్,ఓవర్ స్పీడింగ్ నియంత్రణకు ఆల్కహాల్ మీటర్లు,స్పీడ్ గన్స్ వినియోగాన్ని పెంచుతున్నామని చెప్పారు.రాత్రి వేళల్లో అనధికారిక ప్రదేశాల్లో భారీ వాహనాలను నిలిపివేయడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో,ట్రక్కులను నిర్దేశిత ట్రక్ బే లైన్లలో మాత్రమే నిలిపేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ బస్సు యాత్ర






అనంతరం 60 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేసి ప్రమాదాలను గణనీయంగా తగ్గించే దిశగా జిల్లా యంత్రాంగం,ఎస్పీ మరియు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నట్లు తెలిపారు.తిరుపతి జిల్లాలో రహదారి భద్రతను బలోపేతం చేయడానికి సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.ఒకవైపు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ,మరోవైపు చట్టాలను కఠినంగా అమలు చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ రోజు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సు యాత్రలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పాల్గొంటూ, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నామన్నారు.ప్రతి ప్రాంతంలో తక్షణం తీసుకోవాల్సిన తాత్కాలిక చర్యలు,దీర్ఘకాలికంగా చేపట్టాల్సిన శాశ్వత పరిష్కారాలను గుర్తిస్తున్నామన్నారు.జిల్లా కలెక్టర్ సూచించిన 50 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా తాత్కాలిక పరిష్కారాలను వెంటనే అమలు చేసి,శాశ్వత పరిష్కారాల కోసం జాతీయ రహదారి సంస్థలతో చర్చలు జరిపి అండర్‌పాసులు,బ్లింకర్లు వంటి అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణలో కేవలం పోలీస్ శాఖ చట్ట అమలు మాత్రవే సరిపోదని,ప్రజల్లో అవగాహన పెంపొందించడం కూడా అంతే ముఖ్యమని అన్నారు.వాహనదారులు స్వయంగా క్రమశిక్షణతో ఉండి,ఓవర్ స్పీడ్ చేయకుండా,ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అదేవిధంగా రహదారి ఇంజనీరింగ్ పరంగా సరైన సూచికలు,వేగ నియంత్రణ పరికరాలు,దిశా నిర్దేశక బోర్డులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని చెప్పారు.తిరుపతి జిల్లాకు వచ్చే భక్తులు,స్థానిక ప్రజలు అందరూ రహదారి భద్రతపై అప్రమత్తంగా ఉండి,అనవసర ప్రాణ నష్టాలను నివారించేందుకు అధికారులు, మీడియా, ప్రజలు కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డిఎస్పీ బేతంపూడి ప్రసాద్,సి.ఐ టి.చిన్న గోవిందు,ఎస్.ఐలు సి.తరుణ్,నాగ మంజుల,పాకాల తాసిల్దార్ శివరాం సుబ్బయ్య, చంద్రగిరి తాసిల్దార్ అమరేశ్వరి,ఆర్.ఐలు,రెవెన్యూ సిబ్బంది,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం మేనకూరు గ్రామ సచివాలయంలో పెట్రేగుతున్న ప్రైవేటు వ్యక్తుల ఆగడాలు

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.

గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గ్రామ సచివాలయాన్ని శాసిస్తూ లక్షల రూపాయలు స్వాహా చేస్తున్నారని ఆరోపిస్తున్న ప్రజలు. త్రాగునీటి యంత్రానికి వచ్చే డబ్బులు నుంచి అనధికారికంగా వసూలు చేస్తున్న ఇంటి పన్నుల వరకు నెలలో లక్షల రూపాయలు ప్రైవేటు వ్యక్తులు స్వాహా చేస్తున్నారని ఆరోపిస్తున్న ప్రజలు. పన్నులు వసూళ్ల సంగతి దేవుడు కెరుక సచివాలయం తాళాలు తన కబంధ హస్తాల్లో ఉంచుకుని ఇటు సిబ్బంది అటు అధికారులు తాళాలు తీయమని చెబితే వారిపై జులుం ప్రదర్శిస్తున్న వైనం. మండల స్థాయి అధికారుల




నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు అండదండల పుష్కలంగా ఉన్నాయని ఇటు సిబ్బందిపై అటు ప్రజలపై ప్రైవేటు వ్యక్తులు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తున్న ప్రజలు. గ్రామ సచివాలయంలోని కంప్యూటర్లను ప్రైవేటు వ్యక్తులు వాడుతూ ప్రజల యొక్క రికార్డులను తారుమారు చేస్తున్నారని ఆవేదన చెందుతున్న ప్రజానీకం. మేనకూరు గ్రామ సచివాలయంలో ప్రైవేటు వ్యక్తుల ఆగడాలను కట్టడి చేసి ప్రజల రికార్డులను మరియు ప్రజాధనాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ కు మొరపెట్టుకుంటున్న ప్రజలు.

# మహిళల ఆర్థికాభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం

## -భూమిరెడ్డి ఉమాదేవి



ప్రజాభూమి, పులివెందుల

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా సాధికారత దిశగా అడుగులు వేగంగా పడుతున్నాయని, మహిళా పక్షపాతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు తోనే ఆడబిడ్డల అభివృద్ధి సాధ్యమని, శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి స్పష్టం చేశారు. పులివెందుల ఆర్‌డిఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గ్రామ సమాఖ్య అసిస్టెంట్లకు ఆమె స్మార్ట్ ఫోన్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలే రాష్ట్ర ప్రగతికి చోదక శక్తులు అన్నారు. గత ప్రభుత్వంలో మహిళా సంఘాలను విస్మరిం చారని, కానీ నేడు చంద్రన్న నేతృత్వంలో మహిళా సంఘాలకు పూర్వ వైభవం వస్తోందని ఆమె పేర్కొన్నారు.స్మార్ట్ పాలన - స్మార్ట్ మహిళఅనే నినాదంతో ప్రతి మహిళా కార్యకర్తకు సాంకేతికత ను చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపా రు.ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయ డంలో గ్రామ సమాఖ్యలు కీలక పాత్ర పోషించాలని ఆమె తెలిపారు.రాబోయే రోజుల్లో మహిళా లోకం మరింత ఉజ్వల భవిష్యత్తును చూడబోతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ చిన్నయ్య , ప్రాజెక్ట్ మేనేజర్ ధనంజయ , నియోజకవర్గంలోని ఏడు మండలాల ఏపిఎంలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎక్కడ గొంగళి అక్కడే ఆందోళనలో... పోరుమామిళ్ళ ప్రజల నరకయాతన... ఆల్ ఇండియా ఉమెన్ రైట్స్ నేతల ఆవేదన





ప్రజాభూమి పోరుమామిళ్ల :

వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా అంబేద్కర్ సర్కిల్ నుండి వేణుగోపాల స్వామి ఆలయం వరకు కొనసాగుతున్న రోడ్డు పనులు ఇంకా పూర్తి కాలేదు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం కారణంగా పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఎక్కడ పడితే అక్కడ త్రవ్విన కాలువలు... సరిగా లేని డివైడర్లు... దుమ్ము, ధూళితో ప్రజలు రోజువారీ జీవనంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన మురికి నీరు, చెత్తతో నిండిన డివైడర్లు పరిస్థితిని మరింత దయనీయంగా మార్చాయి. వ్యాపారస్తులు దుర్వాసనతో పాటు నష్టాలను ఎదుర్కొంటున్నారు. వచ్చే వర్షాకాలం నేపథ్యంలో ప్రజల్లో భయం మరింత పెరిగింది. అసంపూర్తి రోడ్లు, నాణ్యత లేని డ్రైనేజీ పనుల వల్ల మురికి నీరు త్రాగునీటితో కలిసే ప్రమాదం ఉందని, అంటు రోగాలు వ్యాపించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక రాజకీయ నాయకులు మాత్రం ఓట్ల కోసం మాత్రమే వస్తున్నారని, ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఈ పరిస్థితులపై ఆల్ ఇండియా ఉమెన్ రైట్స్ ప్రతినిధులు గంగన్న, ఫణిరావు, ప్రవీణ్, పూజిత తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాథమిక హక్కులు అయిన ఆరోగ్యం, భద్రత, శుభ్రమైన వాతావరణం దెబ్బతింటోందని, ఇది మానవ హక్కుల ఉల్లంఘనగా మారిందని వారు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, అత్యవసర పరిస్థితిగా భావించి ఈ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు.

# కళ్యాణి డ్యామ్ లోకి దూకి మురళీమోహన్ (35) మృతి..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



చంద్రగిరి మండలం రంగంపేట పంచాయతీ పరిధిలోని కళ్యాణి డ్యాంలోకి పుంగనూరుకు చెందిన మురళీమోహన్ (35) అనే డ్రైవర్ దూకిమృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది.పుంగనూరుకు చెందిన మురళీమోహన్ తన స్నేహితులు సుబ్రమణ్యం, గంగరాజులతో కలిసి శ్రీములస్థాన



ఎల్లమ్మ తల్లి ఆలయానికి వెళ్తూ, మార్గమధ్యలో డ్యాం వీక్షించేందుకు అక్కడికి చేరుకున్నారు.డ్యాం అందాలను చూస్తున్న క్రమంలో మురళీమోహన్ ఒక్కసారిగా రక్షణ గోడ ఎక్కి నీటిలోకి దూకడంతో, భయాందోళనకు గురైన స్నేహితులు వెంటనే పుంగనూరు పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పుంగనూరు పోలీసులు చంద్రగిరి పోలీసులను సంప్రదించారు. చంద్రగిరి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చేపట్టినప్పటికీ, నీటిమట్టం ఎక్కువగా ఉండటంతో మృతదేహాన్ని వెలికితీయడం సాధ్యపడలేదు. మంగళవారం ఉదయం మురళీమోహన్ మృతదేహం నీటిపై తేలుతుండటాన్ని గమనించిన అధికారులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించారు. మృతుడు అసలు ఎందుకు నీటిలోకి దూకాడు? ఇది ప్రమాదవశాత్తూ జరిగిందా లేక ఆత్మహత్యకు పాల్పడ్డాడా? అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇంటర్ విద్యార్థులకు ప్రథమ బహుమతి

## యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ సంస్థ ఆధ్వర్యంలో




ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

ప్రతిభావంతులకు ప్రోత్సాహాలు ఈ రోజు స్థానిక యంగ్ ఎంప్లాయీస్ సోషల్ సర్వీస్ సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి ట్రైబల్ వెల్ఫేర్ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలికలకు సంస్థ తరఫున ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ ప్రెసిడెంట్ హేమకుమార్ మాట్లాడుతూ, ప్రైవేట్ కాలేజీలతో పోటీగా ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను మరియు వారి ఉత్తమ ఫలితాలకు దోహదపడిన బోధనా సిబ్బందిని అభినందించారు. ఉత్తమ విద్యార్థులను ప్రోత్సహించినప్పుడు వారు మరింత స్ఫూర్తి పొంది భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు షరీఫ్, నారాయణ, శ్రీను, అంజయ్య మరియు కాలేజీ ప్రిన్సిపాల్ లలిత తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ బాలరామిరెడ్డి మృతి బాధాకరం : మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రవీంద్రారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



సీనియర్ జర్నలిస్ట్ బాలరామి రెడ్డి మృతి పట్ల బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి సంతాపం తెలిపారు. మంగళవారం ఆయన స్వగ్రామం వెంకటాపురం వెళ్లి బాలరామి రెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రవీంద్రారెడ్డి మాట్లాడుతూ.. బాలరామి రెడ్డి జర్నలిజం రంగానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. “ఎన్నో దశాబ్దాలుగా నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చారు. సమాజ శ్రేయస్సు కోసం, బడుగు బలహీన వర్గాల గొంతుకగా నిలిచారు. యువ జర్నలిస్టులకు మార్గదర్శకంగా నిలిచిన ఆయన లేని లోటు పాత్రికేయ లోకానికి తీరనిది” అని అన్నారు.బాలరామిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.రవీంద్రారెడ్డి వెంట స్థానిక నాయకులు, పలువురు జర్నలిస్టులు ఉన్నారు.

## మచిలీపట్నంలో కలకలం..పంపుల చెరువులో తేలిన శవం

### సుమారు 40 ఏళ్ల వ్యక్తిగా గుర్తింపు

ప్రజాభూమి క్రైమ్,మచిలీపట్నం





బందరు పట్టణంలోని పంపుల చెరువు ప్రాంతంలో మంగళవారం ఉదయం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. చెరువు నీటిలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం తేలియాడుతూ కనిపించడంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఘటన వివరాల్లోకి వెళ్తే..నిత్యం రద్దీగా ఉండే పంపుల చెరువు వద్దకు మంగళవారం ఉదయం వెళ్లిన స్థానికులకు నీటిపై ఏదో తేలుతున్నట్లు కనిపించింది. దగ్గర కు వెళ్లి చూడగా అది మనిషి మృతదేహమని తేలడంతో వెంటనే భయాందోళనకు గురై పోలీసులకు సమాచారం అందించారు.రంగంలోకి దిగిన పోలీసులుసమాచారం అందుకున్న వెంటనే ఇనకు దురు పేట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సహాయంతో మృతదేహాన్ని చెరు వు నుంచి బయటకు తీయించారు.మృతి చెందిన వ్యక్తికి సుమారు 40 ఏళ్లు ఉండవచ్చునని పోలీ సులు భావిస్తున్నారు.మృతదేహం నీటిలో ఉండటం వల్ల గుర్తుపట్టడానికి వీలు లేకుండా ఉంది. మృతదేహాన్ని పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై ఇనకుదురు పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుడు ఎవరు? ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయాడా లేక ఆత్మహత్యా? అన్న కోణంలో విచారణ జరుపుతున్నారు. పట్టణంలోని అదృశ్యమైన వ్యక్తుల వివరాలను పోలీ సులు సేకరిస్తున్నారు.మృతుడికి సంబంధించిన ఆచూకీ తెలిసిన వారు లేదా ఎవరైనా మిస్సింగ్ కేసులకు సంబంధించి సమాచారం ఉన్నవారు తక్షణమే ఇనకుదురు పేట పోలీసులను సంప్రదించవలసిందిగా కోరడమైనది.

## వంద ఏళ్ల నాటి కల సాకారం..

### రి-సర్వేతో రైతులకు శాశ్వత పరిష్కారం

### కానూరు గ్రామ సభలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ

### వివాదాలకు తావులేకుండా ల్యాండ్ పార్సెల్ సహకరించాలని పిలుపు

(ప్రజాభూమి రూరల్) మచిలీపట్నం




మచిలీపట్నం మండల పరిధిలోని కానూరు గ్రామంలో మంగళవారం అత్యంత ప్రతిష్టాత్మకంగా రి-సర్వే గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ హాజరయ్యారు. శతాబ్దం కాలం తర్వాత భూముల రికార్డులను ఆధునీకరిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఆయన కొనియాడారు.రి-సర్వే.. రైతుకు రక్షణ కవచంసభలో గోపు సత్యనారాయణ మాట్లాడుతూ రి-సర్వే వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు 100 ఏళ్ల తర్వాత మార్పు దాదాపు వంద సంవత్సరాల విరామం తర్వాత శాస్త్రీయంగా సర్వే జరగడం శుభపరిణామం.ప్రతి పట్టాదారు రైతుకు ప్రత్యే కంగా ల్యాండ్ పార్సెల్ నెంబర్ కేటాయించబడుతుంది. ఇది భూమికి ఆధార్ కార్డులా పనిచే స్తుంది. తగ్గనున్న భూవివాదాలు సరిహద్దు తగాదాలు, ఆక్రమణలు వంటి సమస్యలు ఈ సర్వేతో శాశ్వతంగా పరిష్కారమవుతాయి.ప్రభుత్వ సహకారం: రైతులందరూ అధికారులకు సహకరించి, తమ భూముల హద్దులను నిర్ధారించుకుని రి-సర్వేను విజయవంతం చేయాలని ఆయన సూచించారు.అవగాహన ర్యాలీతో సందడిగ్రామ సభ అనంతరం రైతులలో చైతన్యం కల్పిం చేందుకు గ్రామంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. భూహక్కుల రక్షణపై ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారుడిప్యూటీ తహసీల్దార్ కనకదుర్గ, ఆర్ఐ, పంచాయతీ సెక్రటరీ వరప్రసాద్, వీఆర్వో సుబ్బయ్య దాస్.నాయకులు దివి మహేష్, పీత రాము, బొమ్మిడి పెద్ద ఏడుకొండలు, గణపబత్తుల చూడమనిరావు, గోపు వెంకటరమణ, బోలిశెట్టి నాని, ఆముదలపల్లి వెంకటేశ్వరావు, గోకపై విజయ్, బోట్ల రాజేష్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ చల్లపల్లి సేవలు స్ఫూర్తిదాయకం

### ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

### మన కోసం మనం ట్రస్ట్ ఆధ్వర్యంలో రహదారి అభివృద్ధి పనులు

అవనిగడ్డ / చల్లపల్లి ప్రజా భూమి ప్రతినిధి




స్వచ్ఛ చల్లపల్లి సేవలు స్ఫూర్తిదాయకం అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. వాహనదారుల ఇబ్బందులను పరిష్కరించేందుకు, ప్రమాదాలను నియంత్రించేందుకు తమ వంతు సామాజిక బాధ్యతగా స్వచ్ఛచల్లపల్లి బృందం ముందుకురావటంపై అభినందనలు తెలిపా రు. మోపిదేవి మండలం కాసానగర్ స్పీడ్ బ్రేకర్ల వద్ద తారురోడ్డు కొంతమేర దెబ్బతిని వాహనదారులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ భాగంలో కొత్తగా సిమెంటు రోడ్డును పోసేందుకు స్వచ్ఛ చల్లపల్లి బృందం నిర్ణయించి ముందుకు వచ్చారు. ఈమేరకు స్వచ్ఛ చల్లపల్లి సారథి డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్- డాక్టర్ పద్మావతి దంపతుల పర్యవేక్షణలో మన కోసం మనం ట్రస్ట్, కృష్ణాజిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో మంగళవారం పనులను ప్రారంభించారు. ఏడు మీట ర్ల వెడల్పున 28 మీటర్ల మేర సిమెంటు రహదారిగా నిర్మాణం చేయనున్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్వచ్ఛ కార్యక్రమాలతోపాటు సామాజిక బాధ్యతగా రహదారుల నిర్మాణం, మరమ్మత్తులతోపాటు సుందరీకరణ పనులు, విద్యుద్దీపాలంకరణలు ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న స్వచ్ఛ చల్లపల్లి, మన కోసం మనం ట్రస్ట్ సేవలను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అభినందించారు. కాసానగర్ వద్ద రహదారి నిర్మాణంతోపాటు, పాగోలు రోడ్డులో తూము ఏర్పాటు, రహదారి పటిష్ట చర్యలు సైతం చేపట్టనున్నట్లు స్వచ్ఛ చల్లపల్లి సారథి డాక్టర్ డిఆర్కె.ప్రసాద్ ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ కు తెలిపారు. సుమారు మూడు లక్షలకు పైగా వ్యయంతో దాతల సహకారంతో పనులు చేపడుతున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛ సుందర చల్లపల్లి సారథి డాక్టర్ తరిగోపుల పద్మావతి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి భవిరి శంకరనాథ్, జిల్లా కో-ఆర్డినేటర్ హరికృష్ణ, న్యాయవాది మత్తి వెంకటేశ్వరరావు, జిల్లా ఎంపీసీ సభ్యుడు నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, మోపిదేవి రెడ్ క్రాస్ చైర్మన్ యర్రంశెట్టి సుబ్బారావు, చల్లపల్లి రెడ్ క్రాస్ ప్రతినిధులు పేరం మదుసూధనరెడ్డి, ఆకురాతి హరిప్రసాద్, బళ్లా మదుసూధనరావు, స్వచ్ఛ చల్లపల్లి ప్రతినిధులు ఆకుల దుర్గాప్రసాద్, మెండు శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యవంతులై శక్తి యుక్తులు పొందాలి





### - అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆకాంక్ష

### పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోసం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో మహా మృత్యుంజయ హోమం

ప్రజాభూమి ప్రతినిధి, మోపిదేవి:

సమాజ హితం కోరే పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యవంతులై శక్తి యుక్తులు పొందాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. మంగళవారం మోపిదేవిలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం స్వయంభు శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోసం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో మహా మృత్యుంజయ హోమం నిర్వహించారు. దేవస్థాన ప్రధాన అర్చకులు బుద్దు పవన్ కుమార్ శర్మ, ఘనాపాటి నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్య శర్మ అర్చక బృందంతో మహా మృత్యుంజయ హోమం నిర్వహించగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మహా పూర్ణాహుతి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి పల్లెల ప్రగతి ముందుకు సాగాలని నిత్యం పరితపిస్తూ, సామాన్య ప్రజల గురించి ఆలోచించే నాయకుడు పవన్ కళ్యాణ్ అని తెలిపారు. సొంత లాభం కొంత మానుకొని పొరుగు వారికి సాయపడాలి అనే పెద్దల మాటను అక్షరాల ఆచరించే పవన్ కళ్యాణ్ బాధాతప్త హృదయపూర్వక అండగా నిలుస్తున్నారని తెలిపారు. అధికారంలోకి రాక ముందే రైతులకు అండగా నిలిచిన పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వంలో తన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా గిరిజన ప్రాంతాలకు డోలి సమస్యలు తీర్చిన మానవతా హృదయం కల నేతగా గిరిజనుల హృదయాలు గెలుచుకున్నారన్నారు. ముఖ్యంగా అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై పవన్ కళ్యాణ్ నిత్యం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేస్తూ ఉంటారని తెలిపారు. స్వార్థ రహితంగా సమాజం గురించి ఆలోచించే పవన్ కళ్యాణ్ నాయకత్వం రాష్ట్రానికి అవసరం అన్నారు. ఎన్నికల్లో అనేక త్యాగాలు చేసి కూ టమి ఆవిర్భావం వెనుక కీలక పాత్ర వహించిన పవన్ కళ్యాణ్ నరేంద్ర మోడీని ఒప్పించి కూటమి ఆవిర్భావ వెనక ప్రధాన భూమిక పోషించారని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్న సమయంలో కేంద్ర సహకారం లేనిదే అడుగు ముందుకు వేయలేని పరిస్థితిలో రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కీలకమైన కేంద్ర సహకారాన్ని సాధించేందుకు ప్రధాన కారకు నిగా పవన్ కళ్యాణ్ నిలిచారని తెలిపారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా పవన్ కళ్యాణ్ ను గేమ్ చేంజర్ అని ప్రశంసించారన్నారు. పీడిత తాడిత సామాన్య ప్రజల గురించి ఆలోచించే నాయకుడు పవన్ కళ్యాణ్ అని తెలిపారు. మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పట్ల అపార విశ్వాసం, ఈ దేవస్థానం అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపే పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోసం ఆయన అత్యంత భక్తి ప్రవత్తులు చూపే సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో ఆయన సంపూర్ణ ఆరోగ్యం కోసం మహా మృత్యుంజయ హోమం నిర్వహించినట్లు తెలిపారు.

**దేవస్థానంలో ఎమ్మెల్యే పూజలు**

అనంతరం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ దేవస్థానంలోని నాగపుట్టలో పాలు పోసి గర్భాలయంలో పవన్ కళ్యాణ్ పేరిట స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. దేవస్థానం సూపరిం టెండెంట్ అచ్యుత మధు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

**యండకుదురు నుంచి పాల కావళ్ళ యాత్ర**

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోసం ఘంటసాల మండలం యండకుదురు నుంచి ఎంపీటీసీ సభ్యులు సిద్ధినేని కుమార్ రాజా సారధ్యంలో పాలకావళ్ళతో పాదయాత్రగా మోపిదేవి దేవస్థానానికి వచ్చిన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

**జనసేన ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ**

అనంతరం మోపిదేవి దేవస్థానం ఎదుట భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు. మహా మృత్యుంజయ హోమం పురస్కరించుకొని దేవస్థా నానికి తరలివచ్చిన జనసేన పార్టీ నాయకులు సామాన్య ప్రజలు, భక్తులకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు.కార్యక్రమంలో జనసేన పార్టీ మోపిదేవి మండల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరావు, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, లంకమ్మ దేవస్థానం చైర్మన్ అన్నపరెడ్డి వెంకట స్వామి, పార్టీ జిల్లా కార్యదర్శులు గాజుల శంకరరావు, కొండవీటి సునీత, టీడీపీ రాష్ట్ర డ్వాక్రా, అంగన్వాడీ విభాగం అధ్యక్షురాలు ఆచంట సునీత, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, మాజీ వైస్ ఎంపీపీ మోర్ల జయలక్ష్మి, జనసేన సీనియర్ నేత బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార విభాగం కార్యదర్శి లంకె యుగంధర్, మాజీ సర్పంచ్ అంకం మారుతీరావు, ఎంపీటీసీ సభ్యులు సిద్దినేని కుమార్ రాజా, బొప్పన భాను, సనకా వెంకట రాజేష్ బాబు, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, యర్రంశెట్టి సుబ్బారావు, మర్రె గంగయ్య, పూతబోయిన కరుణ కుమార్, తోట శ్రీనివాస్, రేపల్లె పిచ్చేశ్వరరావు, బొందలపాటి వీరబాబు, జిల్లా కర్రసాము అసోసియేషన్ చైర్మన్ సింహాద్రి పవన్, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, ఏఎంసీ డైరెక్టర్ పిరాటి శిరీష, దేవస్థానం డైరెక్టర్లు తుర్లపాటి రామ్మోహనరావు, మత్తి శివపార్వతి, పార్టీ నాయకులు కోసూరు శివాజీ, బాదర్ల లోలాక్షు నాయుడు, యక్కటి రామాంజనేయులు, బండ్రెడ్డి హరి, భోగాది శివ విష్ణువర్ధన్, బండ్రెడ్డి నాగ మల్లికార్జున్, కమ్మిలి సాయి భార్గవ, కాగిత రామారావు, సుగ్గన పవన్ కుమార్, కోసూరు నాగమల్లేశ్వరరావు, మండలి బలరాం, గరికపాటి శ్రీనివాసరావు, మడమల రంజిత్, పిరాటి బలరాంలతో పాటు పెద్దసంఖ్యలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## నిస్వార్థ రాజకీయాలకు నిలువుటద్దం అంబటి బ్రాహ్మణయ్య

### ఆయన వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన టీడీపీ నేతలు

అవనిగడ్డ ప్రజాభూమి ప్రతినిధి

దివిసీమ రాజకీయ ధ్రువతార ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు మరియు మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ అంబటి బ్రాహ్మణయ్య వర్ధంతి సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయనకు ఘన నివాళులు అర్పిం చారు.ఈ కార్యక్రమం సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యాలయంలోని బ్రాహ్మణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. నిస్వార్థ రాజకీయాలకు నిలువుటద్దంగా, క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన ఆయన సేవలను నాయకులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అంబటి బ్రాహ్మణయ్య విలువలతో కూడిన రాజకీయాలు చేశారని కొనియా డారు. సామాన్య రైతు కుటుంబంలో పుట్టి, వార్డు మెంబర్ స్థాయి నుండి పార్లమెంట్ సభ్యుని వరకు ఎదిగిన ఆయన ప్రస్థానం ప్రతి కార్యకర్తకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన మచ్చలేని నాయకుడిగా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని గుర్తు చేసుకున్నారు. ఆయన చూపిన బాటలో నడుస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా నేతలు ఉద్ఘాటించారు. దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు,పార్టీ సీని యర్ నాయకులు మండలి రామమోహనరావు,అవనిగడ్డ క్లస్టర్ ఇంచార్జ్ బందే రాఘవ,మెగవత్తు గోపి, ఘంటసాల రామమోహనరావు,దాసినేని శ్రీనివాసరావు,కొల్లూరి వాసు,ముళ్ళపూడి శ్రీనివాసరావు, కొండవేటి గోవిందు,నాగిడి రాంబాబు,దాసినేని సాంబయ్య,కంచర్ల ఆనంద్ ,గాలం శ్రీను పాల్గొన్నారు.

## అప్పు తీర్చి.. ఆదర్శంగా నిలిచి ఎస్.సి. కార్పొరేషన్ రుణ విముక్తురాలికి కలెక్టర్ ఘన సన్మానం

### భూమి పత్రాలు అందజేసిన కృష్ణజిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఎం.నవీన్

(ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా)



సాధారణంగా ప్రభుత్వం నుంచి రుణం పొందితే తిరిగి చెల్లించేందుకు చాలామంది వెనుకాడతారు. కానీ, మొవ్వ మండలం కోసూరు గ్రామానికి చెందిన బోంతు లక్ష్మి అందుకు భిన్నంగా నిలిచారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని అందిపుచ్చుకుని, భూమిని అభివృద్ధి చేసుకుని, తీసుకున్న ప్రతి పైసాను వడ్డీతో సహా చెల్లించి నేడు జిల్లాకే ఆదర్శంగా నిలిచారు. ఆమె నిబద్ధతను గుర్తించిన కృష్ణాజిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఎం.నవీన్ మంగళవారం తన కార్యాలయంలో ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించారు.పథకం అమలు - నిధుల లెక్కలుఈ పథకం ద్వారా ఒక దళిత మహిళ ఎలా ఆర్థికంగా నిలదొక్కుకున్నారో ఈ కింది పట్టిక ద్వారా స్పష్టంగా అర్థం చేసుకోవచ్చువివరాలు మొత్తం (రూపాయల్లో)భూమి విలువ (0.71 సెంట్లు) 10,65,000/-ఎస్.సి. కార్పొరేషన్ సబ్సిడీ (75%) 7,98,750/-NSFDC బ్యాంకు రుణం (25%) 2,66,250/-లబ్ధిదారురాలు చెల్లించిన అసలు + వడ్డీ 3,77,000/-గడువులోపే చెల్లింపు - హర్షం వ్యక్తం చేసిన ఇంచార్జ్ కలెక్టర్2017-18 ఆర్థిక సంవత్సరంలో ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా మంజూరైన భూమి కొనుగోలు పథకాన్ని బోంతు లక్ష్మి సద్వినియోగం చేసుకున్నారు. బ్యాంక్ నుండి పొందిన 25 శాతం రుణాన్ని వడ్డీతో కలిపి మొత్తం రూ. 3,77,000/-లను సకాలంలో చెల్లించారు. ఆమె నిజాయితీని మెచ్చుకుంటూ కలెక్టర్ గారు ఆమెకు చెందిన ఒరిజినల్ భూమి పత్రాలను నేరుగా అందజేశారు.ప్రభుత్వం అందించే రాయితీలు, రుణాలు పేదల ఆర్థిక ఎదుగుదల కోసమే. లక్ష్మి గారు చూపిన ఈ చొరవ అభినందనీయం. మిగిలిన లబ్ధి దారులు కూడా రుణాలను సకాలంలో చెల్లించి సంస్థ అభివృద్ధికి సహకరించాలి అన్ని ఎం.నవీన్, కృ ష్ణా జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.సి. కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు (FAC) జి.రమేష్ పాల్గొన్నారు. లబ్ధిదారుల క్రమశిక్షణ వల్ల కార్పొరేషన్ మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడానికి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ సిబ్బంది మరియు లబ్ధిదారురాలి కుటుంబ సభ్యులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీరామునిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నటుడు ప్రకాష్ రాజ్‌పై చర్యలు తీసుకోవాలి

### -మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (MAA) కు కృష్ణా జిల్లా వీహెచ్‌పీ నోటీసు

### - సభ్యత్వం రద్దు చేయాలని డిమాండ్ చేసిన జిల్లా అధ్యక్షులు బి. శ్రీనాథ్

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి



హిందూ మహాకావ్యమైన రామాయణాన్ని, పూజ్యులైన శ్రీరామచంద్రమూర్తి మరియు లక్ష్మణులను ఉద్దేశించి నటుడు ప్రకాష్ రాజ్ చేసినట్లుగా భావిస్తున్న వ్యాఖ్యలపై విశ్వహిందూ పరిషత్ (VHP) కృష్ణా జిల్లా విభాగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) అధ్యక్షులకు మరియు దక్షిణ భారత ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షులు బి. శ్రీనాథ్, కార్యదర్శి వి. రాజశేఖర్ లు ఒక బహిరంగ వినతి పత్రాన్ని విడుదల చేశారు.గత జనవరి 23 నుండి 26 వరకు కేరళలోని కోజికోడ్‌లో జరిగిన కేరళ సాహిత్యోత్సవంలో పాల్గొన్న ప్రకాష్ రాజ్, రామాయణానికి సంబంధించిన ఘట్టాలను వ్యంగ్యంగా, మతపరమైన భావాలు దెబ్బతినేలా వివరించారని మీడియాలో కథనాలు వచ్చాయి. ఈ వ్యాఖ్యలు కోట్ల మంది హిందువుల మనోభావాలను గాయపరిచాయని వీహెచ్‌పీ నేతలు పేర్కొన్నారు.తెలుగు చిత్ర పరిశ్రమ పౌరాణిక, భక్తి చిత్రాలకు పెట్టింది పేరు అని, అలాంటి పరిశ్రమలో ఉంటూ ఇతిహాసాలను అవమానించడం తగదని వారు హితవు పలికారు. ఈ క్రమంలో మా అసోసియేషన్ తక్షణమే స్పందించి ఈ క్రింది చర్యలు తీసుకోవాలని వారు కోరారు ప్రకాష్ రాజ్ చేసిన వ్యాఖ్యలపై ఆయనకు తక్షణమే షోకాజ్ నోటీసు జారీ చేయాలి. అందుబాటులో ఉన్న వీడియోలు, మీడియా సాక్ష్యాలను పరిశీలించి సమగ్ర విచారణ చేపట్టాలి.ఆరోపణలు నిజమని తేలితే, ప్రకాష్ రాజ్ సభ్యత్వాన్ని రద్దు చేయడంతో పాటు కఠినమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో సినీ కళాకారులు ఎవరూ హిందూ ధర్మంపై, దేవుళ్లపై ఇలాంటి బాధ్యతారాహిత్య వ్యాఖ్యలు చేయకుండా కఠిన నిబంధనలు రూపొందించాలి.కోట్ల మంది ఆరాధ్య దైవమైన శ్రీరామునిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించే ప్రసక్తే లేదని, మా అసోసియేషన్ ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించి న్యాయం చేయాలని బి. శ్రీనాథ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి వి రాజశేఖర్, జిల్లా కార్యాలయ ప్రముఖులు జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం , ప్రసన్న రామాంజనేయులు , సుభాషిని , ప్రముఖ న్యాయవాది కూనపురెడ్డి శ్రీనివాస్ , మన ఊరు మన జెండా జిల్లా కోకన్వీనర్ సూరిశెట్టి హరికృష్ణ , ధూళిపాల శ్రీరామచంద్రమూర్తి , పంతం గజేంద్ర అధికారులు పాల్గొన్నారు.

## కొనకళ్ళకు శుభాకాంక్షల వెల్లువ

విజయవాడ ప్రజాభూమి ప్రతినిధి



తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారిగా నియమితులైన ఏపీ ఎస్ఆర్టీసీ చైర్మన్, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ రావుకు శుభాకాంక్షలు వెల్లువెత్తు తున్నాయి. విజయవాడలోని ఆర్టీసీ హౌస్‌లో ఆయనను, పలువురు ప్రముఖులు, ఉన్నతాధికారులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ఆర్టీసీ అభివృద్ధికి కొనకళ్ళ చేస్తున్న కృషి అమోఘమని ఈ సందర్భంగా వారు కొనియాడారు.ప్రజల చెంతకు కొనకళ్ళ సమస్యల విన్నపంప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంఆర్టీసీ హౌస్ వేదికగా కొనకళ్ళ నారాయణ రావు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టాలను ఆలకించారు. మంగళవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.క్షేత్రస్థాయి సమస్యలు స్థానిక సమస్యల నుంచి ప్రభుత్వ పథకాల అమలు వరకు పలు అంశాలను ప్రజలు ఆయనకు వివరించారు.అర్జీలను స్వీకరించిన కొనకళ్ళ, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు.పార్టీ బాధ్యతలతో పాటు, ప్రభుత్వ పదవిలో ఉంటూ ప్రజల సమస్యలకు పెద్దపీట వేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.


Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677.

# హైవే ఆక్రమణలపై వేగం... కాలువ గట్లపై మౌనం

## అధికారుల ద్వంద్వ వైఖరిపై ప్రజల ఆగ్రహం.

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

ప్రధాన పంటకాలువను అనుకోని రావులపాలెం, ఆత్రేయపురం మండలాల ప్రాంతంలో అక్రమ ఆక్రమణలపై అధికారుల వ్యవహారం తీవ్ర విమర్శలకు దారితీస్తుంది. ఇటీవల వెలువడిన కోర్టు తీర్పు మేరకు హైవేలపై ఆక్రమణలను యుద్ధ ప్రాతిపదికన తొలగిస్తుండగా, కాలువ గట్లపై జరిగిన ఆక్రమణల విషయంలో మాత్రం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇద్దరూ ఆక్రమణదారులేనని, ఒకచోట దశాబ్దాలుగా, మరోచోట ఏళ్ల తరబడి భూములను ఆక్రమించి వినియోగిస్తున్నప్పటికీ, అధికారుల చర్యల్లో అసమానత స్పష్టంగా కనిపిస్తోందని స్థానికులు అంటున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కొందరు హైకోర్టును ఆశ్రయించగా, మరి కొందరు లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. హైవే ఆక్రమణల వల్ల ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాలు పెరిగి ప్రాణ నష్టం జరుగుతోందని హైకోర్టుకు ఫిర్యాదు చేయగా, కాలువ గట్ల ఆక్రమణల వల్ల రహదారులు మూసుకుపోవడం, సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. ఈ రెండు సంస్థలు కూడా స్పందించి ఆక్రమణలను వెంటనే తొలగించాలని ఆదేశాలు జారీ చేశాయి. ఆదేశాల అనంతరం హైవే అధికారులు ఐదు జేసీబీలతో రంగంలోకి దిగి ఆక్రమణలను వేగంగా తొలగించారు. దీనికి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే కాలువ గట్ల ఆక్రమణల విషయంలో మాత్రం నోటీసులు జారీ చేసినప్పటికీ, గడువు ముగిసి రోజులు గడుస్తున్నా చర్యలు చేపట్టకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. కాలువలు బ్రిటిష్ కాలంలో సర్ ఆర్థర్ కాటన్ నిర్మించినవిగా పేర్కొంటూ, ఇవి కోనసీమ ప్రాంతానికి జీవనాడిగా నిలిచాయని రైతులు గుర్తుచేస్తున్నారు. ప్రస్తుతం ఆక్రమణల కారణంగా కాలువలు కుంచించుకుపోయి సాగునీరు సరఫరా దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదనంగా మురుగు నీరు, సెప్టిక్ ట్యాంక్ పైపులు కాలువల్లోకి చేరడం వల్ల త్రాగునీటి సరఫరా కూడా నిలిచిపోయిందని స్థానికులు తెలిపారు. ముక్తేశ్వరం ప్రధాన కాలువ పరిధిలో ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదుతో లోకాయుక్త ఆదేశాల మేరకు ఆర్డీవో ఆధ్వర్యంలో విచారణ జరిపి, ఊబలంకలో 108, రావులపాలెంలో 75 అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ నివేదికపై లోకాయుక్త సీరియస్‌గా స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించింది. అయితే ఆక్రమణదారులు కోర్టు స్టే పేరుతో అధికారులను సవాలు చేస్తున్నారని, అధికారులు కౌంటర్



దాఖలు చేయడంలోనూ ఆలస్యం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. "కాలువలు ఆక్రమిస్తే కోర్టులు ఎలా స్టే ఇస్తాయి?" అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. ఇక ఆత్రేయపురం ప్రాంతంలోని బ్యాంక్ కాలువ వెంట జరిగిన ఆక్రమణలపై అధికార పార్టీ నేత, ప్రాజెక్టు కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు కరుటూరి నరసింహారావు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, చర్యలు లేకపోవడం గమనార్హం. అక్రమంగా నిర్మించిన షాపులు అద్దెలకు ఇవ్వడం కొనసాగుతున్నా, అధికారులు కనీస చర్యలు తీసుకోలేదని రైతులు విమర్శిస్తున్నారు. ఇకనైనా హైవే ఆక్రమణలపై చూపిన వేగాన్ని కాలువ గట్ల ఆక్రమణలపై కూడా చూపించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే రైతుల సమస్యలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

**ఆక్రమణలపై బండారు దృష్టి అవసరం**

కొనసీమకు త్రాగునీరు, సాగునీరు అందిస్తూ పాడి పంటలను సస్యశ్యామలంగా నిలబెట్టిన లొల్ల ప్రధాన లాకులు ప్రస్తుతం శిధిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారాయి. ఏళ్ల తరబడి కూలే స్థితిలో ఉన్నప్పటికీ ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోలేదని, ఈ సమస్యను గుర్తించిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన కృషితో రూ.74.20 కోట్ల నిధులు మంజూరు చేయించగా, కోనసీమ ప్రజలు ఆయనను "మరో కాటన్ మహాశయుడు"గా ప్రశంసిస్తున్నారు. అంతేకాకుండా లొల్ల లాకులు ప్రాంతాన్ని జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే దిశగా చర్యలు చేపట్టారు. అయితే లాకులు చుట్టూ, కాలువల ఇరువైపులా ఏళ్లుగా కొనసాగుతున్న అక్రమ ఆక్రమణలు, కట్టడాలు రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాటిపై కఠిన చర్యలు తీసుకుని లొల్ల లాకుల పరిరక్షణతో పాటు వ్యవసాయాభివృద్ధికి మరింత దోహదం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే కృషివల్లే అన్నవరం వంతెన నిర్మాణం

**అన్నవరం వంతెన నిర్మాణ పనులను పరిశీలించిన కూటమి నాయకులు.**



**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.**

మండలంలోని దాదాపు 40 గ్రామాల ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా ఉండే విధంగా అన్నవరం వాగుపై వంతేన నిర్మాణాన్ని చేపట్టటానికి స్థానికై రంపచోడ వరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి కృషి పట్టు దల వల్లే ఈ నిర్మాణాన్ని చేపట్టారని టిడిపి మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్ అన్నారు. ఈ మేరకు కూటమి నాయకులు మంగళవారం అన్నవరం వాగుపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను పరిశీలించారు. దాదాపు కోటి పది లక్షల రూపాయల వ్యాయంతో ఈ వంతెన నిర్మాణ పనులను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాబోయే వర్షాకాలంలో దాదాపు 40 గ్రామాలకు గిరిజన ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఈ వంతెన సహాయపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు జనసేన మండల అధ్యక్షుడు ములకాల సాయికృష్ణ బిజెపి మండల అధ్యక్షుడు ముత్యాల రాంబాబు, బీరప్ప ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ పురంలో ఆర్ అండ్ ఆర్ గ్రామసభ నిర్వహించిన తాసిల్దార్

**ప్రజాభూమి, ప్రతినిధి-వీ.ఆర్.పురం.**

మంగళవారం వడ్డిగూడెం పంచాయతీ కార్యాలయం వీఆర్ పురం వద్ద స్థానిక తహసీల్దార్ వై సరస్వతి ఆర్ అండ్ ఆర్ గ్రామసభను నిర్వహించారు. జరిగిన ఈ గ్రామసభలో మూడు ఆప్షన్లు ఉన్నాయనీ వాటిలో ఏదో ఒకటి నిర్వశిత ప్రజలు ఎంచుకోవాలని తాసిల్దార్ తెలిపారు. ఆప్షన్ ఒకటి ప్రభుత్వమే ఇంటి స్థలంలో ఇల్లు కట్టి ఇచ్చేవిధానం, రెండోది ప్రభుత్వం భూమి ఇస్తే నిర్వాసితుడు ఇల్లు కట్టుకునేది, మూడవది ఇవి ఏమీ లేకుండా అన్నింటికి వన్ టైం సెటిల్మెంట్ ఇచ్చే విధంగా ఉన్నాయని తెలిపారు. ఈ గ్రామ సభలో స్థానిక ప్రజలు మాకు ముందుగా ఇంటి స్థలాలు ఎక్కడ ఇచ్చేది అనేది డిసైడ్ కాలేదని, అది డిసైడ్ చేసిన తర్వాత ఆప్షన్ ఎంచుకుంటాము అని చెప్పారు. అలాగే మా వి ఆర్ పురం, వడ్డీగూడెం గ్రామాల్లో చాలామందికి స్ట్రక్చర్ వెలివేషన్ డబ్బులు ఇంకా పడలేదు అవి





మొత్తం క్లియర్ చేయాలని అడిగారు. అలాగే స్ట్రక్చర్ వెలివేషన్ పత్రాల మీద పెన్నుతో రాసి ఉన్నాయని కొట్టివేతలు ఉన్నాయని దీనివల్ల స్ట్రక్చర్ వ్యాల్యువేషన్ పరిహారం కొంతమంది కి ఆగిపోయింది అని, కొంతమందికి తగ్గించి ఇస్తామని ఇలాంటివి అధికారులు చెబుతున్నారని, ఇంటివిలువల పత్రాలమీద కొట్టివేతలు చేసింది అధికారులే కదా, నిర్వాసిత ప్రజలు వెళ్లి కొట్టివేతలు అనేవి చేయలేదు కదా దీనికి ఎస్ డి సి విఆర్ పురం వాళ్ళ దొంగలు అని చెప్పేసి అని అంటున్నారనీ దీనికి మాకు ఎస్టిసి సమాధానం చెప్పాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. మా భూములు మా ఇల్లు అన్ని సర్వం త్యాగం చేసి నిర్వాసితులవుతున్న మమ్మల్ని దొంగలు అని అనటం ఎంతవరకు సమంజసం అని గ్రామస్తులు వాపోయారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో భవాని సీనియర్ అసిస్టెంట్ రామయ్య, స్థానిక నిర్వశిత ప్రజలు బుర్ర నరసింహారావు బొర్రా నరేష్ కుమార్ ముత్యాల చంద్రశేఖర్ ముత్యాల గౌతం, ముత్యాల రాంబాబు ముత్యాల జలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీగళం జయప్రదం చేయండి

**వైస్సార్సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు**

**ప్రజా భూమి ప్రతినిధి-పులివెందుల**

వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో అనంతపురంలో జరిగే బీసీ గళం సభను జయప్రదం చేయాలనీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు శివరామ్ పిలుపునిచ్చారు. మంగళవారం పులివెందులలో స్థానిక నాయకులతో కలిసి ఏర్పాటు విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 26తేదీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాను సారం ఎమ్మెల్సీ , బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు రాచగొల్ల రమేష్ యాదవ్ పర్యవేక్షణలో ఈనెల 26 వ తేదీన అనంతపురం వేదికగా రాయలసీమ రీజియన్ బీసీ గళం సభ నిర్వహించడం జరుగు తుంది అన్నారు.గత జగనన్న ప్రభుత్వంలో బీసీలకు పెద్దపీట వేసి రాజకీయంగా,ఆర్థికంగా అండగా నిలిచి బీసీలంటే బ్యాక్ బోన్ క్లాస్ గా అభివర్ణించిన జ్యోతిరావు పూలే ప్రతి రూపంగా జగనన్న బీసీల గుండెల్లో నిలిచారని ఆయన అన్నారు. కానీ నాడు ప్రతిపక్ష హోదాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీలలో 139 కులాలను ఉద్దేశించి బీసీలకు యాభై సంవత్సరాల కు పింఛను,రక్షణ చట్టం,వడ్డెరులకు ఉచిత క్వారీలు,కుమ్మరులకు వృత్తిపరంగా భూమి కేటాయింపు,నాయి బ్రాహ్మణులకు సెలూన్ లకు,చేనేతలకు ఉచిత కరెంటు, కులానికొక హామీ ఇచ్చి అధికారంలకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా హామీలు అమలు చేయక పొగ రాష్ట్రము బీసీల మీద రాజకీయ దాడులు,భౌతిక దాడులు, హత్యలు, అక్రమ కేసులతో వేధిస్తున్నారని ఆయన వాపోయారు.

వీటన్నిటిని నిరసిస్తూ బీసీ గళం సభ ద్వారా రాష్ట్ర బీసీ ప్రజానికానీకి తెలిచేసేందుకు,సభను విజయవంతం చేసేందుకు వైస్సార్ కడప జిల్లా బీసీ విభాగం సభ్యులు,రాష్ట్ర కమిటీ సభ్యులు,నియోజకవర్గ మండల బీసీ విభాగం అధ్యక్షులు , మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు పార్టీ బిసి సాధికార కమిటీ అధ్యక్షులు పార్టీ బిసి నాయకులు పాల్గొని వైస్సార్సీపీ ప్రభుత్వంలో బీసీలకు అన్ని రకాలుగా అండగా నిలిచినా మన జననేత అధినేత జగనన్నకు బలహీనవర్గాలు తోడుగా ఉంటామని తెలిపేందుకు బీసీ గళం సభను విజయవంతం చేయాలనీ ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కొట్లూరు సుదర్శన్, బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు చల్లా రమేష్, మాజీ కోఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, రసూల్, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి మంత్రం... సుపరిపాలనే లక్ష్యంగా తమిళనాడులో సీఎం చంద్రబాబు ఎన్నికల ప్రచారం

- మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులపై డీఎంకే తీరును ఎండగట్టిన ముఖ్యమంత్రి
- ఏపీని ఉదాహరణగా చూపుతూ ఎన్డీఏతోనే అభివృద్ధి సాధ్యమని తమిళనాడులో ఎన్నికల ప్రచారం
- కర్ణాటక-తమిళనాడు వివాదాలకు చెక్ పెట్టేలా గంగా-కావేరి అనుసంధానంపై ప్రస్తావన
- తమిళనాడు పునర్ వైభవం ఎన్డీఏతోనే సాధ్యమంటూ సభల్లో స్పష్టంగా చెప్పిన ఏపీ సీఎం

**ప్రజా భూమి ప్రతినిధి-తమిళనాడు**

తమిళనాడులో రెండు రోజుల పాటు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిజీ షెడ్యూల్‌తో పలు కీలక ప్రాంతాలను ఎన్డీఏ తరపున ప్రచారం చేశారు. సోమ, మంగళవారాల్లో కోయంబత్తూర్, కృష్ణగిరి, విరుద్ నగర్, మధురై, చెన్నై జిల్లాల్లో పర్యటించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బహిరంగ సభలు, రోడ్ షోలు, స్థానిక వ్యాపారవేత్తలు, వివిధ రంగాల ప్రముఖులతో సమావేశాలు నిర్వహిస్తూ ఎన్డీఏ అభ్యర్థులకు మద్దతు కూడగట్టారు. కోయంబత్తూర్ నార్త్, కోయంబత్తూర్ సౌత్, సింగనల్లూర్, కౌండంపాలాయం, సూలూర్, థలి, అన్నా నగర్, టీ నగర్, విల్లివాక్కం, సాత్తూర్, కోవెల్‌పట్టి నియోజకవర్గాల ఎన్డీఏ అభ్యర్థులు ఏపీ సీఎం నిర్వహించిన సమావేశాల్లో పాల్గొన్నారు.ఈ ప్రచారంలో ముఖ్యంగా అభివృద్ధిలో తమిళనాడు వెనుకబాటు, అవినీతి, క్షీణించిన శాంతి భద్రతలు వంటి అంశాలపై ఆయన దృష్టి సారించారు. అలాగే తమిళనాడుకు ఎన్డీఏ అవసరాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి సాధిస్తున్నామని, అదే విధంగా ఎన్డీఏకు అవకాశం ఇస్తే తమిళనాడు కూడా వేగంగా అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి ఆయా సభల్లో వివరించారు. ఏపీలో జరుగుతున్న అభివృద్ధి, గూగుల్, ఆర్సెల్లార్ మిట్టల్ సహా వివిధ ప్రముఖ కంపెనీల నుంచి వచ్చే పెట్టుబడులకు కేంద్రం ఇస్తున్న చేయూతే కారణమని ముఖ్యమంత్రి వివరించారు. తమిళనాడుకు పునర్ వైభవం రావాలంటే ఎన్డీఏకే సాధ్యమవుతుందని ప్రతీసభలో సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక తమిళనాడు-కర్ణాటక రాష్ట్రాల మధ్య నిత్యం ఉండే నీటి తగాదాలకు ఫుల్ స్టాప్ పెట్టాలంటే నదుల అనుసంధానమే మార్గమనే అంశాన్ని ఏపీ



సీఎం వివరించారు. దీనికి గంగా-కావేరి నదుల అనుసంధానమే మార్గమని... ఇది జరగాలంటే ఎన్డీఏకు ఓటేయాలని కోరారు. తమిళనాడులో ఎన్డీఏ అధికారంలోకి వస్తే.. అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టవచ్చని... అలాగే చాలా సమస్యలకు శాశ్వత పరిష్కారం కూడా లభిస్తుందని సీఎం వివిధ సభల్లో వివరించారు. ఇక చెన్నైకు తెలుగు గంగ ప్రాజెక్ట్ ద్వారా తాగునీటి సరఫరా వంటి అంశాలను గుర్తుచేస్తూ రెండు రాష్ట్రాల మధ్య సహకారాన్ని ప్రస్తావించారు. అన్నదమ్ముల్లా కలిసి ఉందామని... కలిసి అభివృద్ధి చెందుదామని సీఎం చంద్రబాబు చెప్పారు. అలాగే తెలుగు-తమిళ ప్రజల అనుబంధం, ఎన్టీఆర్-ఎంజీఆర్ స్నేహం, దేశాభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న కృషిని సీఎం చంద్రబాబు ప్రచార సభల్లో వివరించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు, డిలిమిటేషన్ అం శాలపై డీఎంకే వైఖరిని తీవ్రంగా విమర్శించిన ఏపీ సీఎం... మహిళలకు అన్యాయం చేసిన పార్టీలను ప్రజలు తిరస్కరించాలన్నారు. మహిళలను ఓడించిన డీఎంకేను ఓడించాలంటూ తమిళ ప్రజలకు ఏపీ ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఇక డిలిమిటేషన్ ప్రక్రియలో జనాభాతో సంబంధం లేకుండా 50 శాతం సీట్ల పెంచుతామన్న కేంద్ర ప్రతిపాదనను తమిళులకు అర్థమయ్యేలా వివరించారు. జనాభా ఆధారంగా జరిగే డిలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు కలిగే నష్టాన్ని కూడా వివరిస్తూ మాట్లాడారు. డీఎంకే, కాంగ్రెస్ పార్టీల విధానాల వల్ల మహిళలకు, దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లిందని ప్రతి సభలోనూ సీఎం ప్రస్తావించారు. ప్రతి సభలోనూ తమిళంలో మాట్లాడి ప్రజలను ఆకట్టుకున్న సీఎం చంద్రబాబు.... స్థానిక భావోద్వేగాలను గౌరవిస్తూ ప్రచారం నిర్వహించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ

**ప్రజాభూమి ప్రతినిధి-పులివెందుల**

పట్టణంలోని వైయస్ వెంకట్ రెడ్డి మెమోరియల్ జూనియర్ కళాశాలలోని విద్యార్థినులకు సర్వేపల్లి రాధాకృష్ణ మిత్ర పథకం ప్రభుత్వం ద్వారా అందించిన పాఠ్యపుస్తకాలను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠ్య పుస్తకాలను బాగా ఉపయోగించుకొని రాబోయే పరీక్షలలో జిల్లా స్థాయిలో జిల్లా స్థాయిలో మంచి మార్కులు సాధించాలని ఆయన విద్యార్థులకు తెలియజే శారు. అలాగే కడప నుండి పాఠ్యపుస్తకాలను తెప్పిచ్చిన లైబ్రరీఎన్ రామసుబ్బయ్యను ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో అనిత, నాగేంద్రమ్మ, త్రివేణి, సుధాకర్ రెడ్డి, రామచంద్రా రెడ్డి, బాల దస్తగిరి, రామయ్య, సత్యవతి,సమతా లక్ష్మి, రమాదేవి, సునీత,పవన్ కుమార్, పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ను రాష్ట్రంలో ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

**ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం**

**ప్రజా సమస్యల పరిష్కారంకోసమే ప్రజా దర్బార్**

**ప్రజా దర్బార్‌లో బీటెక్ రవి**




**ప్రజాభూమి ప్రతినిధి-పులివెందుల**

ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని బీటెక్ రవి అన్నారు. మంగళవారం ఆయన టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గం నుండి వచ్చిన ప్రజల నుండి పలు సమస్యలను సావ దానంగా విని , వారిచ్చిన అర్జీలను స్వీకరించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను విని సంబంధిత అధికారులతో శరవాణిలో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎదురవుతు న్న ఇబ్బందులను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను అన్నారు. పులివెందుల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే నా ప్రధాన ధ్యేయం అని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒకటి ఒకటి నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. జగన్ ను రాష్ట్రంలో ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోసం గండి పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు

**-రవిశంకర్, రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు**



**ప్రజాభూమి ప్రతినిధి-చక్రాయపేట**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆరోగ్యం త్వరగా కుదుట పడాలని కోరుతూ కడప జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో గండి పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కడప జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పంద్రా రంజిత్ కుమార్, పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నేత డా. దాసరి రవిశంకర్ ల ఆధ్వర్యంలో గండి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో అభిషేకం, ఆకు పూజలు నిర్వహించారు. అదేవిధంగా పవన్ కళ్యాణ్ గోత్రనామాలతో ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పవన్ కళ్యాణ్ గారు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని మళ్లీ ప్రజాసేవలో పాల్గొనాలని గండి వీరాంజనేయ స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, నాగ మల్లికార్జున, సతీష్, హరి, రవి, బద్రి, అశోక్, పంద్రా వంశీకృష్ణ, బాలు నాయక్, కుమార్ నాయక్, సుధీర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అంగవైకల్యాన్ని జయించి వైద్యుడైన గోపి శ్రీనివాస్

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**



ఆగిరిపల్లి మండలం కొత్తపేటలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని బి. పద్మ కుమారుడు ధారావత్ గోపి శ్రీనివాస్ నాగాయలంక మండలం సర్ల గొంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధి కారిగా నియమితుడయ్యాడు. చిన్నత నంలో నే అంగవైకల్యంతో నడవడం కూడా కష్టమైన పరిస్థితి ఎదురైనా, పట్టుదలతో చదివి వైద్య విద్యను పూర్తి చేసి గోల్డ్ మెడల్ సాధించా డు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్ర మంలో మండల విద్యాశాఖ అధికారి ఎస్. హేబేలు, కే. ఆనంద్ కుమార్, ఎస్టీ యూ నాయకులు అంకం వెంకటేశ్వరావు, రామెళ్ళ సాంబశివరావు, తాడి నరసింహారా వు, చవటపల్లి సురేష్ కుమార్, షేక్ అబ్దుల్ హక్ తదితరులు పాల్గొన్నారు.

## సగ్గురామణి చెరువుపై సంయుక్త ఫీల్డ్ విచారణ

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**



నూజివీడు ఉప కలెక్టర్ వినూత్న ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ సలహాదారు, ఆగిరిపల్లి మరియు గన్నవరం మండలాల ఇరిగేషన్ అధికారులు, ఆగిరిపల్లి తహసీల్దార్ పి.ఎన్.వి. ప్రసా ద్, గన్నవరం తహసీల్దార్ శివయ్యతో కలిసి సగ్గురామణి చెరువుపై సంయుక్త ఫీల్డ్ విచారణ నిర్వహించారు. న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న కేసుకు సంబంధించి చెరువు స్థితిగతులు, నీటి వినియోగం, పరిసర ప్రాంతాలపై ప్రభావం వంటి అంశాలను అధికారులు సమగ్రంగా పరిశీలించగా, స్థానికుల నుంచి వివరాలు సేకరించి చెరువు పరిధి, ఆక్రమణల అంశం, నీటి నిల్వ పరిస్థితులను కూడా సమీక్షించారు. విచారణ అనంతరం వాస్తవ పరిస్థితులపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ యూనస్, మండల సర్వేయర్ రామకృష్ణ, వీఆర్వో భాష తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 14

బుధవారం 22, ఏప్రిల్ 2026

## వేసవి దృశ్యా త్రాగునీరుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

కాజులూరు ఎంపీడీవో రాంబాబు.
ప్రధాన సమస్యలపై తక్షణ చర్యలు చేపట్టాలి.
మౌలిక సదుపాయాలపై ఎంపీడీవో పలు సూచనలు.
జనగణనలో స్వీయ గణ చేసుకోవాలి.




ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

మండలంలో ప్రధాన సమస్యలపై అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని కాజులూరు ఎంపీడీవో జె. రాంబాబు సూచించారు. ఈ మేరకు మంగళవారం కాజులూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సర్వ సభ్య సమావేశం నిర్వహించారు.. మండలం పరిధిలో అన్ని శాఖలకు సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు ప్రజాప్రతినిధుల సమక్షంలో పలు అంశాలపై చర్చించి సూచనలు సలహాలు తీసుకున్నారు.ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాంబాబు మాట్లాడుతూ మండలపరూ గల ప్రధాన సమస్యలైన రోడ్ల నిర్మాణం, వేసవి దృష్ట్యా మంచినీటి సదుపాయం కొరకు బోర్ బావుల తవ్వకం, విద్య, ఆరోగ్యం, వంటి పలు మౌళిక సదుపాయాలపై అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అలాగే జనగణన లో స్వీయ జనగణన చేసుకోనవలసిందిగా పలు సూచనలు జారి చేసారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు మాత భారతి, జడ్పిటిసి సభ్యులు ఓనం వెంకట సుబ్బారావు,మండల ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు, మండలపరిదిలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పంచాయతి అభివృద్ధి అధికారులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదిఊ పాల్గొన్నారు.

## జగద్గురు ఆది శంకరాచార్యుల జయంతి సందర్భంగా చతుర్వేద పారాయణం



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి శ్రీ శోభనాద్రి లక్ష్మీనృసింహ స్వామి వేద శాస్త్ర పాఠశాలలో జగద్గురు శ్రీ ఆది శంకరాచార్యుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు, వేద విద్యార్థులు కలిసి చతుర్వేద పారాయణం నిర్వహించి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. పారాయణం అనంతరం ఆది శంకరాచార్యుల బోధనలు, భారతీయ సనాతన ధర్మ పరిరక్షణలో వారి పాత్రను వివరించారు.ఈ కార్యక్రమంలో ఘనాపాఠీలు, వేద విద్యార్థులు, పాఠశాల కార్యదర్శి సూరి శర్మ తదితరులు పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాల్గొన్నవారు శంకరాచార్యుల ఆదేశాలను ఆచరించాలని, వేద సంస్కృతిని కాపాడాలని సంకల్పించారు.

## ప్రజా చైతన్యంతోనే సురక్షిత సమాజం

-నూజివీడు ఎంఆర్ అప్పారావు కాలనీలో అవగాహన కార్యక్రమం




ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా పోలీసు అధికారి ప్రతాప్ శివ కిశోర్ ఆదేశాల మేరకు నూజివీడు ఉపవిభాగ పోలీసు అధికారి కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ ఆధ్వర్యంలో, నూజివీడు పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్య శ్రీనివాస్ మరియు పోలీసు సిబ్బంది నూజివీడు ఎంఆర్ అప్పారావు కాలనీలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నూతన క్రిమినల్ చట్టాలపై ప్రజలకు అవగాహన అవసరమని, బాధితులకు వేగంగా న్యాయం అందించడమే వాటి ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఎఫ్ఐఆర్ నమోదు నుంచి కోర్టు విచారణ వరకు డిజిటల్ సాక్ష్యాల ప్రాధాన్యతను వివరించారు. ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, తెలియని గిఫ్ట్ ఆఫర్లు, లాటరీ సందేశాలు, బ్యాంక్ కేవైసీ కాల్స్‌ను నమ్మవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకూడదని, ఓటీపీ వివరాలు ఎవరికీ ఇవ్వకూడదని హెచ్చరించారు. సైబర్ మోసం జరిగితే వెంటనే 1930కు కాల్ చేయాలని లేదా సైబర్ క్రైమ్ వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. కాలనీలో అనుమానాస్పద వ్యక్తులు లేదా అసాంఘిక కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అత్యవసర పరిస్థితుల్లో 112ను సంప్రదించాలని తెలిపారు. అవగాహనే నేరాలకు అడ్డుకట్ట అని, ప్రజల సహకారంతోనే నేరరహిత సమాజం సాధ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో టౌన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జాహ్నవిని పరామర్శించిన డాక్టర్ ఎన్ తులసి రెడ్డి.

ప్రజా భూమి ప్రతినిధి–కడప సిటీ



కడప నగరం శంకరాపురానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు కులాయప్ప సతీమణి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలికి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటూ ఉన్నారు.ఈ విషయం తెలిసిన రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కదిరి ప్రసాద్ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోపూరి శ్రీనివాసులు,అమర్నాథరెడ్డి,ఉత్తన్న, నామా వినయ్ మంగళవారం శంకరాపురంలో జాహ్నవిని పరామర్శించారు ఆవిడ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.ఆవిడ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# సింగపూర్‌లో ఏపీ మంత్రుల బృందం పర్యటన

- సామాజిక సమగ్రత, ప్రజా అనుసంధానంలో సింగపూర్ మోడల్ అధ్యయనం
- తొలి రోజు కార్యక్రమాలు విజయవంతం

టాంపిన్స్, సింగపూర్

సింగపూర్‌లో ఏపీ మంత్రుల బృందం చేస్తున్న అధ్యయన పర్యటనలో భాగంగా తొలి రోజు కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాయి. ప్రజల భాగస్వామ్యం, సామాజిక సమగ్రత (Citizen Engagement and Social Cohesion) అంశంపై ప్రత్యేకంగా రూపొందించిన ఈ కార్యక్రమంలో ఏపీ మంత్రుల బృందం పాల్గొంది. ఉదయం సింగపూర్ చేరుకున్న అనంతరం యంత్రలో నిర్వహించిన అధికారిక భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగపూర్ విదేశాంగ, వాణిజ్య శాఖల మంత్రి స్థాయి ప్రతినిధి మిస్ గాన్ సియో హువాంగ్ పాల్గొని పెట్టుబడులు, మౌలిక వసతుల కల్పనపై మంత్రుల బృందంతో పరస్పర చర్చలు జరిపారు. తదుపరి ఆర్ టాంపిన్స్ హబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ ఫ్రాన్సిస్ చుంగ్ ప్రారంభ వ్యాఖ్యలు చేశారు. అనంతరం సింగపూర్ మాజీ ఉప కార్యదర్శి అంగ్ హాక్ సేంగ్ సింగపూర్ సామాజిక నిర్మాణం, సోషల్ కంపాక్ట్, ప్రజల భాగస్వామ్యం, పౌరులతో కలిసి సేవల అందజేత వంటి అంశాలపై సమగ్రంగా వివరణ ఇచ్చారు. తరువాత సింగపూర్‌లో అతిపెద్ద లైఫ్ స్టైల్ సెంటర్ గా ఉన్న అవర్ టాంపైన్స్ హబ్ సందర్శించి అక్కడ క్రీడలు, స్విమ్మింగ్ పూల్స్, లైబ్రరీలు, మాల్స్, ఫెస్టివ్ ఆర్ట్స్ థియేటర్‌ను మంత్రులు సందర్శించారు. ఈ సందర్భంగా అవర్ టాంపిన్స్ హబ్ అసోసియేషన్ ప్రతినిధులు సింగపూర్ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, ప్రజా సేవల అమలు విధానంపై మంత్రులకు వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారం ఏ విధంగా, పారదర్శకంగా జరుగుతుందో సింగపూర్ ప్రతినిధులను అడిగి ఏపీ మంత్రులు తెలుసుకున్నారు. సాయంత్రం 'మీట్-ది-పీపుల్ సెషన్'లో పాల్గొని ప్రజలతో ప్రజాప్రతినిధులు ఎలా నేరుగా మమేకమవుతూ.. సమస్యలను పరిష్కరిస్తారో ప్రత్యక్షంగా గమనించారు. ఈ కార్యక్రమంలో మిస్ గాన్ సియో హువాంగ్ పాల్గొని ప్రజలతో పరస్పర చర్యలను నిర్వహించారు. ఈ అధ్యయన పర్యటన ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో సింగపూర్ అనుసరిస్తున్న విధానాలు, పారదర్శకత, సమగ్ర అభివృద్ధి లక్ష్యాలు వంటి అంశాలను అవగాహన చేసుకుని, వాటిని మన రాష్ట్రంలో అమలు చేసే అవకాశాలను పరిశీలిస్తున్నామని మంత్రుల బృందం తెలిపింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దేందుకు ఉపయోగపడే అనుభవాలు లభిస్తున్నాయని బృందం పేర్కొంది. మంత్రుల బృందంలో పి. నారాయణ, వంగలపూడి అనిత, కింజరాపు అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, బి.సి జనార్దన్ రెడ్డి, ప్లానింగ్ సెక్రటరీ అనంత్ శంకర్,ఆర్టీజీఎస్ ఆలపర్తి వెంకటేశ్వరరావు ఉన్నారు. పర్యటనలో భాగంగా సింగపూర్ ఇండియన్ హై కమిషనర్‌తో ఏపీ మంత్రుల బృందం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యింది.

# దేవాలయాల్లో మరిన్ని సౌకర్యాల మెరుగుదల

దేవదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశం

ప్రజాభూమి ప్రతినిధి – విజయవాడ

దేవాలయాలకు వచ్చే భక్తులకు కల్పించే సౌకర్యాల పట్ల వారి సంతృప్తి స్థాయిని మరింత పెంచడమే లక్ష్యంగా దేవదాయ శాఖ ఉన్నతాధికారులు కీలక ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సాయంత్రం దేవదాయ శాఖ ఎక్స్ అఫిషియో కార్యదర్శి డాక్టర్ ఎం.హరి జవహర్ లాల్, దేవదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్ వివిధ ఆలయాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో వారు వెల్లడించిన ముఖ్యాంశాలు ఆదేశాలు ఇక్కడ ఉన్నాయి. కీలక లక్ష్యాలు సౌకర్యాల, 80% పాజిటివ్ రెస్పాన్స్. దర్శన ఏర్పాట్లు, అన్నప్రసాదం, ఉచిత ప్రసాదాల నాణ్యత, మంచినీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు పారిశుధ్యంపై భక్తుల నుండి కనీసం 80 శాతం సానుకూల స్పందన రావాలని స్పష్టం చేశారు.

**క్షేత్రస్థాయి పరిశీలన :** విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం భౌగోళికంగా కొన్ని ఇబ్బందులు కలిగి ఉన్నప్పటికీ, రాజధాని ప్రాంతంలోని ప్రధాన ఆలయం కావడంతో భక్తులకు అత్యుత్తమ సేవలందించాలని ఆదేశించారు. ఈవో నుండి కింది స్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో భక్తులతో మమేకమై వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అధునాతన సాంకేతికత – నాణ్యమైన సేవలు, అన్నప్రసాదం. అన్నప్రసాదం తయారీలో అధునాతన సాంకేతికతను ఉపయోగించి రుచిగా, నాణ్యంగా త్వరితగతిన వంటలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు.

**వేసవి ఏర్పాట్లు :** పెరుగుతున్న ఎండల దృష్ట్యా భక్తులకు మంచినీటి సదుపాయం వేసవి ప్రత్యేక ఏర్పాట్లలో ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదని ఆదేశించారు.



**సిబ్బంది ప్రవర్తన :** భక్తులతో సిబ్బంది ప్రవర్తన అత్యంత వినయపూర్వకంగా, మెచ్చుకోదగ్గ రీతిలో ఉండాలని స్పష్టం చేశారు. "భక్తుల పూర్తి స్థాయి సంతృప్తి సాధించడమే మన ధ్యేయం. క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ భక్తులకు అవసరమైన సౌకర్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరచాలి."– డాక్టర్ ఎం.హరి జవహర్ లాల్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో దుర్గమ్మ గుడి కార్యనిర్వహణాధికారి శీనా నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (జుజు) కోటేశ్వరరావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు ఇతర దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం

ప్రజాభూమిప్రతినిధి – ఆగిరిపల్లి



ఆగిరిపల్లి మండలంలోని సగ్గూరు గ్రామంలో మహిళలపై నేరాలు, పోక్సో చట్టం, సైబర్ మోసాలు, శక్తి యాప్ వినియోగం, డయల్ 112 సేవలపై అవగాహన కార్యక్రమాన్ని ఆగిరిపల్లి ఎస్సై శుభశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శుభశేఖర్ మాట్లాడుతూ మహిళలు, బాలికలు తమ హక్కులు మరియు భద్రతపై ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోక్సో చట్టం ద్వారా బాలల రక్షణకు ఉన్న నిబంధనలు, సైబర్ మోసాల నుంచి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ఉపయోగం, డయల్ 112 సేవలను వెంటనే వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామస్థులు, మహిళలు, యువత ఈ కార్యక్రమంలో పాల్గొని పలు అంశాలపై అవగాహన పొందారు.

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

రూ 3.4 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి నిమ్మల.

ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు

పాలకొల్లు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ 20 నెలల్లో కొట్లాది రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి పనిచేస్తున్న మంచి ప్రభుత్వాన్ని, నాయకుడిని ప్రజలు ఆశీర్వదించాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు కోరారు. పాలకొల్లు నియోజకవర్గ అరట్లకట్ట, కొమ్ముచిక్కాల, కాపవరం గ్రామాల్లో ఇరిగేషన్ నిధులు రూ 3.4 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి నిమ్మలకు ఆయా గ్రామాల ప్రజలు పెద్దసంఖ్యలో స్వాగతం పూల వర్షం కురిపించారు. మహిళలు హారతులు ఇచ్చి దీవించారు. ఈ సందర్భంగా కాపవరం గ్రామంలో జరిగిన బహిరంగసభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలనలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు సున్నా అని, అప్పటి పనులతో పాటు ఇప్పుడు పనులు చేయాల్సిన బాధ్యత నాపై పడిందని, ప్రాముఖ్యతపరంగా పెద్దఎత్తున పనులు చేస్తున్నట్లు తెలిపారు. చేయాల్సిన పనులు కొన్ని ఉన్న అవి కూడా చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా ప్రజల రుణం తీర్చుకునేలా నిధులను తీసుకురావడంతో పాటు రోజంతా కష్టపడుతున్నానని మంత్రి తెలిపారు. ప్రభుత్వపరంగా మంత్రులతో కలిసి సింగపూర్ పర్యటనకు అవకాశం వచ్చిన నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ముందుకు వెళ్ళవనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబును బ్రతిమలాడుకొని మానేశానని ముందు నా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్నానన్నారు. జగన్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చిన్న భిన్నం చేసి 14 లక్షల కోట్లు అప్పు పెట్టి ప్రతి ఒక్కరి నెత్తిన 2.40 లక్షలు భారం మోపి వెళ్లిపోయాడు అన్నారు.. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోడి విజ యభాస్కర్, నాయకులు అంగర వీరభద్ర కుమార్ (చిన్న), అంగర ప్రసాద్, గొట్టుము క్కల సూర్యనారాయణ రాజు, పాముల రజిని కుమార్, పెనుమత్స సాయి రాజు, కోలాటి రాధా, తుల రామలింగేశ్వరరావు, పొత్తూరి కుమార స్వామి రాజు, పెనుమత్స సాయి రాజు, పెనుమత్స శ్రీనివాసరాజు, కలిదిండి రామచంద్ర రాజు, ఇంటి శ్రీరాముడు, పీతల శ్రీను, నెక్కంటి ఆదినారాయణ, పెనుమత్స సత్యనారాయణ రాజు, ఎల్లపు లోకేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మచిలీపట్నంలో ఘనంగా కిసాన్ గోష్టి.. రైతులకు సాగు మెళకువలపై అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి – మచిలీపట్నం




స్థానిక మార్కెట్ యార్డులోని సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయ ఆవరణలో మంగళవారం వ్యవసాయ శాఖ మరియు ఆత్మ (ఆాహీ) సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో కిసాన్ గోష్టి కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా జరిగింది. సాగులో ఎదురవుతున్న సవాళ్లు, ఆధునిక సాంకేతికత వినియోగంపై రైతులకు ఈ సందర్భంగా నిపుణులు దిశానిర్దేశం చేశారు.

**శాస్త్రవేత్తల సూచనలు – సందేహాల నివృత్తి :** ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం డైరెక్టర్ సుధారాణి ముఖ్య వక్తగా విచ్చేసి రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ముఖ్యంగా ఎరువులు, కలుపు యాజమాన్యం పెట్టుబడి తగ్గించుకుంటూ అధిక దిగుబడి సాధించేలా ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. వంగడాల ఎంపిక మచిలీపట్నం పరిసర ప్రాంత నేలలకు అనువైన మేలు రకపు వరి వంగడాలను సాగు చేయాలని సూచించారు. చౌడు నేలల్లో చేపట్టాల్సిన ప్రత్యేక యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు విపులంగా వివరించారు. సాంకేతికతతోనే ముందడుగు సహాయ వ్యవసాయ సంచాలకులు (ఆాణా) రమాదేవి గారు మాట్లాడుతూ.. ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ యాప్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, దీనివల్ల ప్రభుత్వ పథకాలు నేరుగా అందుతాయని తెలిపారు. అలాగే యువరైజేషన్ యాప్ ద్వారా డ్రోన్లను బుక్ చేసుకుని, తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో మందుల పిచికారీ వంటి పనులు సమర్థవంతంగా చేసుకోవచ్చని పేర్కొన్నారు.

**యూరియా నిల్వలు పుష్కలం :** జిల్లా జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ పద్మావతి మాట్లాడుతూ.. జిల్లాలో యూరియా లభ్యతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందకుండా సాగు పనులపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం, పెడన, గూడూరు మండలాల వ్యవసాయ అధికారులు జెన్నీ, శివరామకృష్ణ, రామ్ కుమార్ మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. సాగు సమస్యలపై చర్చలు, అధికారుల సలహాలతో కిసాన్ గోష్టి కార్యక్రమం రైతులకు ఎంతో ప్రయోజనకరంగా సాగింది.

## ధ్వజారోహణంతో ప్రారంభమైన ఆగస్త్రీశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు

– చంద్రప్రభ వాహనంపై అగస్త్రీశ్వరుడు



ప్రజా భూమి ప్రతినిధి – నారాయణవనం

తిరుపతి జిల్లా, నారాయణవనం మండలం సముదాయం గ్రామంలో వెలిసిన ప్రముఖ శైవ క్షేత్రం టీటీడీ ఆలయమైన శ్రీ మరకతవల్లి సమేత అగస్త్రీశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ధ్వజారోహణంతో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 6 గంటలకు నిత్య పూజా కార్యక్రమాల అనంతరం 7:30 గంటల నుండి 9 గంటల మధ్య వృషభ లగ్నంలో ధ్వజారోహణం కార్యక్రమం అర్చకులు వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను ఆలయ లోపల ప్రాంగణంలో ఊరేగించారు. సాయంత్రం 7 గంటలకు శ్రీ మరకతవల్లి సమేత ఆగస్త్రీశ్వర స్వామి వారిని వివిధ పుష్పాలతో సుమనహారంగా అలంకరించి చంద్రప్రభ వాహనంపై అధిరోహించి కోలాటాలు, మంగళ వాయిద్యాలు నడుమ సముదాయం గ్రామపుర వీధులలో ఊరేగించారు. భక్తులు టెంకాయ కర్పూర హారతులు సమర్పించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి నాగరాజు, అర్జిత ఇనిస్పెక్టర్ భరత్, ఆలయ అర్చకులు రమేష్ గురుకుల్, రమణి గురుకుల్, ఆలయ సిబ్బంది, వాహన మోతగాళ్లు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.20 లక్షల మహిళా భవన్‌కు కమలా లక్ష్మి విరాళం

ప్రజాభూమి ప్రతినిధి – నూజివీడు

నూజివీడు రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కార్యాలయంలో జరిగిన మహిళా నాయకుల సమావేశంలో, ఆయన సతీమణి కమలా లక్ష్మి నూజివీడు పట్టణంలో మహిళా భవన్ నిర్మాణానికి రూ.20 లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలు, మెప్మా సంఘ మహిళలు కమలా లక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా చేసిన ఈ ప్రకటనపై మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ, భవన్ నిర్మాణం ద్వారా సమావేశాలు, కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మంత్రి కొలుసు పార్థసారథి సేవా కార్యక్రమాల స్ఫూర్తితో ఈ విరాళం ఇవ్వడం అభినందనీయమని వారు తెలిపారు.

## నేత్ర సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు

ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

మండలంలోని నెక్కలం గొల్లగూడెం సుందరయ్య కాలనీలో గాడ్సన్ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ఆయుష మాట్లాడుతూ వయస్సు, మధుమేహం, విటమిన్ లోపం కారణంగా చూపు మందగించినా లేదా శుక్లాలు ఏర్పడినా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. శిబిరంలో సుమారు 200 మంది పాల్గొనగా 28 మందికి శుక్లాల ఆపరేషన్ అవసరమని వైద్య బృందం నిర్ధారించింది. కార్యక్రమంలో డైరెక్టర్ కోలేటి పాల్ రమేష్ ఆధ్వర్యంలో డా. శ్రీనివాస్, డా. రాఘవ తదితరులు పాల్గొన్నారు.